ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:74 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | శనివారం , అక్టోబర్,17, 2026 | పేజీలు:12 | వెల:10రూ/-

## డీఎంకే, ఏఐఏడీఎంకేలకు ఒకే సంస్థ నుంచి రూ.260 కోట్ల విరాళాలు!

**ఢిల్లీ,ట్రైనెట్ న్యూస్:** ఏఐఏడీఎంకేకు రూ.135 కోట్లు, డీఎంకేకు రూ.125 కోట్లు తమిళనాడు రాజకీయాల్లో బద్ధ విరోధులైన డీఎంకే, ఏఐఏడీఎంకేలకు ఒకే సంస్థ నుంచి భారీగా నిధులు అందిన విషయం వెలుగులోకి వచ్చింది. కోల్‌కతా కేంద్రంగా పనిచేసే టైగర్ అసోసియేట్స్ అనే లాటరీ సంస్థ, 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఈ రెండు పార్టీలకు కలిపి ఏకంగా రూ. 260 కోట్ల విరాళాలు అందించింది. ఎన్నికల సంఘానికి సమర్పించిన నివేదికల ద్వారా ఈ కీలక సమాచారం బయటపడింది.టైగర్ అసోసియేట్స్ సంస్థ, ఏఐఏడీఎంకేకు ఆరు లావాదేవీల ద్వారా రూ. 135 కోట్లు, డీఎంకేకు 14 లావాదేవీల ద్వారా రూ. 125 కోట్లు విరాళంగా ఇచ్చింది.

# అభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యం



- అభ్యర్థుల ఎంపికలో చంద్రబాబు పక్కా వ్యూహం
- పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించిన టీడీపీ అధిష్ఠానం
- సీఎం చంద్రబాబు, లోకేశ్,

2 లో

# రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు



- సీఎం రేవంత్‌తో హ్యుందాయ్ ప్రతినిధుల భేటీ
- సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్రతినిధులు
- జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్లతో ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన
- ఈ కేంద్రం ద్వారా 4,275 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి
- అనుమతులు వేగంగా జారీ చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్
- తెలంగాణలో కార్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని హ్యుందాయ్‌కు ఆహ్వానం

2 లో



## పిల్లలకు విద్యాబుద్ధులు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకుంటున్నా

- మంత్రి లోకేశ్

**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మ ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈరోజు(శుక్రవారం) మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతీదేవి అవతారంలో కనకదుర్గమ్మ భక్తులకు దర్శనమిస్తున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలపై మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజున బెజవాడ కనకదుర్గమ్మ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారని తెలిపారు.

2 లో

# జనసేన 'గ్రాడ్యుయేట్ ఎక్స్ ప్రెస్' ప్రారంభించిన పవన్ కల్యాణ్

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం జనసేన ప్రచార రథం ప్రారంభం
- 'గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్'ను జెండా ఊపి ప్రారంభించిన పవన్ కల్యాణ్
- అభ్యర్థి గడల శ్రీనివాసరావు గెలుపునకు పలు సూచనలు

2 లో



- యువత సమస్యలు తెలుసుకునే వేదికగా ఉండాలని పిలుపు

## వైసీపీ రౌడీయిజానికి పాల్పడుతోంది

**కర్నూలు,ట్రైనెట్ న్యూస్:** :మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రి య సందర్భంగా పుంగనూరు, రాయచోటి, తిరుపతిలో టీడీపీ నాయకులపై వైసీపీ నేతలు దాడులకు దిగడంపై మంత్రి టీజీ భరత్



మండిపడ్డారు. ఈరోజు(శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. నామినేషన్ల సమయంలో వైసీపీ రౌడీయిజానికి పాల్పడుతోందని ఆరోపించారు. పదవుల్లో లేకపోయినా వైసీపీ నేతల తీరు మారలేదని.. ఇప్పటికీ అదే దౌర్జన్యకర వైఖరంటూ విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు నామినేషన్ల సమయంలో టీడీపీ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మీ ప్రభుత్వ హయాంలో ఒక్క సింగరేణి గనిని అయినా పరిశీలించారా?

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**జగిత్యాల, అమరావతి, ట్రైనెట్ న్యూస్:** సింగరేణి సంస్థపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య వాడివేడిగా మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ విరుచుకు పడ్డారు. శుక్రవారం జగిత్యాలలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికులు చనిపోతే కేసీఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. మీ ప్రభుత్వ హయాంలో ఒక్క సింగరేణి గనిని అయినా పరిశీలించారా? అంటూ ఆ పార్టీ అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్‌లను ఆయన సూటిగా ప్రశ్నించారు. సింగరేణికి గడ్డం పెంచుకుని వస్తే లాభం ఏమిటీ అని కేటీఆర్‌ను ఆయన నిలదీశారు.

# ప్రత్యేక సమావేశం నిర్వహణపై కేంద్రం కసరత్తు

- ప్రత్యేక సమావేశం దిశగా అడుగులు..?

**న్యూఢిల్లీ,అమరావతి, ట్రైనెట్ న్యూస్::** ఈ నెలలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మహిళా రిజర్వేషన్ల అమలు, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన బిల్లుల ఆమోదం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించే అంశంపై కేంద్రం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ బిల్లులకు అవసరమైన మద్దతు కూడగట్టేందుకు ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీలతో కేంద్రం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ప్రత్యేక సమావేశం నిర్వహణపై కేంద్రం కసరత్తు చేస్తోందని, త్వరలోనే సమావేశ తేదీలపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం.కాగా, మహిళా రిజర్వేషన్ల అమలుతో పాటు



లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు–2026ను ఏప్రిల్ 17న కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అయితే, ఆ బిల్లుకు అవసరమైన మద్దతును కూడగట్టడంలో కేంద్రం విఫలమైంది. మరోవైపు, నీట్ పేపర్ లీక్‌పై ప్రతిపక్షాల నిరసనలు, విద్యార్థుల ఆందోళనలపై ప్రభుత్వ చర్యల నేపథ్యంలో వర్షాకాల సమావేశాల్లో బిల్లులను తిరిగి ప్రవేశపెట్టాలన్న కేంద్రం ప్రయత్నాలు ముందుకు సాగలేదు. దీంతో ఈ ప్రతిపాదనలను మరోసారి పార్లమెంట్ ముందుకు తీసుకురావాలని కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇందుకోసం తనకు మద్దతిచ్చే పార్టీల సంఖ్యను పెంచుకునేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. మేరకు 22 మంది ఎంపీలు ఉన్న డీఎంకేతో కేంద్రం చర్చలు జరుపుతోందని సమాచారం. అలాగే, మరికొన్ని చిన్న పార్టీలతోనూ సంప్రదింపులు జరుపుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మరోవైపు, అక్టోబర్ 26, 27 తేదీల్లో పార్లమెంట్‌లో 12వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరం జరగనుంది. ఈ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల తేదీలను ఖరారు చేసే అవకాశం ఉంది.

## మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా 'ఆపరేషన్ త్రిశూల్'

- ఏపీ డీజీపీ



**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళలు, పిల్లల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా 'ఆపరేషన్ త్రిశూల్' చేపట్టామని ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లా దత్తలూరు గ్రామం సమీపంలో 9.5 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో అక్రమంగా గంజాయిని సాగు చేస్తున్నట్లు సమాచారం అందిందని అన్నారు. డ్రోన్ సాంకేతికత సహాయంతో, 9.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ పొలంలో మొక్కజొన్న పంట మధ్యలో దాచి ఉంచిన సుమారు 1,731 గంజాయి మొక్కలను తమ టీం గుర్తించినట్లు చెప్పారు. ప్రాథమిక విచారణలో దత్తలూరుకు చెందిన ఉప్పలపాటి సుబ్బారెడ్డి పర్యవేక్షణలో గత మూడు నెలలుగా ఈ అక్రమ సాగు జరుగుతున్నట్లు తేలిందన్నారు.తొమ్మిది మంది వ్యక్తులలో ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకోగా, మరో ముగ్గురు పోలీసులను చూసి పరారైనట్లు డీజీపీ తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో ఉప్పలపాటి సుబ్బారెడ్డి, మల్లవరపు మనోహర్, గోపవరపు రాజా, కెముడు బుచ్చిబాబు, జడ్డి జీవన్ , తీగల బలరాజు ఉన్నారన్నారు. అలాగే పరారైన వారిని దుక్కేరి రవి, గణేష్, రామలింగంగా గుర్తించినట్లు చెప్పారు. గతంలో చెన్నై, ఢిల్లీ, బెంగళూరు నగరాలకు గంజాయిని అక్రమంగా తరలించినట్లు విచారణలో ప్రధాన నిందితుడు చెప్పాడని అన్నారు.ఇతర జిల్లాలకు చెందిన వ్యక్తుల సహాయంతో ఈసారి గంజాయి సాగు చేపట్టినట్లు నిందితుడు అంగీకరించినట్లు డీజీపీ తెలిపారు. దత్తలూరు పోలీస్ స్టేషన్‌లో ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశామన్నారు. అక్రమంగా సాగు చేసిన గంజాయి పంటను నేడు ధ్వంసం చేసినట్లు తెలిపారు. మత్తు పదార్థాల సమాచారం తెలిస్తే వెంటనే తెలియచేయాలని కోరుతున్నామని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పేర్కొన్నారు.

## రూ.100 కోట్ల సీఎస్ఆర్ నిధులు కేటాయించాలి

- తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రానికి కీలక వినతులు

**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో తెలంగాణ వ్యవసాయ, చేనేత, సహకార మంత్రిత్వ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు భేటీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్రంలో నెలకొన్న పలు సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు.ఈ మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రాష్ట్ర అభివృద్ధి నేపథ్యంలో ఈ కింది అంశాలపై కేంద్రానికి వినతి పత్రం సమర్పించారు. యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు మహానది బొగ్గును కేటాయించడం, రాష్ట్రానికి నిరంతర యూరియా సరఫరా చేయడం, ఆర్ఎఫ్‌సీఎల్



సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడంతో పాటు కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రూ.100 కోట్ల సీఎస్ఆర్ నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు.సత్తుపల్లి బొగ్గు బ్లాక్–III ను సింగరేణికి కేటాయించాలని,

2 లో



## ప్రతి నెలా ఇంటి బడ్జెట్ తలకిందులు

- వంటింటి బడ్జెట్‌పై ఎల్‌నినో ఎఫెక్ట్
- పేద, మధ్య తరగతి ప్రజల ఇబ్బందులు

2 లో

## డిండి ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేయాలి.. లేదంటే పోరాటం తప్పదు: డీకే అరుణ



**మహబూబ్‌నగర్, ట్రైనెట్ న్యూస్:** పాలమూరు రైతుల నోట్లో మట్టికొట్టేలా డిండికి పాలమూరు లిఫ్ట్ నీటిని తరలించాలని చూస్తున్నారని ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఈరోజు(శుక్రవారం) పాలమూరు-రంగారెడ్డి పెండింగ్ ప్రాజెక్ట్‌లపై భారతీయ జనతా పార్టీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలకు మేలు చేయని సీఎం కూర్చీ రేవంత్ రెడ్డికి ఎందుకని ప్రశ్నించారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డిజైన్ మార్పు వల్ల మోసం జరుగుతుందని అన్నారు. 10 ఏళ్లు అధికారంలో ఉండి కేసీఆర్.. ఆర్డీఎస్‌కు చేసిందేమీ లేదని ఎంపీ విమర్శించారు. పాలమూరు జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులపై, పెండింగ్ ప్రాజెక్టులపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. డిండి ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేయాలని.. లేదంటే జిల్లాలో పెద్దఎత్తున బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఎంపీ డీకే అరుణ హెచ్చరించారు.

# అభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

**పల్లా నేతృత్వంలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ**

- **క్షేత్రస్థాయి అభిప్రాయాలు, ప్రజామోదం ఆధారంగా వడపోత**
- **మేయర్లు, ఛైర్మన్ల ప్రత్యక్ష ఎన్నిక నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికలో ప్రత్యేక శ్రద్ధ**

**ట్రిపుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటుతో అభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యం**

**అమరావతి, ట్రైనెట్ న్యూస్:**ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైన నేపథ్యంలో అధికార తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల ఎంపికపై పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. కూటమి భాగస్వామ్య పక్షాలతో సీట్ల సర్దుబాటు ప్రక్రియను పూర్తి చేసిన టీడీపీ అధిష్ఠానం, ఇప్పుడు గెలుపు గుర్రాలను గుర్తించే పనిలో నిమగ్నమైంది. ముఖ్యమంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షిస్తూ, సమర్థులైన అభ్యర్థులను బరిలోకి దించేందుకు ముమ్మర కసరత్తు చేస్తున్నారు. ఈ కీలకమైన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. కేవలం పార్టీ వద్ద ఉన్న సమాచారంపైనే ఆధారపడకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలను విస్తృతంగా సేకరిస్తున్నారు. అభ్యర్థి వ్యక్తిగత ప్రతిష్ఠ, ప్రజామోదం, నాయకత్వ లక్షణాలు, సేవా నిబద్ధత వంటి అంశాలను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటున్నారు. ప్రతి మున్సిపల్ కార్పొరేషన్, మునిసిపాలిటీకి సంబంధించి లోతైన విశ్లేషణ జరుపుతూ వడపోత కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహిస్తున్నారు. ఈసారి మేయర్లు, మునిసిపల్ ఛైర్మన్ల ఎన్నిక ప్రత్యక్ష పద్ధతిలో జరగనుండటంతో అభ్యర్థుల ఎంపిక మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నేపథ్యంలో కేవలం పార్టీ కేడర్‌లోనే కాకుండా ప్రజల్లో మంచి పేరున్న, బలమైన అభ్యర్థులకే పట్టం కట్టాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ప్రత్యక్ష ఎన్నికల్లో వ్యక్తిగత ఇమేజ్ గెలుపోటములను ప్రభావితం చేస్తుందన్న అంచనాతో అన్ని కోణాల్లో ఆలోచించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

## ఓటర్ల తొలగింపుపై ప్రచారం అవాస్తవం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్:** తెలంగాణలో భారీగా ఓట్లను తొలగించారంటూ జరుగుతున్న ప్రచారంపై సీఈవో సుదర్శన్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఓటర్ల తొలగింపు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రవ్యాప్తంగా 73.39 లక్షల మంది ఓటర్ల ఫారాలు అందలేదని.. 2.64 కోట్ల మంది ఓటర్ల ఫారాలు స్వీకరించామని తెలిపారు. ఫారాలు అందిన ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితాలో చేర్చినట్లు చెప్పారు. ఫారాలు అందని వారి పేర్లు ముసాయిదా జాబితాలో లేవన్నారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఫారాలను సేకరించారని సీఈవో తెలిపారు. ఓటర్లకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఫారాల సమర్పణకు అవకాశమిచ్చామన్నారు. ఫారాలు అందని వారి కోసం క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రక్రియ చేపట్టామన్నారు. అక్టోబర్ 15, 16 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. కొత్త ఓటర్లు, యువ ఓటర్ల నమోదుకు ప్రత్యేక అవకాశం కల్పించినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు కల్పిస్తామని స్పష్టం చేశారు.

# ప్రతి నెలా ఇంటి బడ్జెట్ తలకిందులు

మొదటి పేజీ తరువాయి

**బెజ్జూరు(కరీంనగర్),అమరావతి, ట్రైనెట్ న్యూస్:** ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకునే బతుకమ్మ, దసరా పండుగల వేళ నిత్యావసరాల ధరలు పేద, మధ్య తరగతి వారిని హడలెతిస్తున్నాయి. నాలుగు నెలల కిందటి వరకు అందుబాటులో ఉన్న సరు కులు ఇప్పుడు చుక్కలు తాకుతుండడంతో ప్రతి నెలా ఇంటి బడ్జెట్ తలకిందులవు తోంది. స్వల్ప వ్యవధిలోనే బియ్యం ధరలు దాదాపు రెట్టింపయ్యా యి. ఎల్‌నినో ప్రభావంతో పంటల దిగుబడి అంతం తమాత్రంగానే ఉండడం, డిమాండ్ మేరకు సరకు లు రాకపోవడంతో వ్యాపారులు సైతం సంక్షోభ పరి స్థితులు ఎదుర్కొంటున్నారు. కూరగాయలు మొదలు కొని నూనెలు, పప్పుల ధరలు ఆకాశన్నంటడంతో పండుగలు ఎలా చేసుకు నేదని సామాన్య జనం వాపోతు న్నారు. ప్రస్తుతం దసరా, దీపావళి పండుగలు వస్తున్న నేపథ్యంలో మార్కెట్‌లో ధరలు హడలెత్తిస్తున్నాయి. వంటింటి సరకుల ధరలు అమాంతం పెరగడంతో పేద, మధ్య తరగతి, సామాన్య ప్రజలు విలవిలలాడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండటం పంటలు చేతికొచ్చే సమయంలో వర్షాలు ముఖం చాటేయడంతో ఎల్‌నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. దీని ప్రభావం అన్ని రకాల వస్తువుల పై పడటం, రాబోయే రోజుల్లో పరిస్థితి ఏ మేరకు ఉంటుందోనని ఇప్పటి నుంచే ఆందోళన మొదలవుతోంది

### నెల రోజుల వ్యవధిలో..

నెల రోజుల వ్యవధిలో సన్నబియ్యం ధరలు విపరీ తంగా పెరిగిపోతున్నాయి. బియ్యం ధరలు రూ. 1,500లకు పైగా పెరిగాయి. ఎల్‌నినో కారణంగా ఈ ధరలు మరింత పెరుగుతాయని ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేసిన తొలినాళ్లలో సన్నబియ్యం ధరలు దిగివ చ్చాయి. ఆ తర్వాత మళ్లీ క్రమంగా పెరుగుతు న్నా యి. వర్షాలు తక్కువగా కురవడం, ఎల్‌నినో కారణం గా భిన్నమైన వాతావరణ పరిస్థితులు చూస్తున్నాం. దానితో పాటు రేషన్ బియ్యాన్ని చాలా మంది తిన డం లేదు. దీంతో నాణ్యమైన సన్నబియ్యానికి డిమాండ్ ఏర్పడింది. నెల రోజులకు ముందు హెచ్‌ఎంటీ బియ్యం ధర క్వింటాల్‌కు రూ. 6,000-6, 300గా ఉండేది. జైశ్రీరాం బియ్యం ధర క్వింటాల్‌కు రూ. 6, 800-7,000లుగా పలికింది. ఇప్పుడు హెచ్ ఎంటీ ధర రూ. 7,600- 7,800కు చేరింది. అదే జైశ్రీరాం క్వింటాల్ ధర రూ. 8,400-8,600లకు పెరి గింది. సాంబమసూరి ధర క్వింటాల్‌కు గతంలో రూ. 5,000 ఉండగా ప్రస్తుతం రూ. 7,000లకు విక్రయిస్తున్నారు. ఈ ధరలు కూడా ప్రస్తుత సమయానికేనని విక్రయదారులు చెబుతు న్నారు. త్వరలో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.

బియ్యం ధరలపై ప్రభుత్వంతో పాటు ధరల నియంత్రణ కమిటీలు కూడా కీలకంగా పని చేయా ల్సి ఉంటుంది. కేవలం 50రోజుల్లోనే ధరలు ఈ విధంగా పెరిగిపోతే భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితి ఉంటుందో ఊహించుకోవచ్చు. ఇదే అదనుగా భావిం చిన వ్యాపారులు సన్న బియ్యాన్ని రహస్యంగా నిల్వ చేసుకొని అధిక ధరలకు విక్రయించేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. అధికారులు ధరలను నియంత్రించి సామాన్య జనంపై భారం పడకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



### కూరగాయలు మొదలుకొని..

కూరగాయలు మొదలుకొని పప్పుధాన్యాలు, నూనె ల ధరల పెరుగుదల మధ్యతరగతి ప్రజలపై అధిక భారం పడుతోంది. కూరగాయలు ఏ రకమైన కిలోకు రూ. 80కి పైగా పలుకుతోంది. వారానికి సరిపడా కొంటే రూ. 500లకు పైగా ఖర్చువుతోందని ప్రజలు వాపోతు న్నారు. అల్లం, ఉల్లి, వెల్లుల్లి ఇలా వంటింట్లో విని యోగించే ధరలు ఒక్కసారిగా పెరగడం సామా న్యులకు భారంగా మారింది. కిలో చిక్కుడుకాయ ధర రూ. 160, మెంతికూర రూ. 200, బీర రూ. 50, పచ్చి మిర్చి రూ. 120, సిమ్లా మిర్చి రూ. 100, బెండకాయ రూ. 80, గోబి రూ. 80, టమాట రూ. 50, ఉల్లి రూ. 80, వెల్లుల్లి రూ. 200 పలుకు తోంది. దీంతో వచ్చే దసరా దీపావళి పండుగలు ఎలా చేసుకోవాలో అర్థం కావడం లేదని పేద, మధ్య తరగతి ప్రజలు ఆందోళన చెందుతు న్నారు. ఇక పప్పు ధరల విషయానికొస్తే గతంలో కందిపప్పు 140ఉండగా, ప్రస్తుతం 160పలుకు తోంది. పెసర పప్పు100-120, శనగపప్పు 80-100, చక్కెర ధర 55-60లు పెరగడంతో సామాన్యులు ఊపిరి పీల్చుకోలేకపోతున్నారు.

## పిల్లలకు విద్యాబుద్ధులు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకుంటున్నా

మొదటి పేజీ తరువాయి

చదువుల తల్లి సరస్వతీదేవి రూపంలో పిల్లలకు విద్యాబుద్ధులు, విజ్ఞానం ప్రసాదించాలని అమ్మవారిని వేడుకుంటున్నానని ఎక్స్‌లో మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు. సరస్వతీదేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను మంత్రి కొలుసు పార్థసారథి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేవాదాయ శాఖ బ్రహ్మాండంగా శరన్నవరాత్రి మహోత్సవాల ఏర్పాట్లు చేసిందని అన్నారు. సామాన్య భక్తుల దర్శనమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పాడిపంటలు రైతులకు సమృద్ధిగా ఉండాలని, యువతకు అవకాశాలు మెండుగా ఉండాలని, ఎలాంటి రాక్షస శక్తులు విఘ్నాలు కలిగించినా అవి నిర్వీర్యం కావాలని అమ్మవారిని కోరుకున్నట్లు మంత్రి అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌కు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న ప్రధాని మోదీకి దుర్గమ్మ ఆశీస్సులుండాలని కోరుకున్నట్లు మంత్రి తెలిపారు.

## రూ.100 కోట్ల సీఎస్ఆర్ నిధులు కేటాయించాలి

మొదటి పేజీ తరువాయి

భద్రాద్రి కొత్తగూడెంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటును వేగవంతం చేయాలని తుమ్మల కేంద్రానికి విన్నవించారు. దానితోపాటు రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరినట్లు తెలుస్తోంది. సత్తుపల్లి-కొవ్వూరు రైల్వే లైన్‌కు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, పెనుబల్లి-కొండపల్లి, పాండురంగాపురం-మల్కన్‌గిరి రైల్వే లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి వినతి పత్రం సమర్పించారు.

## రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా తమ పెట్టుబడి ప్రణాళికలను సీఎంకు వారు వివరించారు. జహీరాబాద్‌లో నెలకొల్పబోయే ఆర్ అండ్ డీ కేంద్రం స్వరూపం, దాని ద్వారా లభించే ఉపాధి కల్పన వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలియజేశారు. హ్యుందాయ్ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అనుమతులను వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, తెలంగాణలో కార్ల తయారీ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయాలని హ్యుందాయ్ ప్రతినిధులను ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూల వాతావరణం ఉందని, ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ భారీ పెట్టుబడితో జహీరాబాద్ ప్రాంతం ఆటోమొబైల్ హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుండటంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

## వైసీపీ రౌడీయిజానికి పాల్పడుతోంది

మొదటి పేజీ తరువాయి



సంఘం సీరియస్‌గా స్పందించాలని మంత్రి కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా ఈసీ పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించే వారిపై ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమికి భారీ మద్దతు ఇచ్చారని తెలిపారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగితే ఓటమి తప్పదనే భయంతోనే వైసీపీ అడ్డంకులు సృష్టిస్తోందని ఆరోపణలు గుప్పించారు. ప్రజలు వైసీపీ నేతల వ్యవహారశైలిని గమనించి, తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి టీజీ భరత్ కోరారు.

## కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు విపక్షాలు కుట్ర

- **కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం**
- **పది నెలల్లో మోదీ సర్కార్ పడిపోతుందని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శ**
- **2029 వరకు మోదీ ప్రధానిగా ఉండాలని ప్రజలు తీర్పు ఇచ్చారని వ్యాఖ్య**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్:**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీరుపై కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని, ఎన్నికల అధికారులను లక్ష్యంగా చేసుకుని రాహుల్ వ్యాఖ్యలు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ దేశంలో దాదాగిరి చేస్తున్నారా అని ప్రశ్నించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను వదిలిపెట్టబోమని రాహుల్ అనడం సరికాదన్నారు. దమ్ముంటే ఎన్నికల్లో గెలవాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. దేశంలో ఓట్ చోరీ జరగలేదని, చోరులకు ప్రజలు ఎప్పుడూ ఓటు వేయరని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. 'సర్'తో సంబంధం లేకుండానే గతంలో బీజేపీ ఘన విజయం సాధించిందని గుర్తుచేశారు. ఇదే సమయంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్‌ను రాజకీయాల్లోకి లాగడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేశ యువత హృదయాల్లో ధోవల్‌కు ప్రత్యేక స్థానం ఉందని, ఆయన పేరు చెబితేనే పాకిస్థాన్ గుండెల్లో రైళ్లు పరిగెడుతాయని ఆయన తెలిపారు.

## పుంగనూరు దాడులపై ఎస్ఈసీకి ఫిర్యాదు.. కోడ్ ఉల్లంఘించిన వైసీపీ ఎంపీ

- **వర్ల రామయ్య**



**అమరావతి,ట్రైనెట్ న్యూస్:** పుంగనూరులో దాడులపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (రాజుజ)కి అన్ని ఆధారాలు అందించామని టీడీపీ ఎమ్మెల్సీ వర్ల రామయ్య స్పష్టం చేశారు. శుక్రవారం ఎస్‌ఈసీ కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠాను టీడీపీ నేత పరుచూరి అశోక్ బాబుతో పాటు ఆయన కలిశారు. అనంతరం కార్యాలయం బయట ఎమ్మెల్సీ వర్ల రామయ్య విలేకర్లతో మాట్లాడుతూ.. అంత పెద్ద కాన్వాయ్‌తో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి ఎలా వెళతారు? అని ప్రశ్నించారు. నామినేషన్ వేసేందుకు వెళ్లే వాళ్లతో ఏకంగా 32 కార్లతో వెళ్లి ఎన్నికల నియమావళిని ఎంపీ మిథున్ రెడ్డి ఉల్లంఘించారని విమర్శించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ కేంద్రంలోకి కేవలం రెండు కార్లు, అభ్యర్థితో కలిపి ఐదుగురు వ్యక్తులకు మాత్రమే అనుమతి ఉంటుందని వివరించారు. నామినేషన్ కేంద్రం వద్ద తమ వాళ్లపై కర్రలతో దాడులకు పాల్పడి, వాహనాల అద్దాలను ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పుంగనూరులో అల్లర్లు సృష్టించేందుకు తమిళనాడు (తిరుత్తణి), కర్ణాటక రాష్ట్రాల నుంచి రౌడీషీటర్లను బరిలోకి దించారంటూ వైసీపీ నేతలపై ఆయన మండిపడ్డారు. ఈ దౌర్జన్యాలు, అరాచకాలకు సంబంధించిన ఫోటోలు, వీడియోల ఆధారాలతో సహా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠాకు ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. దౌర్జన్యాలు, గూండాయిజంతో ఎన్నికల్లో గెలవాలని చూస్తే ఈ ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం చూస్తూ ఊరుకోదని వైసీపీ నేతలకు ఆయన వార్నింగ్ ఇచ్చారు. మళ్లీ ఇలాంటి చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే ప్రభుత్వం, వ్యవస్థలు కఠినంగా అణచివేస్తాయని హెచ్చరించారు. స్థానికంగా పోలీసులు కూడా కాస్త నిస్తేజంగా ఉన్నారని టీడీపీ ఎమ్మెల్సీ వర్ల రామయ్య పేర్కొన్నారు.

## జనసేన 'గ్రాడ్యుయేట్ ఎక్స్ ప్రెస్' ప్రారంభించిన పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, ట్రైనెట్ న్యూస్:**ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి జనసేన సిద్ధమైంది. ఈ ఎన్నికల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'జనసేన గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్' ప్రచార రథాన్ని పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ శుక్రవారం హైదరాబాదులో ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ జనసేన అభ్యర్థిగా బరిలో ఉన్న డాక్టర్ గడల శ్రీనివాసరావుకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.

## సైబర్ భద్రత, ఈ--వ్యర్థాల నిర్వహణపై అవగాహన
## వస్త్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యశాలలు



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
కార్యాలయాల్లోసురక్షితడిజిటల్ విధానాలు, బాధ్యతాయుతమైన ఈ--వ్యర్థాల నిర్వహణను ప్రోత్సహించేందుకు కేంద్ర వస్త్ర మంత్రిత్వ శాఖ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. స్పెషల్ క్యాంపెయిన్--6లో భాగంగా అక్టోబర్ 15న నిర్వహించిన ఈ కార్యశాలల్లో నోడల్ అధికారులతోపాటు 85 మందికి పైగా అధికారులు పాల్గొన్నారు.సైబర్ భద్రతపై నిర్వహించిన కార్యక్రమంలో ఫిషింగ్ దాడులు, మాల్‌వేర్, మోసపూరిత వాట్సాప్ సందేశాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలపై అవగాహన కల్పించారు. తెలిసిన వ్యక్తుల పేర్లతో వచ్చే అనుమానాస్పద సందేశాలు, డబ్బులు, ఓటీపీలు లేదా వ్యక్తిగత సమాచారం కోరే అభ్యర్థనల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తెలియని లింకులను తెరవకూడదని, ధ్రువీకరించని ఫైళ్లను డౌన్‌లోడ్ చేయవద్దని అధికారులు వివరించారు. అనుమానాస్పద సమాచారంపై స్పందించే ముందు దాని ప్రామాణికతను నిర్ధారించుకోవాలని, సైబర్ ఘటనలను సకాలంలో నివేదించాలని సూచించారు. అధికారిక, వ్యక్తిగత సమాచార రక్షణకు సురక్షిత డిజిటల్ అలవాట్లు అవసరమని పేర్కొన్నారు.

ఈ--వ్యర్థాల నిర్వహణపై జరిగిన మరో కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ పరికరాలను సక్రమంగా పారవేయకపోతే నేల, నీరు కలుషితమవుతాయని వివరించారు. వాటి నుంచి విడుదలయ్యే ప్రమాదకర పదార్థాలు మానవ ఆరోగ్యానికి, పర్యావరణ వ్యవస్థలకు హాని కలిగించే అవకాశం ఉందని తెలిపారు. సాధ్యమైనంత వరకు పరికరాలను పునర్వినియోగించడం, మరమ్మతులతో తిరిగి వినియోగంలోకి తేవడం, రీసైక్లింగ్ చేయడం ద్వారా విలువైన పదార్థాలను తిరిగి పొందవచ్చని సూచించారు.

వినియోగ కాలం ముగిసిన కంప్యూటర్లు, కీబోర్డులు, జిరాక్స్ యంత్రాలు, ఎయిర్ ప్యూరిఫయర్లు, ఎలక్ట్రిక్ హాట్ కేసులు వంటి పరికరాలను గుర్తించి, వేరు చేసి, సురక్షితంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. అమల్లో ఉన్న ఈ--వ్యర్థాల నిర్వహణ నిబంధనలకు అనుగుణంగా అధీకృత సంస్థల ద్వారానే వాటిని పారవేయాలని సూచించారు. మంత్రిత్వ శాఖ ప్రాంగణంలో ఉత్పన్నమయ్యే ఈ--వ్యర్థాల సేకరణ, సరైన నిర్వహణకు కూడా చర్యలు చేపట్టారు.

పరిశుభ్రమైన కార్యాలయాలు, వనరుల సమర్థ వినియోగం, పర్యావరణ పరిరక్షణతోపాటు సురక్షిత డిజిటల్ వాతావరణాన్ని కల్పించడమే ఈ కార్యక్రమాల లక్ష్యమని వస్త్ర మంత్రిత్వ శాఖ వెల్లడించింది. బాధ్యతాయుతమైన ఈ--వ్యర్థాల నిర్వహణ ద్వారా చక్రాకార ఆర్థిక వ్యవస్థకు, సుస్థిర అభివృద్ధికి తోడ్పడవచ్చని పేర్కొంది.

## డాక్టర్ దీనదయాళ్‌కు శిష్యుల అక్షర నివాళి
## జన్మదిన వేడుకల్లో 'ఏ ట్రిబ్యూట్ టు గురు' పుస్తకం




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
ప్రముఖ చెవి, ముక్కు, గొంతు (ఈఎన్‌టీ) శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ దీనదయాళ్ జన్మదిన వేడుకలు షెనాయ్ ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ పిళ్లై, శిష్యులు కలిసి తమ గురువు పట్ల కృతజ్ఞతను చాటుతూ 'ఏ ట్రిబ్యూట్ టు గురు --- ఏ జర్నీ ఆఫ్ గ్రాటిట్యూడ్, గైడెన్స్ అండ్ హయ్యర్ అలైన్‌మెంట్' పేరుతో పుస్తకాన్ని రూపొందించారు. గురువుగా ఆయన అందించిన మార్గదర్శకత్వానికి, తమ వృత్తి ప్రయాణంలో కల్పించిన స్ఫూర్తికి అక్షర రూపంలో గౌరవం సమర్పించారు.

మూడు దశాబ్దాలకు పైగా అనుభవం కలిగిన డాక్టర్ దీనదయాళ్ ఈఎన్‌టీ వైద్యరంగంలో విశిష్ట గుర్తింపు పొందారు. దేశంలో ఈఎన్‌టీ శస్త్రచికిత్సల్లో రేడియో ఫ్రీక్వెన్సీ సాంకేతికతను ప్రవేశపెట్టిన మార్గదర్శకుడిగా నిలిచారు. దక్షిణ భారతదేశంలో లాలాజల గ్రంథుల నాళాలకు సంబంధించిన సమస్యల నిర్ధారణ, చికిత్సకు ఉపయోగించే సయాలెండోస్కోపీ విధానాన్ని పరిచయం చేయడంలోనూ ముందున్నారు.

వైద్యరంగానికి అందించిన సేవలకు గుర్తింపుగా 2010లో 'భారతీయ చికిత్సక్ రత్న' పురస్కారాన్ని అందుకున్నారు. ఈఎన్‌టీ వైద్యానికి సంబంధించిన ప్రత్యేక పుస్తకాలను రచించి, తన అనుభవాన్ని భావితరాల వైద్యులకు అందించారు. వైద్యుడిగా, రచయితగా, గురువుగా ఆయన చేసిన కృషిని ప్రతిబింబిస్తూ శిష్యులు రూపొందించిన ఈ పుస్తకం జన్మదిన వేడుకలకు ప్రత్యేకతను చేకూర్చింది.

## ఈసీఆర్ఎఫ్ పనులు భేష్.. నిర్మాణం బాగుంది!
## క్షేత్రస్థాయి పరీక్షల అనంతరం అంతర్జాతీయ నిపుణుల ప్రశంసలు

**పోలవరం, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
"ఇట్స్ వెరీ గుడ్.. గోయింగ్ ఆన్ వెరీ వెల్" (చాలా బాగుంది.. పనులు చక్కగా సాగుతున్నాయి).. పోలవరం ప్రాజెక్టులో కీలకమైన ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యామ్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంతర్జాతీయ నిపుణుల వ్యాఖ్యలివి. డ్యామ్‌లోని గ్యాప్-2 ప్రాంతంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన పరీక్షల్లో మట్టి తేమ శాతం, గట్టిదనాన్ని పరిశీలించిన నిపుణులు.. ఇప్పటివరకు జరిగిన పనులపై పూర్తి స్థాయి సంతృప్తి వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా ప్రాజెక్టులో వివిధ నిర్మాణ పనులను పరిశీలిస్తూ, సమీక్షల్లో పాల్గొంటున్న అంతర్జాతీయ నిపుణులు రిచర్డ్ డొనెల్లీ, గ్లాన్‌ఫ్రాంకో డి సిక్కో, సీన్ హించ్‌బెర్గర్, డేవిడ్ పాల్ శుక్రవారం ఉదయం 9 గంటలకు ఈసీఆర్ఎఫ్ నిర్మాణ ప్రాంతానికి చేరుకున్నారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) సీఈవో సంజీవ్ వోహ్రా, సభ్య కార్యదర్శి ఎం. రఘురాం తదితరులతో కలిసి ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు క్షేత్రస్థాయి పరీక్షలు నిర్వహించారు.

**మట్టి నాణ్యతపై ప్రత్యేక పరీక్షలు**

ఈసీఆర్ఎఫ్ డ్యామ్‌లో ఇప్పటివరకు చేపట్టిన మట్టి, రాయి, ఇసుక పనుల పురోగతిని జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) ప్రతినిధులు నిపుణులకు వివరించారు. ప్రధానంగా మట్టి తేమ శాతం, కుదింపు తర్వాత దాని గట్టిదనం ఏ మేరకు ఉందన్న అంశాలపై నిపుణులు దృష్టి సారించారు. వారి సూచనల మేరకు నిర్మాణ సంస్థ సిబ్బంది రెండు ప్రాంతాల్లో నిర్దేశిత కొలతలతో పెద్ద గుంతలు (పిట్స్) తవ్వారు. వాటిలోకి దిగిన నిపుణులు మట్టిని స్వయంగా పరిశీలించారు. పీపీఏ సీఈవో సంజీవ్ వోహ్రా సైతం పలుగు, పార పట్టుకుని మట్టిని తవ్వి పరీక్షల్లో పాల్గొన్నారు. పరిశీలనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను నిపుణులు స్వయంగా నమోదు చేసుకున్నారు. నిర్దేశించిన మేరకు మట్టిలో తేమ శాతం ఉండటంతోపాటు, అవసరమైన గట్టిదనం కూడా ఉన్నట్లు పరీక్షల్లో గుర్తించారు. దీంతో ఇప్పటివరకు చేపట్టిన మట్టి పనుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేస్తూ "ఇట్స్ వెరీ గుడ్.. గోయింగ్ ఆన్ వెరీ వెల్" అంటూ ప్రశంసించారు.

**షీప్ ఫుట్ రోలర్‌తో మరోసారి పరీక్షలు**

ఈసీఆర్ఎఫ్ నిర్మాణ ప్రాంతంలో షీప్ ఫుట్ రోలర్‌ను తిప్పించి మట్టి ఏ మేరకు గట్టిపడుతోందో నిపుణులు పరిశీలించారు. గొర్రె పాదాల ఆకారంలో ఉండే రోలర్ తో మట్టిని కుదించే ప్రక్రియను గమనించారు. పరీక్షల కోసం తవ్విన గుంతలను తిరిగి మట్టితో పూడ్చాలని సూచించారు. వాటిని పూడ్చిన అనంతరం షీప్ ఫుట్ రోలర్‌తో కుదింపు ప్రక్రియ చేపట్టి, మట్టి గట్టిదనాన్ని మరోసారి పరీక్షించనున్నట్లు తెలిసింది.

ఈ పర్యటనలో పీపీఏ ఉప సంచాలకుడు ఏ. ప్రవీణ్, చీఫ్ ఇంజినీర్ ఎం. రమేష్‌కుమార్, సహాయ సంచాలకుడు సీహెచ్ సంజీవ్, రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ కె. నరసింహమూర్తి, చీఫ్ ఇంజినీర్ కె. శేషుబాబు, ఎస్ఈలు పి. రామచంద్రరావు, డి. తిరుమలరావు, ఈఈలు డి. శ్రీనివాస్, ప్రేమ్‌చంద్, కె. బాలకృష్ణమూర్తి, ఎంఈఐఎల్ జనరల్ మేనేజర్ ఏవీ గంగాధర్‌కుమార్, డీజీఎం మురళి పమ్మి, కోఆర్డినేటర్ ఠాగూర్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

## నౌకాదళంలోకి తొలి స్వదేశీ బహుళ ప్రయోజన నౌక 'ఐఎన్ఎస్ సమర్థక్'
## కార్వార్‌లో జాతికి అంకితం చేసిన ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్



**కార్వార్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
భారత నౌకాదళంలో తొలి స్వదేశీ బహుళ ప్రయోజన నౌక 'ఐఎన్ఎస్ సమర్థక్' శుక్రవారం సేవల్లోకి ప్రవేశించింది. కర్ణాటకలోని కార్వార్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈ నౌకను జాతికి అంకితం చేశారు. రక్షణ తయారీ రంగంలో స్వావలంబన సాధనకు, అధునాతన స్వదేశీ నౌకాదళ సామర్థ్యాల అభివృద్ధికి ఇది కీలక మైలురాయిగా నిలిచింది.

ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. 75 శాతానికి పైగా స్వదేశీ పరిజ్ఞానం, పరికరాలతో రూపొందిన ఐఎన్ఎస్ సమర్థక్ దేశ రక్షణ తయారీ రంగంలో పెరుగుతున్న స్వావలంబనకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. భారత సముద్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు నౌకాదళం నిరంతరం అప్రమత్తంగా, యుద్ధ సన్నద్ధతతో ఉందని పేర్కొన్నారు. దేశీయ ప్రైవేటు నౌకా నిర్మాణ పరిశ్రమ విస్తరిస్తున్న పాత్రకు ఐఎన్ఎస్ సమర్థక్ నిదర్శనమని రాధాకృష్ణన్ తెలిపారు. భారత ఘనమైన సముద్ర వారసత్వంతోపాటు భవిష్యత్ సముద్ర శక్తికి కార్వార్ ప్రతీకగా నిలుస్తోందని అభివర్ణించారు.

## తెలంగాణలో 37 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ల ఏర్పాటుకు రూ.425.50 కోట్లతో అనుమతులు సవరిస్తూ ఉత్తర్వులు జారీ

**వాహనాల ఫిట్‌నెస్ పరీక్షల్లో ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యత - మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,**
అక్టోబర్ 16: తెలంగాణ రాష్ట్రంలో వాహనాల ఫిట్‌నెస్ పరీక్షలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించేందుకు 37 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ల (ఏటీఎస్ ) ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సవరించిన పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఈ మేరకు రవాణా, రహదారులు భవనాల శాఖ జీ.ఓ.ఎం.ఎస్. నెం.50 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టు కోసం మొత్తం రూ.425.50 కోట్ల వ్యయాన్ని ప్రభుత్వం ఆమోదించింది. గతంలో ఒక్కో స్టేషన్‌కు రూ.8 కోట్ల చొప్పున మొత్తం రూ.296 కోట్లకు పరిపాలనా అనుమతులు మంజూరు చేయగా, తాజా ఉత్తర్వుల ప్రకారం ఒక్కో స్టేషన్ వ్యయాన్ని రూ.11.50 కోట్లకు పెంచుతూ సవరించిన అనుమతులు జారీ చేశారు.

**రెండు దశల్లో 37 స్టేషన్ల ఏర్పాటు**

మొదటి దశలో 15 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. అప్పటి జిల్లా ప్రధాన కార్యాలయాల్లో ఒక్కొక్కటి చొప్పున, గ్రేటర్ హైదరాబాద్/సవీణా పరిధిలో అదనంగా


GOVERNMENT OF TELANGANA
ABSTRACT
TRANSPORT, ROADS AND BUILDINGS (TR.I) DEPARTMENT
G.O.Ms.No.50
ORDER:

నాలుగు స్టేషన్లు కలిపి ఈ దశలో నిర్మాణం చేపట్టనున్నారు. ఈ దశకు రూ.172.50 కోట్ల వ్యయాన్ని ఆమోదించారు. రెండో దశలో మిగిలిన 22 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో స్టేషన్‌కు రూ.11.50 కోట్ల చొప్పున ఈ దశకు రూ.253 కోట్ల వ్యయాన్ని కేటాయించారు.

**స్వయం ఆర్థిక నమూనాలో ప్రత్యేక ప్రయోజన వాహనం (ఎస్పీవీ )**

37 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ల ఏర్పాటు, నిర్వహణ కోసం రవాణా శాఖ పరిధిలో ప్రత్యేక ప్రయోజన వాహనం (ఎస్పీవీ ) ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతించింది. ఈ సంస్థ స్వయం ఆర్థిక నమూనాలో పనిచేస్తుంది. స్టేషన్ల ఏర్పాటుకు అవసరమైన నిధులను హడ్కో వంటి బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థల నుంచి రుణాల రూపంలో సమీకరించనున్నారు.

వాహనాల ఫిట్‌నెస్ పరీక్షలకు సంబంధించి వసూలు చేసే దరఖాస్తు రుసుము, పరీక్ష రుసుము, వినియోగదారు ఛార్జీలను ఎస్పీవీ నిర్వహించే ప్రత్యేక నిధిలో జమ చేస్తారు. ఈ నిధులను ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ల ఏర్పాటుకు, నిర్వహణకు తీసుకున్న రుణాల అసలు, వడ్డీ చెల్లింపులకే వినియోగించనున్నారు.

**తదుపరి చర్యలకు రవాణా కమిషనర్‌కు బాధ్యతలు**

ప్రత్యేక ప్రయోజన వాహనం ఏర్పాటు, దాని కార్యకలాపాల నిర్వహణకు అవసరమైన నిర్మాణం, విధానం, ఆర్థిక నమూనాను రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాలని తెలంగాణ రవాణా కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

రాష్ట్రంలో మొత్తం 37 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ల ఏర్పాటు ద్వారా వాహనాల ఫిట్‌నెస్ పరీక్షల నిర్వహణకు ఆధునిక వ్యవస్థను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

## కరువు నివారణలో సీఎం రేవంత్ రెడ్డి అట్టర్ ఫ్లాప్:
## టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
రాష్ట్రంలోనెలకొన్నకరువుపరిస్థితులనుముందుగానే అంచనా వేసి నివారణ చర్యలు చేపట్టడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు. కరువు సంక్షోభంపై ముఖ్యమంత్రి నిర్వహించిన ప్రెస్‌మీట్ ఆయన నిస్సహాయతను స్పష్టం చేసిందని వ్యాఖ్యానించారు. రైతులు, రైతు కూలీలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలోప్రభుత్వంచిత్తశుద్ధితో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. బంజారాహిల్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశం ఉందని జనవరిలోనే హెచ్చరికలు వచ్చినప్పటికీ ప్రభుత్వం ముందస్తు చర్యలు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. ఆగస్టులో వర్షపాతం 28 శాతం తక్కువగా నమోదైన నేపథ్యంలో ఇతర రాష్ట్రాలు కరువు మండలాలను ప్రకటించి కేంద్రానికి నివేదికలు సమర్పించాయని, అవసరమైన చర్యలు చేపట్టాయని పేర్కొన్నారు. తెలంగాణలో మాత్రం పరిస్థితిని ముందుగానే అంచనా వేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

**రైతు కూలీలకు రూ.12 వేల సాయం అందించాలి**

కరువు కారణంగా పంటలు వేయవద్దని రైతులకు సూచిస్తున్న ప్రభుత్వం, రైతు కూలీల జీవనోపాధికి ఎలాంటి భరోసా కల్పిస్తోందని కవిత ప్రశ్నించారు. గ్రామాల్లో ఉపాధి లేక కూలీలు పట్టణాలకు, ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐజా మండలం నుంచి కర్ణాటకకు వలస వెళ్లిన కార్మికుల్లో ఇద్దరు ప్రమాదంలో మరణించగా, మరో ఐదుగురు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు.

ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పని కల్పిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, కేంద్రం నుంచి అనుమతులు, నిధులపై స్పష్టత లేకుండా హామీలు ఇవ్వడం సరికాదన్నారు. కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటించిన రైతు కూలీలకు రూ.12 వేల ఆర్థిక సాయాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు లైఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, కుటుంబానికి జీవనాధారమైన వ్యక్తికి ప్రమాదం జరిగితే ఆ కుటుంబం రోడ్డున పడకుండా ప్రభుత్వం భరోసా ఇవ్వాలని కోరారు.

**ప్రాజెక్టులు పూర్తి చేయకుండా పాత ప్రభుత్వంపై నిందలా?**

అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నప్పటికీ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయలేదని, మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతుల విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కవిత ఆరోపించారు. బీమా, నెట్టంపాడు ప్రాజెక్టులను పూర్తి చేయడంలోనూ జాప్యం జరిగిందని విమర్శించారు.

గత ప్రభుత్వ తప్పిదాల గురించి పదేపదే మాట్లాడటం మానేసి, ప్రస్తుత ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. గోదావరి నీటిని సద్వినియోగం చేసుకునేందుకు మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు తాగునీటి కోసం బిందెలతో కిలోమీటర్ల దూరం నడవాల్సిన పరిస్థితులు రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మిషన్ భగీరథ పనులను త్వరగా పూర్తి చేసి ప్రతి ఇంటికీ నల్లా నీరు అందించాలని కోరారు. హైదరాబాద్‌లో తాగునీటి సమస్యకు ఎల్‌నినోతో పాటు చెరువుల కబ్జాలు, జలవనరుల నిర్వహణలో లోపాలు కూడా కారణమని ఆరోపించారు. నగరంలోని చెరువుల పరిస్థితిపై హైడ్రా సమగ్ర నివేదిక విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**నవంబర్ చివరి వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి**

రైతులకు విద్యుత్ సరఫరా విషయంలో ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో వ్యవహరించలేదని కవిత విమర్శించారు. విద్యుత్ కొరత ఏర్పడే ప్రమాదం ఉందని ముందుగానే హెచ్చరించినప్పటికీ, మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. నవంబర్ చివరి వరకు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే విద్యుత్ కొనుగోలు చేసి అయినా రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. బోర్లపై ఆధారపడిన రైతులకు విద్యుత్ అందకపోతే పంటలు నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి, నిర్వహణ ఖర్చులపై ప్రభుత్వం చేస్తున్న వ్యాఖ్యలకు, ప్లాంట్‌లోని కొన్ని భాగాలను ప్రైవేటీకరించే ప్రయత్నాలకు మధ్య ఉన్న సంబంధాన్ని వివరించాలని కోరారు. పవర్ మ్యాక్స్ కంపెనీతో ప్రభుత్వానికి ఉన్న ఒప్పందాలు, సంబంధాల వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్‌చేశారు.రైతులకు విద్యుత్ అందించాల్సిన సమయంలో ప్రైవేటీకరణ అంశాలకు ప్రాధాన్యం ఇవ్వడంఅనుమానాలకుతావిస్తోందనివ్యాఖ్యానించారు.

**రైతుల సమస్యలపై దృష్టి పెట్టాలి**

కరువు పరిస్థితుల్లో రైతులకు నీరు, విద్యుత్ అందించే అవకాశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టడం లేదని కవిత ఆరోపించారు. పంటలు వేయవద్దని సూచిస్తున్న ముఖ్యమంత్రి, పంటలు వేయని రైతులకు ఎంత పరిహారం అందిస్తారో స్పష్టంగా ప్రకటించాలని కోరారు. కరువు సంక్షోభం నుంచి రైతులను, రైతు కూలీలను గట్టెక్కించేందుకు ప్రభుత్వం తక్షణ కార్యాచరణ ప్రకటించాలని అన్నారు. రైతుల సమస్యలపై తమ పార్టీ తరఫున అండగా నిలిచి, సాధ్యమైన సహాయం అందిస్తామని తెలిపారు.

**కేటీఆర్ లేఖ ఆయన వైఖరిని బయటపెట్టింది**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యవహారశైలిపైనా కవిత విమర్శలు చేశారు. పార్టీ ఉద్యమ కాలంలో సహకరించిన ప్రతిమ శ్రీనివాస్‌పై విచారణ కోరుతూ లేఖ రాయడం ఆయన వైఖరిని వెల్లడిస్తోందని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంలో కేటీఆర్ ఉద్దేశం ఏమిటో స్పష్టం చేయాలని అన్నారు. తెలిసి లేఖ రాశారా, అవగాహన లేక రాశారా అన్నది తేలాల్సి ఉందని పేర్కొన్న కవిత, పార్టీకి సహకరించిన వ్యక్తుల విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా విచారణ గురించి మాట్లాడుతున్నారని, సంబంధిత వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి రావాలని అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన సమయంలో రాజకీయ ప్రదర్శనలకు ప్రాధాన్యం ఇవ్వడం సరికాదని విమర్శించారు. కార్మికులకు మెడికల్ బోర్డు ఏర్పాటు వంటి అంశాలపై దృష్టి పెట్టాలని కోరారు. రానున్న సింగరేణి ఎన్నికల్లో హెచ్ఎంఎస్, టీఆర్ఎస్ విజయం సాధిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజలు కరువుతో ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి గోవా, ఢిల్లీ పర్యటనలు చేస్తూ ప్రజాస్వామ్యంపై ఉపన్యాసాలు ఇస్తున్నారని కవిత విమర్శించారు. రైతులకు బేడీలు వేయడం, ఆదివాసీల సమస్యలను పట్టించుకోకపోవడం, పోలీసుల అవినీతిపై వార్తలు రాసే జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయనే ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించారు. బీసీ బిల్లు విషయంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లకుండా, ఇప్పుడు ఇతర అంశాలపై అఖిలపక్షం గుర్తుకు రావడం ఏమిటని నిలదీశారు. నిజమైన పాలకుడికి దూరదృష్టి ఉండాలని, తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లను పూర్తి చేయకపోవడం ప్రభుత్వాల వైఫల్యమని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఇసుక, మట్టి, మొరం తవ్వకాల విషయంలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, వాటిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కరువు నివారణ, సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరా, రైతు కూలీల సంక్షేమం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని కల్వకుంట్ల కవిత కోరారు.

## ఓటర్ల తొలగింపుపై ప్రచారం అవాస్తవం: తెలంగాణ సీఈవో సుదర్శన్ రెడ్డి



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
తెలంగాణలో భారీగా ఓట్లను తొలగించారంటూ జరుగుతున్న ప్రచారంపై సీఈవో సుదర్శన్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఓట్ల తొలగింపు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రవ్యాప్తంగా 73.39 లక్షల మంది ఓటర్ల ఫారాలు అందలేదని.. 2.64 కోట్ల మంది ఓటర్ల ఫారాలు స్వీకరించామని తెలిపారు. ఫారాలు అందిన ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితాలో చేర్చినట్లు చెప్పారు. ఫారాలు అందని వారి పేర్లు ముసాయిదా జాబితాలో లేవన్నారు.బీఎల్‌వో (దీూా)లు ఇంటింటికీ వెళ్లి ఫారాలను సేకరించారని సీఈవో తెలిపారు. ఓటర్లకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఫారాల సమర్పణకు అవకాశమిచ్చామన్నారు. ఫారాలు అందని వారి కోసం క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రక్రియ చేపట్టామన్నారు. అక్టోబర్ 15, 16 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. కొత్త ఓటర్లు, యువ ఓటర్ల నమోదుకు ప్రత్యేక అవకాశం కల్పించినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు కల్పిస్తామని స్పష్టం చేశారు. 73.39 లక్షల మందికి అవకాశం ఇవ్వకుండా తొలగించారన్న ప్రచారం అవాస్తవమని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.

## బల్గేరియాకు తమిళనాడు సేంద్రియ తాటి బెల్లం

### తొలిసారిగా 1.755 మెట్రిక్ టన్నుల బెల్లం పొడి ఎగుమతికి అపెడా సహకారం

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
భారత సంప్రదాయ తాటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో అవకాశాలను విస్తరించే దిశగా మరో ముందడుగు పడింది. తమిళనాడులోని ఈరోడ్ జిల్లా గోబిచెట్టిపాళయం నుంచి బల్గేరియాలోని వార్నాకు తొలిసారిగా 1.755 మెట్రిక్ టన్నుల సేంద్రియ తాటి బెల్లం పొడి ఎగుమతికి శ్రీకారం చుట్టారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని వ్యవసాయ, శుద్ధి చేసిన ఆహార ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి సంస్థ (అపెడా) సహకారంతో అక్టోబర్ 15న ఈ సరుకును జెండా ఊపి ప్రారంభించారు.
జాతీయ సేంద్రియ ఉత్పత్తుల కార్యక్రమం (ఎన్‌పీఓపీ), యూరోపియన్ యూనియన్ ప్రమాణాలకు అనుగుణంగా ధ్రువీకరణ పొందిన ఈ తాటి బెల్లం పొడిని ఈరోడ్‌కు చెందిన వెల్‌బీయింగ్ ఫుడ్స్ తయారు చేసింది. చెన్నైకి చెందిన చెట్టి ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఎగుమతి చేస్తున్నారు. చెన్నై నౌకాశ్రయం మీదుగా సముద్ర మార్గంలో సరుకు బల్గేరియాకు చేరనుంది. అక్కడి సో లైఫ్ లిమిటెడ్ దిగుమతి, పంపిణీ బాధ్యతలు చేపట్టింది.
తమిళనాడు సంప్రదాయ తాటి ఉత్పత్తులకు విదేశీ మార్కెట్ అనుసంధానం కల్పించడంతోపాటు సేంద్రియ సాగులో ఉన్న రైతులకు కొత్త అవకాశాలు సృష్టించడం ఈ కార్యక్రమం లక్ష్యం. దీని పరిధిలో 137 ఎకరాల్లో సేంద్రియ సాగు జరుగుతోంది. దేశీయ మార్కెట్‌తో పోలిస్తే రైతులకు సుమారు 15 నుంచి 22 శాతం, తయారీదారుకు 17 శాతం అధిక ధర లభించే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. ఎగుమతి ఆధారిత విలువ గొలుసును బలోపేతం చేయడం ద్వారా రైతుల ఆదాయం, జీవనోపాధికి తోడ్పాటు అందనుంది.
తాటి పుష్పాల నుంచి సేకరించే తీపి రసంతో తయారయ్యే తాటి బెల్లం పొడి భారత సంప్రదాయ తీపి పదార్థాల్లో ఒకటి. దీనికి విలువ జోడించిన ఉత్పత్తిగా అంతర్జాతీయ మార్కెట్లలో విస్తరించే అవకాశాలున్నాయి. తమిళనాడు వ్యవసాయం, సంస్కృతిలో భాగమైన తాటి చెట్ల ఆధారిత ఉత్పత్తులను ఎగుమతులకు అనువుగా తీర్చిదిద్దడం ద్వారా ఉత్పత్తిదారులతోపాటు సంబంధిత రంగాలకు ప్రయోజనం చేకూరనుంది.
అపెడా చైర్మన్ అభిషేక్ దేవ్ ఈ తొలి ఎగుమతి సరుకును జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో అపెడా కార్యదర్శి డాక్టర్ శాశ్వతి బోస్, సీనియర్ అధికారులు, ఎగుమతి సంస్థల ప్రతినిధులు, అంతర్జాతీయ భాగస్వాములు, అభ్యుదయ వరి రైతులు, ఇతర భాగస్వాములు పాల్గొన్నారు.
నాణ్యతా ప్రమాణాల అమలు, మార్కెట్ అభివృద్ధి, భారత ఉత్పత్తిదారులకు విదేశీ కొనుగోలుదారులతో అనుసంధానం కల్పించడం ద్వారా ధ్రువీకృత సేంద్రియ, విలువ జోడించిన వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహిస్తున్నట్లు అపెడా తెలిపింది. బల్గేరియాకు ప్రారంభమైన ఈ ఎగుమతి భారత సంప్రదాయ ఉత్పత్తులకు మరిన్ని విదేశీ మార్కెట్లలో అవకాశాలు కల్పించగలదని పేర్కొంది.

## అగర్తలాకు తొలిసారిగా 'కాందా ఎక్స్‌ప్రెస్'

### 440 మెట్రిక్ టన్నుల ఉల్లితో ఈ నెల 18 నాటికి చేరుకునే అవకాశం

**ఈశాన్య రాష్ట్రాలకు ఇప్పటికే 2,800 మెట్రిక్ టన్నులకు పైగా నిల్వ ఉల్లి సరఫరా**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
పండుగల వేళ ఉల్లిపాయల లభ్యతను పెంచి, ప్రజలకు అందుబాటు ధరల్లో అందించేందుకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ చర్యలు విస్తరించింది. ధరల స్థిరీకరణ నిధి (పీఎస్‌ఎఫ్) కింద నిర్వహిస్తున్న బఫర్ నిల్వల నుంచి సుమారు 440 మెట్రిక్ టన్నుల ఉల్లితో తొలి 'కాందా ఎక్స్‌ప్రెస్' త్రిపుర రాజధాని అగర్తలాకు ఈ నెల 18 నాటికి చేరుకోనుంది. ఇప్పటికే కాందా ఎక్స్‌ప్రెస్ ద్వారా అసోంకు ఉల్లిని తరలించిన కేంద్రం, తాజాగా అగర్తలాకు రైలు రవాణాను విస్తరించింది. ఈ సరఫరాతో త్రిపురలోని ఎనిమిది జిల్లాల్లో ఏడు జిల్లాలకు ప్రయోజనం కలగనుంది. ధలై, దక్షిణ త్రిపుర, ఖోవై, ఉనకోటి, పశ్చిమ త్రిపుర, గోమతి, సిపాహిజాలా జిల్లాల్లో మార్కెట్ సరఫరాను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకుంది.
ఈశాన్య ప్రాంతానికి ఇప్పటివరకు రెండు కాందా ఎక్స్‌ప్రెస్ రైలు రేక్‌ల ద్వారా వరుసగా 840, 452 మెట్రిక్ టన్నుల ఉల్లిని సరఫరా చేశారు. మరో 44 ట్రక్కుల ద్వారా 1,513.46 మెట్రిక్ టన్నులు తరలించారు. మొత్తంగా 2,805.46 మెట్రిక్ టన్నుల బఫర్ ఉల్లి ఈ ప్రాంతానికి అందింది. అసోం, త్రిపుర, నాగాలాండ్‌లోని కామరూప్, గువాహటి, గోమతి, దిమాపూర్, సిపాహిజాలా, కోహిమా, నియులాండ్, చుమౌకెడిమా తదితర ప్రాంతాలకు సరఫరా చేపట్టారు.
తాజా ఖరీఫ్ ఉల్లి మార్కెట్లకు రావడం పెరుగుతుండటంతో ప్రధాన మండీల్లో ధరలు తగ్గుముఖం పట్టాయి. సెప్టెంబర్‌లో గరిష్ఠంగా క్వింటాలుకు సుమారు రూ.3,600గా ఉన్న అఖిల భారత సగటు మండీ ధర అక్టోబర్‌లో సుమారు రూ.3,300కు తగ్గింది. అవసరానికి అనుగుణంగా బఫర్ నిల్వలను విడుదల చేయడం మార్కెట్‌లో లభ్యతను పెంచి, చిల్లర ధరలను నియంత్రించేందుకు దోహదపడుతోందని వినియోగదారుల వ్యవహారాల శాఖ తెలిపింది.
గత రెండు వారాల్లో దేశవ్యాప్తంగా 211 నగరాల్లో ఉల్లి చిల్లర ధరలు కిలోకు రూ.1 నుంచి రూ.13 వరకు తగ్గినట్లు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు అసోం, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ తగ్గుదల నమోదైంది. అసోంలోని సుమారు 12 కేంద్రాల్లో కిలోకు రూ.1 నుంచి రూ.8 వరకు ధరలు తగ్గాయి.
అసోం సగటు చిల్లర ధరకు, జాతీయ సగటు ధరకు మధ్య వ్యత్యాసం కూడా గణనీయంగా తగ్గింది. రెండేళ్ల క్రితం అసోంలో కిలో ఉల్లి సగటు ధర రూ.61.96 కాగా, జాతీయ సగటు రూ.54.13గా ఉండేది. అప్పట్లో రూ.7.83గా ఉన్న వ్యత్యాసం ప్రస్తుతం రూ.1.23కు పరిమితమైంది. ప్రస్తుతం అసోంలో సగటు ధర కిలోకు రూ.54.30 కాగా, జాతీయ సగటు రూ.53.07గా నమోదైంది.దేశవ్యాప్తంగా ఉల్లి ధరలు, మార్కెట్‌కు వచ్చే సరుకు, సరఫరా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. మార్కెట్ అవసరాలు, ధరల ధోరణులకు అనుగుణంగా బఫర్ నిల్వల నుంచి మరిన్ని విడుదలలు చేపట్టి, అధిక ధరల హెచ్చుతగ్గులను అరికట్టేందుకు చర్యలు కొనసాగిస్తామని పేర్కొంది.

## తెలంగాణ అభివృద్ధి పనులకు కేంద్రం సహకరించాలి: మంత్రి తుమ్మల

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పలు కీలక అంశాలపై వినతిపత్రాలు అందజేత

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, యూరియా సరఫరా, బొగ్గు కేటాయింపులు, విద్యాసంస్థల అభివృద్ధి, విమానాశ్రయం ఏర్పాటు, రైల్వే ప్రాజెక్టుల పురోగతికి సంబంధించి పలు విజ్ఞప్తులతో కూడిన వినతిపత్రాలను ఆయనకు అందజేశారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందించాలని మంత్రి తుమ్మల కోరారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు ముఖ్యమంత్రి కోరిన విధంగా మహానది బొగ్గును కేటాయించాలని తుమ్మల విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా అవసరమైన బొగ్గు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
తెలంగాణ రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (=ఖీజా) ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కేంద్ర మంత్రిని కోరారు. రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందుబాటులో ఉండేలా కేంద్రం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.కొత్తగూడెంలోని ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ అభివృద్ధి కోసం కోల్ ఇండియా సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.100 కోట్లు మంజూరు చేయాలని తుమ్మల కోరారు. అలాగే, సింగరేణి సంస్థ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సత్తుపల్లి బ్లాక్–III బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ విమానాశ్రయం ఏర్పాటు ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు అవకాశాలు పెరుగుతాయని పేర్కొంటూ, అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని తుమ్మల కోరారు. ముఖ్యంగా సత్తుపల్లి--కొవ్వూరు, పెనుబల్లి--కొండపల్లి రైల్వే లైన్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పాండురంగాపురం--మల్కన్‌గిరి రైల్వే లైన్‌ను సారపాక వరకు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కీలకమైన ఈ అంశాలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖల ద్వారా అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సమర్పించిన వినతిపత్రాల్లో విజ్ఞప్తి చేశారు.

## భారత్--పోలండ్ స్నేహానికి యువ వారధి

### ముగిసిన రెండో జామ్‌సాహెబ్ స్మారక యువ మార్పిడి కార్యక్రమం

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
భారత్--పోలండ్ మధ్య చారిత్రక బంధాలను, సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో నిర్వహించిన రెండో జామ్‌సాహెబ్ స్మారక యువ మార్పిడి కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. అక్టోబర్ 7 నుంచి 14 వరకు సాగిన ఈ కార్యక్రమంలో పోలండ్‌కు చెందిన 19 మంది యువ ప్రతినిధులు గుజరాత్, మహారాష్ట్ర, న్యూఢిల్లీలో పర్యటించారు. ఇరు దేశాల ఉమ్మడి చరిత్రకు సంబంధించినస్మారకప్రదేశాలనుసందర్శించడంతో పాటు భారత శాస్త్రీయ, ఆర్థిక, సాంస్కృతిక ప్రగతిని పరిచయం చేసే సంస్థలను వీక్షించారు.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2024 ఆగస్టులో పోలండ్‌లో చేపట్టిన అధికారిక పర్యటన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రకటించారు. భారత్--పోలండ్ వ్యూహాత్మక భాగస్వామ్యానికి సంబంధించిన ఐదేళ్ల కార్యాచరణ ప్రణాళికలో (2024--2028) ఇది భాగంగా ఉంది. ఏటా పోలండ్ యువత భారత్‌ను సందర్శించి దేశ చరిత్ర, సంస్కృతి, సంస్థలు, సమకాలీన అభివృద్ధిని తెలుసుకునేలా కార్యక్రమాన్ని రూపొందించారు.
పర్యటనలో గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న బాలాచడి పోలిష్ బాలల శిబిర స్మారకాన్ని సందర్శించడం ప్రధాన ఘట్టంగా నిలిచింది. రెండో ప్రపంచ యుద్ధంలో నిరాశ్రయులైన పోలిష్



చిన్నారులకు మహారాజా జామ్‌సాహెబ్ దిగ్విజయ్‌సింహ్‌జీ రంజిత్‌సింహ్‌జీ జడేజా ఆశ్రయం, విద్య, వైద్య సేవలు అందించారు. ఆయన మానవతా సేవలకు గుర్తింపుగా పోలండ్ ప్రజలు ఆయనను 'డోబ్రీ మహారాజా'గా, అంటే 'మంచి మహారాజు'గా గౌరవిస్తున్నారు. ఈ సందర్శన ద్వారా ఇరు దేశాల అనుబంధానికి పునాదిగా నిలిచిన చారిత్రక ఘట్టాన్ని యువ ప్రతినిధులు తెలుసుకున్నారు.
అనంతరం మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో వలివాడే పోలిష్ శరణార్థుల శిబిర స్మారకాన్ని సందర్శించారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలోనూ, అనంతర కాలంలోనూ వేలాది మంది పోలిష్ శరణార్థులకు అక్కడ ఆశ్రయం కల్పించారు. బాలాచడి, వలివాడే సందర్శనలు కష్టకాలంలో పోలండ్ ప్రజలకు భారత్ అందించిన మానవతా సహాయాన్ని ప్రతిబింబించాయి. న్యూఢిల్లీలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ పోలిష్ యువ బృందానికి విందు ఇచ్చి వారితో ముఖాముఖి సంభాషించారు. యువత అభివృద్ధి, భాగస్వామ్యానికి భారత్ అనుసరిస్తున్న విధానాలను పరిచయం చేశారు. పరస్పర అవగాహన పెంపొందించేందుకు, ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసేందుకు ప్రజల మధ్య ఇటువంటి మార్పిడి కార్యక్రమాలు దోహదపడతాయని ఈ సమావేశం చాటిచెప్పింది.
విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌ను కూడా యువ ప్రతినిధులు కలిశారు. భారత్--పోలండ్ సంబంధాలు, ఇరు దేశాల అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడంలో యువ మార్పిడి కార్యక్రమాల పాత్రపై ఆయనతో చర్చించారు.
గాంధీనగర్‌లోని దండి కుటీర్, మహాత్మాగాంధీ జన్మస్థలమైన పోర్‌బందర్‌లోని కీర్తి మందిర్ సందర్శనలు చిరస్మరణీయ అనుభవాలుగా నిలిచాయని ప్రతినిధులు పేర్కొన్నారు. భారత చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని తెలుసుకునే అవకాశం లభించడంపై కృతజ్ఞతలు తెలిపారు. తమకు లభించిన ఆత్మీయ ఆతిథ్యాన్ని ప్రశంసిస్తూ, ఈ పర్యటన భారత్‌పై అవగాహనను పెంచడంతోపాటు దేశంతో తమ అనుబంధాన్ని మరింత బలపరిచిందని వెల్లడించారు. జామ్‌సాహెబ్ మానవతా వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తూ, యువత ద్వారా భారత్--పోలండ్ స్నేహబంధాన్ని పటిష్ఠం చేయడంలో ఈ కార్యక్రమం కీలకంగా నిలిచింది.

## ఉమ్మడి నల్లగొండకు ఎల్‌నినో ముప్పు!

### డిసెంబర్ చివరి నాటికి ప్రభావం తీవ్రమయ్యే అవకాశం

**నల్లగొండ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
ఎల్‌నినో ప్రభావంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తాగునీరు, వ్యవసాయం, విద్యుత్, పశుగ్రాసం సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. డిసెంబర్ చివరి నాటికి పరిస్థితులు తీవ్రతరమయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రానున్న నాలుగైదు నెలల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సూక్ష్మస్థాయి ప్రణాళికలు రూపొందించాలని సమీక్షలో ఆదేశించారు.
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షలో ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. నల్లగొండ జిల్లాలో 34 శాతం తక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు




తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

**ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలి**

రానున్న నాలుగైదు నెలల్లో తాగునీటి కష్టాలు రాకుండా గ్రామాలవారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికీ తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భూగర్భ జలాల సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించేలా చూడాలని పేర్కొన్నారు.

**రబీలో ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యం**

నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని రబీలో వరికి బదులు ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే పంటలపై రైతులకు అవగాహన కల్పించి, నీటి లభ్యతకు అనుగుణంగా సాగు ప్రణాళికలు రూపొందించేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయడంతోపాటు పశుగ్రాసం కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని సమీక్షలో స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో హ్యుందాయ్ కార్ల తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయండి

### సంస్థ యాజమాన్యానికి సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు

**జహీరాబాద్‌లో రూ.8,528 కోట్లతో గ్లోబల్ ఆర్‌అండ్‌డీ కేంద్రం.. త్వరలోనే భూమిపూజకు సిద్ధం.. పెండింగ్ అనుమతులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం తెలంగాణలో తయారీ రంగానికి అన్ని విధాలా సహకరిస్తాం: సీఎం**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16 :**
తెలంగాణను కార్ల తయారీకి అనువైన ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో హ్యుందాయ్ కార్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని ఆ సంస్థ యాజమాన్యాన్ని కోరారు. రాష్ట్రంలో తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జహీరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న హ్యుందాయ్ గ్లోబల్ ఆర్‌అండ్‌డీ కేంద్రానికి సంబంధించిన పెండింగ్ అనుమతులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం బోధి పెవిలియన్‌లో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ (ఎవీ×జు) మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యాన్ చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, జహీరాబాద్‌లో ప్రతిపాదిత ప్రాజెక్టు పురోగతిపై చర్చించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మ్యానుఫాక్చరింగ్ జోన్ (NIMZ)లో రూ.8,528 కోట్ల పెట్టుబడితో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ఇంటిగ్రేటెడ్ గ్లోబల్ ఆర్‌అండ్‌డీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. 678 ఎకరాల్లో విడతలవారీగా అభివృద్ధి చేయనున్న ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తం 4,276 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ప్రాజెక్టు పురోగతిని హ్యుందాయ్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. రాబోయే కొద్ది నెలల్లోనే ఆర్ అండ్ డీ కేంద్రం నిర్మాణానికి భూమిపూజ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి... అవసరమైన అనుమతుల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



హ్యుందాయ్ సంస్థకు హైదరాబాద్‌తో రెండు దశాబ్దాల అనుబంధం ఉంది. హైటెక్ సిటీలోని కేంద్రం అధునాతన వాహన ఇంజినీరింగ్‌కు మద్దతునిస్తూ కీలక ఆర్‌అండ్‌డీ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈ సామర్థ్యాలను మరింత విస్తరించేలా జహీరాబాద్‌లో గ్లోబల్ ఆర్‌అండ్‌డీ, మెగా టెస్టింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ కేంద్రం ద్వారా వాహనాల రూపకల్పన, పరీక్షలు, పనితీరు, ధ్రువీకరణ, నాణ్యతా ప్రమాణాల పరిశీలనతోపాటు ఇంజినీరింగ్ ప్రక్రియలను మరింత మెరుగుపరిచేందుకు అవకాశం కలగనుంది. హ్యుందాయ్ అధునాతన సాంకేతిక సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుంది. దేశంలో తెలంగాణ భౌగోళికంగా మధ్యలో ఉందని, హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు కలిగిన నగరమని ముఖ్యమంత్రి తెలిపారు. దేశంలోని ఆరు ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలతో పోలిస్తే హైదరాబాద్ సురక్షితమైన, జీవించడానికి అనుకూలమైన కాస్మోపాలిటన్ నగరంగా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. కార్ల తయారీ పరిశ్రమకు అవసరమైన రవాణా, మౌలిక సదుపాయాలు తెలంగాణలో అందుబాటులోఉన్నాయని వివరించారు. రహదారులు, రైలు మార్గాలు, విమానాశ్రయాలతోపాటు భవిష్యత్తులో ఓడరేవులకు హైస్పీడ్ కనెక్టివిటీ కల్పించే ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు.
ప్రత్యేక మొబిలిటీ క్లస్టర్ల అభివృద్ధితో వాహన తయారీ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని చెప్పారు. పెరి–అర్బన్ రీజియన్ (ఙాఖ=జు) వంటి ప్రణాళికల ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక విస్తరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, తయారీ రంగంలో పెట్టుబడులకు తెలంగాణ అనువైన వేదికగా నిలుస్తుందని సీఎం వివరించారు.
తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో 2024 ప్రపంచ ఆర్థిక వేదిక (ఔజుఖీ) సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం హ్యుందాయ్ ప్రతినిధులతో చర్చలు జరిపింది. అనంతరం 2025 జూన్‌లో హ్యుందాయ్ ఆర్‌అండ్‌డీ కేంద్రం ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ప్రపంచ స్థాయి సౌకర్యాలతో భారీ శాటిలైట్ నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని సీఎం హ్యుందాయ్ ప్రతినిధి బృందానికి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను తెలియజేస్తూ, రాబోయే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026కు హాజరుకావాలని సంస్థ యాజమాన్యాన్ని ఆహ్వానించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను అంతర్జాతీయ సాంకేతిక, అధునాతన ఇంజినీరింగ్ కేంద్రంగా మరింత బలోపేతం చేయాలన్న హ్యుందాయ్ లక్ష్యం తెలంగాణ రైజింగ్--2047 విజన్‌కు అనుగుణంగా ఉందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యాన్ చో తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ప్రస్థానంలో తమ సంస్థ భాగస్వామిగా కొనసాగుతుందని పేర్కొన్నారు.
ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్–ఆఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ డీలిమిటేషన్ బిల్లు.. జాతీయ ప్రజాస్వామ్య కూటమికి (ఎన్.డి.ఎ.) సంఖ్యాబలం కలిసి వస్తుందా?

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) మరియు మహిళా రిజర్వేషన్ బిల్లులకు ఆమోదం తెలపడం కోసం భారతీయ జనతా పార్టీ తన ప్రయత్నాలను మరింత ముమ్మరం చేసింది. లోక్‌సభలో మొత్తం 540 మంది సభ్యులు ఉండగా, ఈ కీలక బిల్లులు ఆమోదం పొందడానికి సుమారు 360 మంది ఎంపీల మద్దతు అత్యవసరంగా ఉంది.

?ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తే, జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్.డి.ఎ.) బలం 319 మందిగా ఉంది. డి.ఎం.కె. మద్దతు ద్వారా మరో 22 మంది సభ్యులు కూటమికి కలిసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. అయినప్పటికీ, మిగిలిన అవసరమైన మద్దతు కోసం ఎన్.సి.పి. (శరద్ పవార్ వర్గం) సహా ఇతర ప్రాంతీయ పార్టీల మద్దతును కూడగట్టే దిశగా ప్రయత్నాలు



ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ డీలిమిటేషన్ బిల్లు ఆమోదంపై రానున్న రోజుల్లో పార్లమెంట్‌లో రాజకీయ సమీకరణాలు మరింత ఆసక్తికరంగా మారే అవకాశం ఉంది.

## స్థానిక సంస్థల ఎన్నికల వేళ కీలక నిర్ణయం.. విజయవాడలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు!




**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు లేదా సమస్యలు ఎదురైనా తక్షణమే స్పందించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే విజయవాడలో ప్రత్యేకంగా ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.

రాబోయే ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు, సమస్యలు లేదా సందేహాలు ఉంటే ప్రజలు, అభ్యర్థులు ఈ ప్రత్యేక నంబర్ల ద్వారా నేరుగా అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవచ్చు. దీనికోసం అధికారికంగా కంట్రోల్ రూమ్ నంబర్లు 0866 2490023, 24900... అందుబాటులో ఉంచారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా అధికారులు ఈ పటిష్టమైన ఏర్పాట్లు చేశారు.

## గుంటూరులో కల్తీ నెయ్యి తయారీ కేంద్రంపై అధికారుల దాడి.. భారీగా సరుకు స్వాధీనం!

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
గుంటూరులోని పాత గుంటూరు ప్రాంతంలో డాల్డా, వనస్పతి మరియు క్రీమ్‌ను ఉపయోగించి అక్రమంగా కల్తీ నెయ్యి తయారు చేస్తున్న ఒక కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ అధికారులు శు క్రవారం ఉదయం ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడులలో సుమారు 70 కిలోల కల్తీ నెయ్యిని అధికారులు పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు.

అంతేకాకుండా, అక్కడ నిల్వ ఉంచిన మరో 100 కిలోల వనస్పతి మరియు క్రీమ్ నిల్వలను కూడా అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ కల్తీ నెయ్యిని ప్రధానంగా నగరంలోని వివిధ బిర్యానీ పాయింట్లకు సరఫరా చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో సమాచారం వెల్లడైంది. రాష్ట్ర విజిలెన్స్ కమిటీ సభ్యుడు డాక్టర్ చదలవాడ హరిబాబు అందించిన కచ్చితమైన సమాచారం మేరకు, ఫుడ్ సేఫ్టీ అసిస్టెంట్ కంట్రోలర్ పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో ఈ తనిఖీలు ముమ్మరంగా కొనసాగాయి. ఇక్కడ స్వాధీనం



చేసుకున్న నమూనాలను నాణ్యత పరీక్షల నిమిత్తం ప్రత్యేక ప్రయోగశాలకు తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే ఇలాంటి కల్తీ కేంద్రాలపై భవిష్యత్తులోనూ కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

## భారతీయ జనతా పార్టీ ప్రతిపాదిత డీలిమిటేషన్ బిల్లులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందా?



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) మరియు మహిళారిజర్వేషన్‌బిల్లులనుపార్లమెంట్‌లోఆమోదించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. 2011 నాటి జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకుని నియోజకవర్గాలను పునర్విభజించి, వచ్చే 2029 ఎన్నికల నాటికే మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా చూడాలని కేంద్రం ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం. గతంలో పార్లమెంట్‌లో ఈ బిల్లులకు సానుకూలంగా స్పందించి మద్దతు ప్రకటించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఎలాంటి స్టాండ్ తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ అంశంపై ఆ పార్టీ నాయకుల నుండి అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.

## అనకాపల్లి జిల్లాలో గంజాయి మాఫియాపై పోలీసుల ఉక్కుపాదం.. రూ. 70 లక్షల విలువైన 140 కేజీల గంజాయి స్వాధీనం, ఇద్దరు నిందితుల అరెస్ట్!

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
అనకాపల్లి జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు మరియు గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు ముమ్మరంగా దాడులు నిర్వహించి మాఫియా ఆటకట్టించారు. తనిఖీల్లో భాగంగా సుమారు రూ. 70 లక్షల భారీ విలువ చేసే 140 కేజీల గంజాయిని పోలీసులు పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు అధికారులు వెల్లడించారు.



ఒడిశా రాష్ట్రం నుండి ఒక కంటైనర్ లారీలో రహస్యంగా రాజస్థాన్‌కు గంజాయిని తరలిస్తున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు ఈ ఆకస్మిక దాడి నిర్వహించి వాహనాన్ని, సరుకును స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పరిధిలో ఎవరైనాసరే డ్రగ్స్ మరియు గంజాయి రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే వారిపై పీడీ యాక్ట్‌తో పాటు చట్టపరంగా ఆస్తుల జప్తు వంటి అత్యంత కఠిన చర్యలు తప్పవని ఎస్పీ తుహిన్ సిన్హా ఈ సందర్భంగా తీవ్రంగా హెచ్చరించారు.

## విజయవాడ ఇంద్రకీలాద్రిపై పోటెత్తిన భక్తులు.. మూలా నక్షత్రం పర్వదినాన కనకదుర్గమ్మకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు!

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**

విజయవాడ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. నేడు అత్యంత విశిష్టమైన మూలా నక్షత్రం పర్వదినం కావడంతో,అమ్మవారినిదర్శించుకునితరించడానికి ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా దేశం నలుమూలల నుండి వేలాదిగా భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారి సన్నిధికి భక్తుల తాకిడి విపరీతంగా పెరగడంతో ఇంద్రకీలాద్రి ప్రాంతం అంతా జనసంద్రంగా మారింది. భక్తుల రద్దీ భారీగా ఉండటంతో అమ్మవారి దర్శనానికి గంటల తరబడి సమయం పడుతోంది. అయినప్పటికీ భక్తులు ఎక్కడా అసహనానికి గురికాకుండా, భక్తిభావంతో క్యూ లైన్లలో ఓపికగా వేచి ఉంటూ అమ్మవారి దివ్య దర్శనం చేసుకుంటున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో



ఉంచుకుని ప్రభుత్వ అధికారులు, ఆలయ సిబ్బందిఎప్పటికప్పుడుఏర్పాట్లనుపర్యవేక్షిస్తున్నారు . క్యూ లైన్లలో బారులు తీరిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సౌకర్యం, ఇతర మౌలిక వసతులు సక్రమంగా అందేలా తగిన చర్యలు తీసుకున్నారు.

ఈ మహా జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయసంఘటనలుజరగకుండా,శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రభుత్వం మరియు పోలీసు శాఖ అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాయి. ఎలాంటి తొక్కిసలాటలు,



ఇబ్బందులు లేకుండా సుమారు 6,000 నుండి 7,000 మందికి పైగా పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఘాట్ రోడ్లు, క్యూ లైన్లు, అమ్మవారి ఆలయ ప్రాంగణంలో పోలీసులు నిరంతరం భద్రతను పర్యవేక్షిస్తూ వృద్ధులు,మహిళలు,పిల్లలకుప్రత్యేకసహాయంఅంది స్తున్నారు. ప్రభుత్వసమర్థవంతమైన పర్యవేక్షణ, పోలీసుల భారీ బందోబస్తు మరియు స్వచ్ఛంద సేవాసంస్థలసహకారంతోభక్తులుప్రశాంతంగా, సురక్షితంగా అమ్మవారినిదర్శించుకుంటున్నారు.

## చేర్యాకర్ లో ఘనంగా దుర్గా భవాని నవరాత్రి ఉత్సవాలు

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
చేర్యాకర్ గ్రామంలో దుర్గా భవాని నవరాత్రి ఉత్సవాలుభక్తిశ్రద్ధలతోవైభవంగాప్రారంభమయ్యా యి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు

. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల BRS పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ పుట్టరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, జిల్లా నాయకులు నాగులు నాయక్, సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు, ఉప సర్పంచ్ కొండలు, మాజీ ఎంపీటీసీలు రాములు, లింగం, మాజీ సర్పంచ్



అంజి నాయక్, మాజీ ఉప సర్పంచులు నిరంజన్, నర్సింహా, శ్రీరాములు, వార్డు సభ్యులు సునీత, ఆనంద్, అశోక్, లాలయ్య, జంగయ్య, మాజీ వార్డు సభ్యులు మీసాల రాజు, సందీప్, శ్రీనివాస్ రెడ్డి,నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, సుభాష్, పోలె అశోక్, ప్రభాకర్, అంజి మాస్టర్, జహంగీర్, జంగయ్య, నర్సింహా, సతీష్, అనంతరములు, శ్రీను, బుచ్చిబాబు, రవి, కృష్ణ, శ్యాం, మణి, భరత్, శశిధర్, రామచంద్రయ్య, గాండ్ల జంగయ్య, రామరాజు, పరశురాములు, శ్రీకాంత్ రెడ్డి, వంగూర్ లక్ష్మయ్య, వంశీ, శివశంకర్, అభి, శివ, గణేష్, సోను, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువకులు, హనుమాన్ యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

## ప్రభుత్వ వైద్యకళాశాలలో ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాలు




**మహబూబాబాద్ జిల్లా**
**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
ప్రభుత్వ వైద్య కళాశాల, మహబూబాబాద్ నందు వివిధ బోధనా సిబ్బంది పోస్టులను కాంట్రాక్ట్ / వేతనం ప్రాతిపదికన భర్తీ చేయడానికి వాక్-ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు నేరుగా హాజరుకావచ్చునని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అశోక్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ 06 పోస్టులకు గాను ఒక్కో పోస్టుకు1,90,000 రూపాయల వేతనం ఇవ్వబడునని అదేవిధంగా అసోసియేట్ ప్రొఫెసర్ 10 పోస్టులకు గాను ఒక్కో పోస్టుకు1,50,000, అసిస్టెంట్ ప్రొఫెసర్ 25 పోస్టులకు గాను ఒక్కో పోస్టుకు 25,000 ట్యూటర్ 22 పోస్టులకు గాను ఒక్కో పోస్టుకు 55,000, CAS స్పెషలిస్ట్ (అనస్థీషియా) ICU ఒక పోస్టుకు 1,00,000, CAS స్పెషలిస్ట్ (జనరల్‌మెడిసిన్)02పోస్టులకు గాను1,00,000, CAS స్పెషలిస్ట్ (పల్మనరీ మెడిసిన్) 02 పోస్టులకు గాను 1,00,000, CAS స్పెషలిస్ట్ 01ఒకపోస్టుకు1,00,000 గా నిర్ణయించనైనదని, ఇంటర్వ్యూ తేది: 28-10-2026 ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ప్రభుత్వ వైద్య కళాశాల, మహబూబాబాద్ తేది: 01-07-2026 నాటికి 69 సంవత్సరాల లోపు ఉండాలని అన్నారు.

విద్యార్హత సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం మరియు ఇతర సంబంధిత సర్టిఫికెట్ల ఒరిజినల్స్ తో పాటు జిరాక్స్ ప్రతులు వెంట తీసుకురావాలని, అర్హతలు మరియు పూర్తి వివరాలకు కళాశాల అధికారిక వెబ్‌సైట్ http://gmcmahabubabad.org/ లోని నోటిఫికేషన్‌ను పరిశీలించవచ్చునని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందేలా చర్యలు ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచాలి

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**

భైంసా. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్న నమ్మకం కలిగేలా అధికారులు, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాఆదేశించారు. శుక్రవారంభైంసా పట్టణంలోని ప్రభుత్వప్రాంతీయఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది వివరాలతో పాటు ప్రతిరోజూ నమోదయ్యే ఓపీ, ఇన్‌పేషెంట్ విభాగంలో చికిత్స పొందుతున్న రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది నిర్ణీత సమయానికి విధులకు హాజరై రోగులకు నిరంతరాయంగా సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రినిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించిన కలెక్టర్, అన్ని వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని ఆదేశించారు. డయాలసిస్ కేంద్రం, నవజాత శిశువుల విభాగం, రక్త పరీక్షల గది, మందుల గదితో పాటు ఇతర విభాగాలను



పరిశీలించారు. ఆయా విభాగాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు అవసరమైన రోగ నిర్ధారణ పరీక్షలను సకాలంలో నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వైద్య సేవలు, మందులు, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో పటిష్టమైన అగ్నిప్రమాద నివారణ వ్యవస్థ అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అగ్నిమాపక పరికరాలను పరిశీలించి, వాటి పనితీరు, గడువు తేదీలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆసుపత్రిలో 24 గంటలూ సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ తనిఖీలో డీసీహెచ్‌ఎస్ కాశీనాథ్, తహసీల్దార్ శశిభూషణ్, మున్సిపల్ కమిషనర్ సంతోష్, ఇతర అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో నూతన బార్ అండ్ రెస్టారెంట్ కేటాయింపు ప్రక్రియ పూర్తి :జిల్లా అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో నూతన బార్ అండ్ రెస్టారెంట్ కేటాయింపునకు లక్కీ డ్రా ప్రక్రియ పూర్తయిందని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తెలిపారు. శుక్రవారం మహబూబాబాద్‌జిల్లాసమీకృతజిల్లా కార్యాలయాల సముదాయంలోజిల్లాఅదనపుకలెక్టర్ పర్యవేక్షణలో లక్కీ డ్రా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 41 బార్ల ఏర్పాటుకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయగా, అందులో కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఒక బార్‌కు



అవకాశం కల్పించారు. దీనికి సంబంధించి సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 12 వరకు దరఖాస్తులు స్వీకరించగా, మొత్తం 331 దరఖాస్తులు అందాయి. వీటికి నిర్వహించిన లక్కీ డ్రాలో కొలగాని ప్రమీల భర్త రాములు టోకెన్ నెంబర్.305 నకు బార్ అండ్ రెస్టారెంట్ కేటాయింపునకు ఎంపికయ్యారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్‌లోకి చేరిన జనసేన నాయకుడు గరికపాటి చంద్ర.. శ్రీకాళహస్తిలో జనసేనకు భారీ షాక్!

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:

ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే స్థానిక ఎన్నికల వేళ శ్రీకాళహస్తి ప్రాంతంలో జనసేన పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జనసేన పార్టీ కీలక నాయకుడు, కాపునాడు అధ్యక్షుడు అయిన గరికపాటి చంద్ర ఆ పార్టీని వీడి అధికారికంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి స్వయంగా గరికపాటి చంద్రకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



ఎన్నికల వేళ చోటు చేసుకున్న ఈ పరిణామం స్థానిక రాజకీయ వర్గాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## హెడ్ లైన్: శ్రీశైలం జలశయంలో క్రమంగా వెలుగు చూస్తున్న చారిత్రక సప్త నదుల సంగమేశ్వర ఆలయం.. ఈసారి దసరా పర్వదినాన ప్రత్యేక పూజలు అందుకోనున్న శివలింగం!



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:

శ్రీశైలం రిజర్వాయర్‌లో కృష్ణా నది నీటి మట్టం గణనీయంగా తగ్గుముఖం పట్టడంతో, ప్రసిద్ధ పురాతన సప్త నదుల సంగమేశ్వర ఆలయం బయటపడుతోంది. ప్రస్తుత సంవత్సరంలో ఎల్ నినో ప్రభావం కారణంగా తగినంతగా వర్షాలు కురవకపోవడం వల్ల ఈ మార్పు చోటుచేసుకుంది.

సాధారణంగా ప్రతి ఏటా ఉగాది పర్వదినం నాటికి తొలి పూజలు స్వీకరించే సంగమేశ్వరుడు, ఈసారి మాత్రం భిన్నంగా దసరా నాటికే తొలి పూజలు అందుకోనున్నారు. ఈ పవిత్ర సంగమేశ్వర క్షేత్రంలోని విశిష్టమైన వేపదారు శివలింగం ఈసారి దసరా పర్వదినం నాటికే భక్తుల పూజలు అందుకోనుండటం చాలా విశేషమైన విషయంగా మారింది. జలాశయంలో నీరు తగ్గడం ద్వారా వెలుగులోకి వస్తున్న ఈ చారిత్రక ఆలయాన్ని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున ఆసక్తి కనబరుస్తున్నారు.

## కీసర ప్రధాన రహదారిలో హోటల్ నిర్మాణం...సమగ్ర తనిఖీలు చేపట్టాలని స్థానికుల డిమాండ్





ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:

:టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారు

సర్వే నంబర్లు 202,208లో కొనసాగుతున్న హోటల్ నిర్మాణానికి సంబందించిన అనుమతులపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఆమోధిత ప్రణాళిక ప్రకారమే పనులు కొనసాగుతున్నాయ్యా? టౌన్ ప్లానింగ్ అధికారులు తనిఖీలు చేపట్టారా? నిబంధనలకు విరుద్దంగా నిర్మాణాలు జరుగుతున్నట్లు నిర్దారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారుకీసర –ఈసీఐఎల్ ప్రధాన రహదారి పై కొనసాగుతున్న హోటల్ నిర్మాణం పై మున్సిపల్, టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, అగ్నిమాపక శాఖల అధికారులు సమన్వయ తనిఖీలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఆమోధిత ప్రణాళికలు, ప్రభుత్వ రుసుముల,చెల్లింపులు, భద్రతా ప్రమాణాలపై సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నిర్మాణ వ్యవహారంలో అధికారులకు కంప్లైంట్ ఇచ్చినకూడ చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూన్నారు.

## ఆకాశంలో ఆశ్చర్యకరమైన అద్భుతం.. మేఘాల మధ్య అమ్మవారి దివ్య రూపాన్ని చూసి నివ్వెరపోయిన భక్తులు!

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:

ఆకాశంలో అత్యంత అరుదైన మరియు అద్భుతమైన దృశ్యం కనువిందు చేసింది. ఆకాశంలో మేఘాల చాటున స్పష్టంగా అమ్మవారి రూపం దర్శనమివ్వడంతో స్థానికులు మరియు భక్తులు తీవ్ర ఆశ్చర్యానికి, విస్మయానికి గురయ్యారు. ఆకాశంలో ఈ దివ్య దృశ్యాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన వారంతా ఒక్కసారిగా షాకై, పరవశించిపోయారు.

ప్రస్తుతం ఈ అద్భుత దృశ్యానికి సంబంధించిన వీడియోలు మరియు ఫోటోలు సామాజిక మాధ్యమాలలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. పవిత్రమైన శరన్నవరాత్రుల వేళ ఆకాశంలో ఈ విధంగా అమ్మవారి రూపం కనిపించడం ఒక



గొప్ప దైవిక సంకేతంగా భావిస్తూ భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో తిలకించి ప్రార్థిస్తున్నారు.

## హెడ్ లైన్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల భద్రతపై హైకోర్టు కీలక ఆదేశాలు.. ఎన్నికల్లో రక్షణ కల్పించాలని స్పష్టీకరణ!




ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:

ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో పుంగనూరు, రాయచోటి తదితర ప్రాంతాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు దాడి చేసినట్లు కొన్ని సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో తమ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు తగిన రక్షణ మరియు భద్రత కల్పించాలని కోరుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యున్నత న్యాయస్థానమైన హైకోర్టును ఆశ్రయించింది.

ఈ పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ చేపట్టిన హైకోర్టు, స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరికీ పూర్తి స్థాయిలో భద్రత కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల సమయంలో ఎలాంటి హింసాత్మక సంఘటనలకు తావులేకుండా పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయాలని న్యాయస్థానం స్పష్టం చేసింది.

## పుంగనూరు ఘటనపై తీవ్ర విమర్శలు – వైయస్సార్సీపీ ఎంపీ మిథున్ రెడ్డి ప్రెస్ మీట్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:



ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన పుంగనూరు ఘటనపై వైయస్సార్సీపీ ఎంపీ మిథున్ రెడ్డి శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి ప్రజాదరణ లేక, గెలిచే శక్తి లేకనే ఇలాంటి దాడులకు తెగబడుతోందని తీవ్రంగా ఆరోపించారు. స్థానికంగా పట్టులేకపోవడంతో బయటి వ్యక్తులను అక్రమంగా రప్పించి దాడులు చేయించారని ఆయన మండిపడ్డారు. పుంగనూరు గడ్డపై ఎప్పటికీ టీడీపీకి గెలిచే సత్తా లేదని స్పష్టం చేసిన ఆయన, ఈ దాడులకు ముందుగానే ప్రణాళికాబద్ధంగా సీసీ కెమెరాలను తొలగించారని విమర్శించారు.

## భక్త జన సంద్రమైన బాసర క్షేత్రం.. భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:

గోదావరి ఘాట్లు, అక్షరాభ్యాస మండపాలు, క్యూలైన్లు, ట్రాఫిక్‌పై ప్రత్యేక నిఘా

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో మూల నక్షత్రం సందర్భంగా నిర్వహిస్తున్న మహా అక్షరాభ్యాస కార్యక్రమానికి భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో నిర్మల్ జిల్లా పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. ఆలయ పునర్నిర్మాణ పనుల కారణంగా ఈసారి ఉత్సవాలు బాలాలయంలో నిర్వహిస్తున్నారు.జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం అదనపు ఎస్పీ



ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్ , నిర్మల్ డీఎస్పీ పి. శ్రీనివాస్‌లతో కలిసి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. సుమారు 200 మంది పోలీసు సిబ్బందితో నిర్వహిస్తున్న బందోబస్తును సమీక్షించి, భక్తుల రద్దీకి అనుగుణంగాఅప్రమత్తంగావిధులునిర్వర్తించాలని సూచించారు.

గోదావరి ఘాట్లు, అక్షరాభ్యాస మండపాలు, క్యూలైన్లు, ట్రాఫిక్, పార్కింగ్ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్న ప్రాంతాల్లోకి భక్తులు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నారులు, మహిళలు, వృద్ధుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ, వారికి సహకరించి ప్రశాంతంగా అమ్మవారినిదర్శించుకోవాలని, తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించుకోవాలని నిర్మల్ జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

నిర్మల్ పోలీస్... మీ పోలీస్...

## త్రిపురాంతకం ఎంపీపీ పదవి రేసులో డాక్టర్ శ్రీనివాసరావు సతీమణి కొండముది మాధవి ఆశాభావం వ్యక్తం చేస్తున్న ఎస్సీ ఇరు వర్గాల ప్రజలు



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:

ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో త్రిపురాంతకం మండల పరిషత్ అధ్యక్షురాలు (ఎంపీపీ)పదవినిడాక్టర్ శ్రీనివాసరావు సతీమణి, డాక్టర్ కొండముది మాధవి కి కేటాయించాలనే డిమాండ్ స్థానికంగా జోరుగా వినిపిస్తోంది.ఈ నిర్ణయం కనుక వెలువడితే,మండలంలోని ఎస్సీ వర్గాలన్నింటిలోనూ సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతాయనిరాజకీయవిశ్లేషకులుభావిస్తున్నారు.సేవాదృక్పథం,సుపరిచిత వ్యక్తిత్వం మెండుగా ఉన్న డాక్టర్ శ్రీనివాసరావు దంపతులు గత దీర్ఘకాలంగా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల ద్వారా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు.ఆయనకున్న విస్తృత పరిచయాలు, అందరితోనూ కలివిడిగా ఉండే మంచి మనస్తత్వం ఈ పదవికి మరింత వన్నె తెస్తాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఎస్సీ వర్గాల్లోని రెండుప్రధానవర్గాలమధ్యసత్సంబంధాలు బలపడటానికి,అందరి కలుపుకుని పోయే నాయకత్వానికి ఈ నియామకం వేదికవుతుందని స్థానికులుభావిస్తున్నారు.రాజకీయ సమీకరణాల్లో భాగంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలో త్రిపురాంతకం మండలంలోనే మొదటి విజయం డాక్టర్ శ్రీనివాసరావు సతీమణిదే అవుతుందని, ఇది పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని మండల ప్రజలు ఎంతో ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మండల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న డాక్టర్ శ్రీనివాసరావు కుటుంబానికి తగిన గుర్తింపు లభిస్తే, త్రిపురాంతకం మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందని ప్రజలు, పార్టీ కార్యకర్తలు బలంగా విశ్వసిస్తున్నారు.

## గ్రామం ఇంటికన్నే – కేసముద్రం మండలం

### మాజీ ఎంపీటీసీ రాజులపాటి లచ్చమ్మ కు నివాళి – కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:

కేసముద్రం మండలం లోని ఇంటికన్నే గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ, సీనియర్ నాయకురాలు రాజులపాటి లచ్చమ్మ మృతి చెందిన విషయం స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు రాజులపాటి మల్లయ్య,వార్డ్ సభ్యులు బొల్లం రమేష్ ద్వారా విషయం తెలుసుకున్న కేసముద్రం మండలపార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మిగౌడ్ ఇంటికన్నే గ్రామానికి వెళ్లి రాజులపాటి లచ్చమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించి ఆమె పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని, ఇలాంటి క్లిష్ట పరిస్థితి లో వారి కుటుంబం మెనోధైర్యాన్ని కోల్పోకుండా ఉండేలా భగవంతుడుతోడుగాఉండాలనికోరారు..రాజుల పాటి లచ్చక్క, వారి కుటుంబం దశబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కుటుంబం అనీ, వారికుటుంబానికి మండల, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు..లచ్చమ్మ మృతిపట్ల పట్ల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు సంతాపం తెలియజేసి నివాళి అర్పించారు..ఆమె భౌతికకాయంపై కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువతో దహన సంస్కారాలు చెయ్యాలని కోరారు.. లచ్చమ్మ భర్త రాజులపాటి కట్టయ్య కాగా, కుమారులు రాజులపాటి అశోక్, వెంకన్న, దేవేందర్ ఉన్నారు.

ఈ కార్యక్రమంలో లచ్చక్క కుటుంబ సభ్యులు అల్లం వెంకన్న,ఇంటికన్నె గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజులపాటి మల్లయ్య, మిట్ట గడుపుల యాకయ్య, ఎండీ నిజాముద్దీన్, బోళ్ల రమేష్ యాదవ్, గాదే శీను, మల్లెల లక్ష్మీనారాయణ, రాజులపాటి ఉప్పలయ్య, బోళ్ల హరీష్, వర్ధిల్లి రంజిత్ గౌడ్, కొల్లూరి వెంకన్న, బెజ్జం శివ,



చంద్రు తండా సర్పంచ్ బానోత్ శీను నాయక్, నల్లమాస ఉప్పలయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రంప ఎర్రంపాలెంలో ఘనంగా సరస్వతీ దేవి అవతారంలో దుర్గమ్మకు ప్రత్యేక పూజలు విద్యార్థుల సందడితో కళకళలాడిన గంగాభవాని నగర్ అమ్మవారి ఆలయం

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:

గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలోని గంగాభవాని నగర్‌లో కొలువై ఉన్న శ్రీదేవి అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలుభక్తిశ్రద్ధలతోఘనంగానిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు అమ్మవారు సరస్వతీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు.ముఖ్యంగా విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యాబుద్ధులు, జ్ఞానం, విజయంప్రసాదించాలనిఅమ్మవారినిప్రార్థించారు. అనంతరంఅమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించి భక్తులు తమ ఇళ్లకు వెళ్లారు. విద్యార్థుల రాకతో



ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాకర విష్ణు దర్శిపూడి సత్యనారాయణ 200 మంది విద్యార్థులకు పూజల నిమిత్తం అవసరమైన పెన్నులు, పుస్తకాలను అందజేసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, సరస్వతీ దేవి ఆశీస్సులు అందరికీ లభించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.దేవీ నవరాత్రుల సందర్భంగా ఆలయంలో ప్రతిరోజూ అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండటంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందుతున్నారు.

## గుంటూరులో 'ది ఇండియన్ గరాజ్' మెన్స్ వేర్ స్టోర్ ప్రారంభం

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:

లక్ష్మీపురం మెయిన్ రోడ్డులో 'ది ఇండియన్ గరాజ్' మెన్స్ వేర్ వస్త్ర దుకాణం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. గుంటూరులో తొలిసారిగా ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌లో యువతను ఆకట్టుకునే లేటెస్ట్ మోడల్స్, ట్రెండీ డిజైన్స్‌తో పాటు అన్ని రకాల పురుషుల వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా సంస్థ ఏరియా మేనేజర్ శశిధర్ మాట్లాడుతూ.. యువత అభిరుచులకు అనుగుణంగా బ్రాండెడ్ వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. స్టోర్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నామని తెలిపారు.3,500 రూపాయల కొనుగోలుపై 7,000 రూపాయల విలువైన వస్త్రాలు, 4,200 రూపాయల కొనుగోలుపై



10,000 రూపాయల విలువైన వస్త్రాలు, 5,000 రూపాయల కొనుగోలుపై 13,000 రూపాయల విలువైన వస్త్రాలు పొందే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా, 5,000 రూపాయలకు పైగా కొనుగోలు చేసిన వారికి లక్కీ కూపన్ అందజేస్తామని, ఈ నెల 18న నిర్వహించే బంపర్ లక్కీ డ్రాలో బైక్ గెలుచుకునే అవకాశం ఉంటుందని వివరించారు.స్టోర్ మేనేజర్ విద్యాసాగర్ మాట్లాడుతూ.. పండుగ సందర్భంగా బ్రాండెడ్ వస్త్రాలపై 50 శాతానికి పైగా ఆఫర్లు అందిస్తున్నామని తెలిపారు. గుంటూరు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్టోర్‌ను సందర్శించాలని కోరారు.

## ఎండిపోతున్న పంటలకు ప్రాణం పోసిన వర్షం!
## బయ్యారంలో అకస్మాత్తుగా భారీ వర్షం..




ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:

బయ్యారం మండలంలో అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షం రైతులకు ఊరటనిచ్చింది. గత కొంతకాలంగా వర్షాలు లేక, ఎండ తీవ్రతతో పంటలు ఎండిపోతున్న తరుణంలో కురిసిన వర్షం అన్నదాతల్లో కొత్త ఆశలు నింపింది.
ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, వ్యవసాయ బావులు, బోర్లలో నీటి లభ్యత తగ్గిపోవడం, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఎదురవడంతో రైతులు పంటలను కాపాడుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కురిసిన వర్షం పంటలకు ఎంతో మేలు చేస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.
ఇన్నాళ్లకు వరుణదేవుడు కరుణించడంతో పంటలకు అవసరమైన తేమ అందుతుందని, సాగునీటి కష్టాలు కొంతమేర తగ్గుతాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే పంటలు పూర్తిస్థాయిలో కోలుకోవాలంటే రానున్న రోజుల్లోనూ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవాల్సిన అవసరం ఉందని రైతులు అభిప్రాయపడుతున్నారు.
వర్షాభావ పరిస్థితులతో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, పంటలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంతోపాటు సాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.
ఎండిపోతున్న పంటలకు వర్షం ఊరటనివ్వడంతో బయ్యారం ప్రాంత రైతాంగంలో ఆనందం వ్యక్తమవుతోంది.

## తెలంగాణ రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఏంపికైన కల్వకుర్తి విద్యార్థులు...

- విద్యార్థులు అన్ని రంగలో అవకాశాలు కలిపించాలి...
- కల్వకుర్తి మాస్టర్ వెంకటేష్...

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:



కల్వకుర్తి పట్టణని కి చెందిన నలుగురు విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు మరియు వారి విభాగాల వివరాలు కె. నిరూప్ కుమార్ అండర్-17 విభాగం 66 కేజీలు మొదటి స్థానం, డి.శివ గణేష్ అండర్-17 విభాగం 62 కేజీలు మొదటి స్థానం, డి.హరిచరణ్ అండర్-14 విభాగం 55 కేజీలు అనంతరం మాస్టర్ వెంకటేష్ మాట్లాడుతు గురువారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన కరాటే సెలక్షన్స్ కు విచ్చేసిన మక్తల్ నియోజకవర్గం నారాయణపేట జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి ఎంపికలు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకటి శ్రీహరి కి రాష్ట్రస్థాయి ఘనంగా స్వాగతం అనంతరం క్రీడా శాఖ మంత్రి చేతుల మీదగా బహుమతులు అందుకున్న ఉమ్మడి జిల్లా విద్యార్థులు. అనంతరం విద్యార్థులను అభినందించినమంత్రివాకిటిశ్రీహరితెలిపారు.
అనంతరం మాస్టర్ వెంకటేష్ మాట్లాడుతూ ఈ నెల 29 న జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు అందరు హాజరై విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమం లో పాల్గొన్న మాస్టర్స్ కరాటే మాస్టర్ వెంకటేష్, కె ఎఫ్ సి ఫౌండర్ జి గణేష్,మరియు తెలంగాణ జనరల్ సెక్రెటరీ ఎండీ తాజాదిన్, వివిధ మండలాల మాస్టర్లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ పట్టణ జై భవాని సేవ సమితి మహా మేర సంఘంలో ఘనంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం జై భవాని సేవా సమితి మహామేర సంఘంలో అంగరంగ వైభవంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు జరిగాయి భక్తులుమాతాలుతండోపతండాలుగా తరలివచ్చి తమ కోరికలు తీర్చమని వెల్లబుచుకున్నారు
ఈరోజు నాలుగో రోజు దుర్గాదేవి చండీ దేవి అవతార అలంకరణ చాలా కనుల విందుగా అందంగా చక్కగా చూడముచ్చటగా కనులవిందుగా భక్తులకు దర్శనము కల్పించినారు
దుర్గాదేవి యొక్క అత్యుత్తమ శక్తివంతంగా జరిగింది త్రిశక్తుల యొక్క కలయికతో ఈమె మహాలక్ష్మి మహాసరస్వతి మహాకాళిస్వరూపిని విశ్వశక్తిజ్ఞానశక్తి క్రియశక్తి కలయికతో పూజిస్తున్నారు
ఈరోజు ఇక్కడికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదము దువాక వాణి రవీన్ కార్యక్రమం నిర్వహించారు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భవాని దీక్ష స్వాములు అందరూ పాల్గొన్నారని ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ ప్రొటెక్షన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆదేపు రాజమౌళి తెలిపారు

## జగిత్యాల గురుకుల పాఠశాలలో వసతులపై విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి.ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:



జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల పరిధిలోని గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అందుతున్న వసతులు, హాస్టళ్లలో నెలకొన్న సమస్యలపై జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా నియోజకవర్గంలోని గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, హాస్టళ్లలో ఉన్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు పునఃప్రారంభం అయ్యే సమయానికి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన వసతులను కల్పించేందుకు అధికారులు, సిబ్బంది చొరవ చూపాలని ఎమ్మెల్యే సూచించారు.
విద్యార్థులకు మంజూరైన పుస్తకాలు,యూనిఫామ్ తో పాటు ఇతర అవసరమైన సామాగ్రి విషయాలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందించడమేప్రభుత్వలక్ష్యమని,గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండాఅధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సూచించారు.ఈ సమావేశంలో బీసీ, ఎస్సీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి కె.వై. ప్రసాద్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నరేశ్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీగురుకులపాఠశాలలు,కళాశాలలప్రధానోపాధ్యాయులు, ప్రినల

## జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం, ప్రజల సంక్షేమానికి మా ప్రభుత్వం పెద్దపీట...

-అర్బన్ హౌసింగ్ కాలనీలో రూ.2.77 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన
- అర్బన్ హౌసింగ్ కాలని ప్రజలు ,విద్యార్థుల రవాణా సౌకర్యార్థం ఆర్ టి సి బస్సు ను ప్రారంభించారు-సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:

జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో రూ.2.77 కోట్ల నిధులతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ
రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలనే ఉద్దేశంతో రూ.2.77 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు
ఈ సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడం ద్వారా కాలనీలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.
ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించేందుకు కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రజల్లో ఇప్పటివరకు గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందని వారు సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకొని పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
అదేవిధంగా కాలనీలోని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని వర్గాల వారికి ప్రార్థనా స్థలాలు ఏర్పాటు చేసే అంశంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. హిందూ సోదరులకు దేవాలయం, ముస్లింలకు మసీదు, క్రైస్తవులకు చర్చి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు
కాలనీలో సెల్‌ఫోన్ సిగ్నల్ సమస్య ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ సమస్య పరిష్కారానికి మొబైల్ టవర్ ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
కాలనీలో నివసించే ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో బస్సు సర్వీసును ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ తదితర మౌలిక సదుపాయాలతో పాటు ప్రజలకు అవసరమైన ఇతర సౌకర్యాలను కూడా దశలవారీగా కల్పిస్తామని చెప్పారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటూ, ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు
అలాగే జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ
అర్బన్ హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కాలనీలో విద్యుత్ సరఫరా మెరుగుపరిచేందుకు రూ.2.77 కోట్లతో సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రజల రవాణా సౌకర్యార్థం బస్సు సర్వీసును ప్రారంభించడం ద్వారా కాలనీ వాసులకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. కాలనీలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతూ కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ
జిల్లాలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో రూ.2.77 కోట్లతో నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలనీలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా గృహజ్యోతి పథకం కింద అర్హత ఉన్నప్పటికీ ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందని కుటుంబాలు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలకు విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ వంటి సదుపాయాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటూ, కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు
ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగినందయ్య,మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్,జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్,మాజీ మున్సిపల్ ఛైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్, టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ కౌన్సిలర్ లు,విద్యుత్ శాఖ అధికారులు, హౌసింగ్అధికారులు, తహసీల్దార్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆమడగూరులోస్థానిక ఎన్నికలలో సత్తా చాటుదాం




- ఆమడగూరు మండలం నుంచే విజయ యాత్రకు నాంది పలుకుదాం
- వైసీపీ కార్యకర్తల జోలికొస్తే ... ఖబర్దార్... రెడ్ బుక్కు రాజ్యాంగం కుదరదు
- 193 చెరువుల పై పల్లెకు అవగాహన ఉందా.. రాత్రిపూట టెంకాయలు కొట్టే సంస్కృతి పల్లవి కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పిలుపు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:

ఆమడగూరు,న్యూస్, స్థానిక ఎన్నికల లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని వందకు వందశాతం విజయ దంక మోగించాలని పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి కళ్యాణ మండపంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. తొలిత మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో ప్రతి కార్యకర్త విజయమే లక్ష్యంగా పనిచేసే మండలంలోని అన్ని ఎంపీటీ స్థానాలను గెలుపొందాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఆమడగురు మండలం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయ యాత్రకు నాంది పలకాలన్నారు. ఎన్నికల సందర్భంగా అది అధికార పార్టీ ఒత్తిళ్లకు తలోగ్గి పోలీసుల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులు నిష్పత్తిపాతంగా వ్యవహరించాలని ఆయన పోలీసులకు హితవు పలికారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు జోలికి వస్తే ఖబర్దార్ అంటూ ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. రెడ్ బుక్కు రాజ్యాంగం పుట్టపర్తి నియోజకవర్గం లో అమలు చేస్తే మీ ఆటలు చెల్లవని ఆయన తమదైన సైలిలో ప్రభుత్వంపై గురుకుపడ్డారు. ఇకపోతే నిత్యం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డిలు పుట్టపర్తి నియోజకవర్గం లోని 193 చెరువులు గురించి మాట్లాడుతున్నామని గొప్పలు చెప్తున్నారు తప్ప చేసిందేమీ లేదన్నారు. పల్లెకు 193 చెరువులపై అవగాహన లేదని ఆయన విమర్శించారు. పల్లెకు తెలిసింది ఏందంటే రాత్రిపూట దొంగ చాటుగా టెంకాయలు కొట్టి నేనే చేశాను గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసిందేమీ లేదని ఆయన మండిపడ్డారు. పల్లె తన జీవితంలో ఏనాడైనా శాశ్వత పనులు చేశారా నిన్న తీశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేశామని ఆ పథకాలే మనకు శ్రీరామరక్ష అన్నారు. ఎన్నికల సందర్భంగా జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు తీసుకెళ్లి ప్రచారం నిర్వహించాలని ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా ఐడి కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయప్ప, నాయకులు దేశాయి నాగేంద్రకుమార్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, పొట్ట ఉమాదేవి, భారతి రెడ్డి, మధుసూదన్ రాజు, హరినాథ్ రెడ్డి, ఎస్పాల్, సుధాకర్ రాజు, దొడ్డప్ప, నవీన్,, మణికంఠ, సురేందర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, రంగారెడ్డి, శ్రీధర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, శిభక్తుల్లా, తబ్రేజ్, నాగరాజు, లచ్చి, సేవే నాయక్, విష్ణు, జనార్దన్ రెడ్డి, ఆదినారాయణ, అమర, సూర్యనారాయణ రెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గంగాద్రి, ఆదినారాయణ రెడ్డి, ప్రతాప్, రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతపూరి తండ గ్రామ పంచాయతీలో ఘనంగా 'జల మహోత్సవ' వేడుకలు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జలజీవన్ మిషన్ – హర్ ఘర్ జల్' కార్యక్రమంలో భాగంగా ప్రశాంతపూరి తండ గ్రామ పంచాయతీలో 'జల మహోత్సవ' వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ కేతావత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు గ్రామ ప్రజలు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా గ్రామంలోని ప్రతీ ఇంటికీ నల్లా ద్వారా నీరు అందుతుండటం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ శేఖర్ పంచాయతీ కార్యదర్శి పద్మ, కేతావత్ మెగ్యా, ఇస్లావత్ భాస్కర్, ఇస్లావత్ గోవింద్, కేతావత్ శ్రీకాంత్, కేతావత్ నాయుడు, ఇస్లావత్ బీమా తోపాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మనపల్లి లో కరెంట్ షాక్ గురై వ్యక్తి మృతి



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**

అచ్చంపేట మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన చౌట బాలయ్య అనే వ్యక్తి పంచాయతీలో కార్మికులుగా పనిచేస్తూ వీధి నిర్వహణలో రోడ్లను శుభ్రం చేస్తుండగా పక్కనే ఉన్న చెట్టుపై నుంచి అకస్మాత్తుగా కోతి కరెంటు తీగలపై దూకడంతో తీగలు తెగిపడి బాలయ్య మీద పడడంతో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే చనిపోయాడు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి బాలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# దేవరగట్టు బన్నీ ఉత్సవాలను సంప్రదాయాలను గౌరవిస్తూ శాంతియుతంగా నిర్వహించాలి తహసిల్దార్ శోభా సువర్ణమ్మ.

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**



దేవరగట్టు బన్నీ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో, పరస్పర గౌరవంతో జరుపుకోవాలని ఆలూరు తహసీల్దార్ శోభా సువర్ణమ్మ, ఎస్సై మన్మధ విజయ్ ముద్దనగెర, కరడిగుడ్డం గ్రామాల ప్రజలకు సూచించాలి. పండుగ సంప్రదాయాలను కాపాడుకుంటూనే ప్రతి ఒక్కరి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి వివాదాలు, ఘర్షణలకు తావివ్వకుండా సంయమనం పాటించాలని అవగాహన కల్పించాలి.

గ్రామ పెద్దలు, యువత, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవకులు సమన్వయంతో పనిచేస్తూ ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు సహకరించాలని కోరారు . అల్లరి మూకలు సృష్టించే వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు .

సంప్రదాయాల పరిరక్షణతో పాటు ప్రజల భద్రత, పరస్పర గౌరవం, సోదరభావమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి దేవరగట్టు బన్నీ ఉత్సవాలను శాంతియుతంగా విజయవంతం చేయాలని ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు బసవన్న గౌడ్, డిప్యూటీ ఎంపీడీవో, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఏఐసీసీ రాష్ట్ర, జిల్లా నాయకులులి





**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**

నందికొట్కూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తేనే నాగరాజు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ మెంబెర్, మాజీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, కర్నూలు జిల్లా ఇంచార్జి జంగిటి.లక్ష్మి నర్సింహా యాదవ్, నంద్యాల జిల్లా ఇంచార్జి కోపు పౌల్ విజయ్ కుమార్, నంద్యాల జిల్లా డీసీసీ మద్దిలేటి స్వామి లు పాల్గొని, అందరూ కలసి రిబ్బన్ కటింగ్ చేసి, పార్టీ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం నందికొట్కూరు పట్టణంలోని, టీడీపీ నాయకులు, షేక్.సమీర్, సిదేశ్వరం షేక్.షఫీయా, షేక్.వారిష్, కబీర్, అత్తావుర్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

పాములపాడు మండల అధ్యక్షులు సయ్యద్.షేక్షాఅలీ (తేనే నాగరాజు) ల ఆధ్వర్యంలో మండలంలోని, ఇస్కాల గ్రామం నుండి షేక్.ముర్తుజా, యూసుఫ్, మరియు సుమారు ఇరవై మందికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు.

మొదటి జాబితాలో భాగంగా ఇంచార్జి తేనే నాగరాజు కాంగ్రెస్ పార్టీ నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా షేక్.షఫీయా ను ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నందికొట్వి నియోజకవర్గ ఇన్చార్జ్ తేనే నాగరాజు మాట్లాడుతూ టీడీపీ, వైసీపీ చెత్త డంపింగ్ యార్డ్ గురించి నువ్వు లోకల్, నువ్వు నాన్ లోకల్ అని ఒకరిమీద, ఒకరు విమర్శలు చేసుకోడం తప్ప, ప్రజల సమస్య గురించి ఆలోచన లేదని అన్నారు. ఊరు మధ్యలో డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలు రోగాలు వస్తాయని, నందికొట్కూరు రోడ్డు విస్తరణ అయింది కాబట్టి ప్రజకు ఇబ్బంది లేకుండా మార్చాలన్నారు.

అనంతరం ఏఐసీసీ మెంబర్ జె.లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు దేశం అన్ని రంగాలలో అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కులం పేరుతో, మతం పేరుతో రాజకీయం చేయలేదని అన్నారు,

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా ఇంచార్జి గండం పౌల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రధానిగా జవహర్లాల్ నెహ్రూ క్యాబినెట్లో ఎస్సీ కులానికి చెందిన భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, బీసీ కులానికి చెందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ (ఉప ప్రధాని )హోంమంత్రి గా, మౌలానా అబుల్ కలాం ఆజాద్ మొట్టమొదటి కేంద్ర విద్యశాఖ మంత్రిగా మతసామరస్యంతో, మానవత్వంతో అన్ని కులాలకు, అన్ని మతాలకు సమానంగా పని చేశారని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు ఉస్మాన్ బాషా, నందికొట్కూరు నాయకులు సమీర్, ఇంతియాజ్, నంద్యాల జిల్లా కార్యదర్శి ఎం.సికిందర్, పాములపాడు మండల అధ్యక్షులు సయ్యద్.షేక్షాఅలీ, నందికొట్కూరు అధ్యక్షులు సుంకన్న గౌడు, మనోహర్, జూపాడు బంగ్లా మండల అధ్యక్షులు షేక్ షావలి, ఉప అధ్యక్షులు మాసూమ్, కొత్తపల్లి మండల అధ్యక్షులు అత్త ఉల్లా, ఉపాధ్యక్షుడు మోహన్, కాంగ్రెస్ పార్టీ నియోజవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పార్గోన్నారు.

# జగిత్యాలలో అమ్మవారికి బోనమెత్తిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**

జగిత్యాల పట్టణంలోని నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బోనాల పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఈ సందర్భంగా జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో జగిత్యాల పట్టణ ప్రజలందరూసుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతోఉండా లనిఆకాంక్షించారుఈ కార్యక్రమంలో నవదుర్గా సేవాసమితి భక్తులు సభ్యులు పాల్గొన్నారు

# చెక్‌పవర్ కట్.. సర్పంచ్ ఎదురుదాడి!

**- బిల్లులు పరిశీలించిన అధికారుల బాధ్యత ఏది?**

**- ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌పై రాజకీయ కక్ష ఆరోపణలు.. కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్**

**- రెండు రోజుల్లో న్యాయం జరగకుంటే కలెక్టరేట్ ఎదుట ధర్నా: సర్పంచ్ పెంట దశరథ్**

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**







కల్లూరు గ్రామ పంచాయతీలో నిధుల వినియోగంపై తలెత్తిన వివాదం కొత్త మలుపు తిరిగింది. పంచాయతీ నిధుల వినియోగంలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయన్న ఆరోపణలతో సర్పంచ్, ఉపసర్పంచ్‌ల చెక్‌పవర్‌ను ఆరు నెలల పాటు రద్దు చేయడంపై సర్పంచ్ పెంట దశరథ్ బహిరంగంగా తన వాదనను వినిపించారు. గ్రామ పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను అధికారులు పరిశీలించిన తర్వాతే చెల్లింపులు జరిపామని చెబుతూ, తమపై మాత్రమే చర్యలు తీసుకోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం వెనుక స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ రాజకీయ కక్ష ఉందని ఆరోపించారు. శుక్రవారం కల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో దశరథ్ మాట్లాడుతూ, 202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ తీర్మానాల ఆధారంగా పనులు నిర్వహించి, సంబంధిత అధికారులు బిల్లులను పరిశీలించిన అనంతరం చెల్లింపులు చేసినట్లు వివరించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి భోజన్న, మండల పంచాయతీ అధికారి అబ్దుల్ రహీం, ఎంపీడీవో లింబాద్రి తదితరుల పర్యవేక్షణలోనే పరిపాలనా వ్యవహారాలు కొనసాగాయని పేర్కొన్నారు.

అభివృద్ధి పనులకు అవసరమైన డబ్బులను ముందుగా సొంతంగా ఖర్చు చేసి, పనులు పూర్తయిన తర్వాత బిల్లుల ద్వారా ఆ మొత్తాలను పొందితే అది తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. బిల్లులు, చెల్లింపులను పరిశీలించిన అధికారుల పాత్రను కూడా విచారణలో పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

కొత్తగా ఎన్నికైన సర్పంచులకు పంచాయతీ పరిపాలన, నిధుల వినియోగం, బిల్లుల చెల్లింపులపై అధికారులు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

**మా గ్రామానికే ప్రత్యేక న్యాయమా?**

జిల్లాలోని ఇతర గ్రామ పంచాయతీల్లోనూ అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపులు ఏ విధంగా జరుగుతున్నాయో పరిశీలించాలని దశరథ్ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల్లో సొంత డబ్బులతో పనులు నిర్వహించి, తర్వాత బిల్లుల ద్వారా చెల్లింపులు పొందే విధానం ఇతర చోట్ల కూడా ఉందని పేర్కొంటూ, తమ విషయంలోనే ఎందుకు ప్రత్యేకంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల ఆర్థిక లావాదేవీలపై ఒకే విధమైన ప్రమాణాలతో విచారణ జరపాలని కోరారు.

**ఎమ్మెల్యేపై రాజకీయ కక్ష ఆరోపణలు**

స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తమపై రాజకీయ కక్షతో వ్యవహరిస్తున్నారని, తమ గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆటంకాలు కలిగించే ప్రయత్నం జరుగుతోందని సర్పంచ్ ఆరోపించారు. కలెక్టర్‌కు తప్పుడు సమాచారం అందించి తమపై చర్యలు తీసుకునేలా చేశారని విమర్శించారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి స్వతంత్ర నిర్ధారణ జరగాల్సి ఉంది. ఎమ్మెల్యే స్పందన కూడా అందాల్సి ఉంది. ఎమ్మెల్యేకు సన్నిహితంగా ఉన్న ఇతర గ్రామాల ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో జరుగుతున్న పంచాయతీ పనులు, బిల్లుల చెల్లింపులను కూడా పరిశీలించాలని దశరథ్ డిమాండ్ చేశారు. తమ వద్ద ఉన్నాయని చెబుతున్న సంబంధిత ఆధారాలను అధికారులకు సమర్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నిధుల వినియోగంలో ఎక్కడైనా అక్రమాలు జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, విచారణ మాత్రం పక్షపాతం లేకుండా సాగాలని కోరారు.

**కలెక్టర్ స్వయంగా విచారణ జరపాలి**

తమ చెక్‌పవర్‌ను రద్దు చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గ్రామానికి స్వయంగా వచ్చి అభివృద్ధి పనులు, బిల్లులు, చెల్లింపుల రికార్డులను పరిశీలించాలని దశరథ్ విజ్ఞప్తి చేశారు. సర్పంచ్, ఉపసర్పంచ్‌లపై చర్యలు తీసుకున్నప్పుడు సంబంధిత రికార్డులను పరిశీలించిన అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించాలని అన్నారు. తమ వాదనను పరిగణనలోకి తీసుకుని చెక్‌పవర్ రద్దు నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరారు.

రెండు రోజుల్లో తమకు న్యాయం జరగకపోతే కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు. కాగా, కల్లూరు గ్రామ పంచాయతీలో రూ.5.85 లక్షల నిధులను నిబంధనలకు విరుద్ధంగా సర్పంచ్ కుటుంబ సభ్యుల ఖాతాకు మళ్లించినట్లు, మరో రూ.1.85 లక్షల నిధుల ఖర్చులోనూ నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు అధికారుల విచారణలో గుర్తించడంతో సర్పంచ్ పెంట దశరథ్, ఉపసర్పంచ్ సూర్యవంశీ నారాయణల చెక్‌పవర్‌ను ఆరు నెలల పాటు నిలిపివేసినట్లు జిల్లా యంత్రాంగం ప్రకటించింది. ఈ ఆరోపణలపై సర్పంచ్ తాజాగా తన వాదనను వినిపించడంతో, అధికారుల తదుపరి స్పందనపై ఆసక్తి నెలకొంది.

# హైదరాబాద్‌లో హ్యుందాయ్ కార్ల తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయండి సంస్థ యాజమాన్యానికి సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు



- జహీరాబాద్‌లో రూ.8,528 కోట్లతో గ్లోబల్ ఆర్అండ్‌డీ కేంద్రం.. త్వరలోనే భూమిపూజకు సిద్ధం.. పెండింగ్ అనుమతులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- తెలంగాణలో తయారీ రంగానికి అన్ని విధాలా సహకరిస్తాం: సీఎం

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**

తెలంగాణను కార్ల తయారీకి అనువైన ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో హ్యుందాయ్ కార్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని ఆ సంస్థ యాజమాన్యాన్ని కోరారు. రాష్ట్రంలో తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జహీరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న హ్యుందాయ్ గ్లోబల్ ఆర్అండ్‌డీ కేంద్రానికి సంబంధించిన పెండింగ్ అనుమతులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం బోధి పెవిలియన్‌లో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ (HMIE) మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యాన్ చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, జహీరాబాద్‌లో ప్రతిపాదిత ప్రాజెక్టు పురోగతిపై చర్చించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మ్యానుఫాక్చరింగ్ జోన్ (NIMZ)లో రూ.8,528 కోట్ల పెట్టుబడితో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ఇంటిగ్రేటెడ్ గ్లోబల్ ఆర్అండ్‌డీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. 678 ఎకరాల్లో విడతలవారీగా అభివృద్ధి చేయనున్న ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తం 4,276 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.

ప్రాజెక్టు పురోగతిని హ్యుందాయ్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. రాబోయే కొద్ది నెలల్లోనే ఆర్ అండ్ డీ కేంద్రం నిర్మాణానికి భూమిపూజ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి... అవసరమైన అనుమతుల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

హ్యుందాయ్ సంస్థకు హైదరాబాద్‌తో రెండు దశాబ్దాల అనుబంధం ఉంది. హైటెక్ సిటీలోని కేంద్రం అధునాతన వాహన ఇంజినీరింగ్‌కు మద్దతునిస్తూ కీలక ఆర్అండ్‌డీ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈ సామర్థ్యాలను మరింత విస్తరించేలా జహీరాబాద్‌లో గ్లోబల్ ఆర్అండ్‌డీ, మెగా టెస్టింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ కేంద్రం ద్వారా వాహనాల రూపకల్పన, పరీక్షలు, పనితీరు, ధ్రువీకరణ, నాణ్యతా ప్రమాణాల పరిశీలనతోపాటు ఇంజినీరింగ్ ప్రక్రియలను మరింత మెరుగుపరిచేందుకు అవకాశం కలగనుంది. హ్యుందాయ్ అధునాతన సాంకేతిక సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుంది.

దేశంలో తెలంగాణ భౌగోళికంగా మధ్యలో ఉందని, హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు కలిగిన నగరమని ముఖ్యమంత్రి తెలిపారు. దేశంలోని ఆరు ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలతో పోలిస్తే హైదరాబాద్ సురక్షితమైన, జీవించడానికి అనుకూలమైన కాస్మోపాలిటన్ నగరంగా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. కార్ల తయారీ పరిశ్రమకు అవసరమైన రవాణా, మౌలిక సదుపాయాలు తెలంగాణలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. రహదారులు, రైలు మార్గాలు, విమానాశ్రయాలతోపాటు భవిష్యత్తులో ఓడరేవులకు హైస్పీడ్ కనెక్టివిటీ కల్పించే ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు.

ప్రత్యేక మొబిలిటీ క్లస్టర్ల అభివృద్ధితో వాహన తయారీ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని చెప్పారు. పెరి-అర్బన్ రీజియన్ (గ్రాఖ=జు) వంటి ప్రణాళికల ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక విస్తరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, తయారీ రంగంలో పెట్టుబడులకు తెలంగాణ అనువైన వేదికగా నిలుస్తుందని సీఎం వివరించారు.

తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో 2024 ప్రపంచ ఆర్థిక వేదిక (WEF) సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం హ్యుందాయ్ ప్రతినిధులతో చర్చలు జరిపింది. అనంతరం 2025 జూన్‌లో హ్యుందాయ్ ఆర్అండ్‌డీ కేంద్రం ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ప్రపంచ స్థాయి సౌకర్యాలతో భారీ శాటిలైట్ నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని సీఎం హ్యుందాయ్ ప్రతినిధి బృందానికి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను తెలియజేస్తూ, రాబోయే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్2026కు హాజరుకావాలని సంస్థ యాజమాన్యాన్ని ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను అంతర్జాతీయ సాంకేతిక, అధునాతన ఇంజినీరింగ్ కేంద్రంగా మరింత బలోపేతం చేయాలన్న హ్యుందాయ్ లక్ష్యం తెలంగాణ రైజింగ్2047 విజన్‌కు అనుగుణంగా ఉందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యాన్ చో తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ప్రస్థానంలో తమ సంస్థ భాగస్వామిగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్-ఆఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ విధానాల సమర్థ అమలుపై కార్యశాల

## బ్యాంకులు, బీమా సంస్థలు, ఆర్థిక సంస్థల నుంచి వంద మందికిపైగా ప్రతినిధుల హాజరు

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**

ప్రభుత్వ రంగ ఆర్థిక సంస్థల్లో రిజర్వేషన్ విధానాలను ఏకరీతిగా, సమర్థంగా అమలు చేయడమే లక్ష్యంగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం (డీఎఫ్ఎస్) రెండు రోజుల కార్యశాల నిర్వహించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ సహకారంతో పంచకులలోని ఆ బ్యాంకు సిబ్బంది శిక్షణ కళాశాలలో అక్టోబర్ 15, 16 తేదీల్లో ఈ కార్యక్రమం జరిగింది.

ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా సంస్థలు, ఆర్థిక సంస్థలు, సంబంధిత నియంత్రణ సంస్థల్లో కేంద్ర ప్రభుత్వ రిజర్వేషన్ విధానాల అమలుకు అవసరమైన సంస్థాగత సామర్థ్యాన్ని పెంపొందించడం, సంక్షేమ చర్యలను ప్రోత్సహించడం కార్యశాల ప్రధాన ఉద్దేశం.

డీఎఫ్ఎస్ పరిధిలోని వివిధ సంస్థలకు చెందిన సీనియర్ మానవ వనరుల విభాగం అధికారులు, చీఫ్ లైజన్ అధికారులు, లైజన్ అధికారులతోపాటు వంద మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు. భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ), పింఛను నిధుల నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (పీఎఫ్ఆర్డీఏ), భారత బీమా



నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్డీఏఐ) ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

రిజర్వేషన్ అంశాల్లో నిపుణులు విధానాల అమలులోని ఆచరణాత్మక అంశాలను వివరించారు. సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు. ముగింపు సందర్భంగా నిర్వహించిన ప్రశ్నోత్తర కార్యక్రమంలో ఆర్థిక సేవల రంగవ్యాప్తంగా రిజర్వేషన్ విధానాలను ఏకరీతిగా అమలు చేసేందుకు చేపట్టగల కార్యాచరణపై ప్రతినిధులు అభిప్రాయాలు పంచుకున్నారు.

# పీఎం--అజయ్‌తో ఎస్సీ గ్రామాల సమగ్రాభివృద్ధి

## 18,093 గ్రామాలకు ఆదర్శ గ్రామాల గుర్తింపు

**జీవనోపాధి ప్రాజెక్టులకు రూ.1,730 కోట్లు.. 785 విద్యార్థి వసతిగృహాల నిర్మాణం పూర్తి**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**

షెడ్యూల్డ్ కులాల సామాజిక, ఆర్థిక, విద్యా సాధికారతకు ప్రధానమంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన (పీఎం--అజయ్) ద్వారా చర్యలు చేపడుతున్నట్లు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ తెలిపింది. గ్రామాల్లో మౌలిక వసతులు, అవసరమైన సేవలు, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి అవకాశాలు, విద్యార్థులకు వసతి సౌకర్యాల కల్పనకు ఈ పథకం ప్రాధాన్యం ఇస్తోందని వెల్లడించింది.

పథకంలోని ఆదర్శ గ్రామాల విభాగం కింద దేశవ్యాప్తంగా 47,200కు పైగా గ్రామాలను చేర్చగా, 47.79 లక్షల మందికిపైగా ప్రజలకు ప్రయోజనం కలుగుతోందని మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి తెలిపారు. మొత్తం 46,944 అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, 27,032 గ్రామాభివృద్ధి ప్రణాళికలు సిద్ధమయ్యాయని వివరించారు. సెప్టెంబర్ 8 నాటికి 18,093 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా ప్రకటించినట్లు పేర్కొన్నారు.

ఎస్సీలు అధికంగా నివసించే గ్రామాల్లో మౌలిక వసతులు, అత్యవసర సేవల్లో లోటుపాట్లను భర్తీ చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల కనీస అవసరాలు తీరేలా, ప్రాథమిక సేవలు అందుబాటులో ఉండేలా, అసమానతలు తగ్గేలా అభివృద్ధి చేయడమే లక్ష్యమని వివరించారు.

పీఎం--అజయ్‌లో ఆదర్శ గ్రామాల అభివృద్ధి, రాష్ట్ర--జిల్లా స్థాయి సామాజిక ఆర్థిక ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం, విద్యార్థి వసతిగృహాల నిర్మాణం--మరమ్మతులు అనే మూడు ప్రధాన విభాగాలు ఉన్నాయి. సమగ్ర జీవనోపాధి ప్రాజెక్టులు, నైపుణ్య శిక్షణ, సంబంధిత మౌలిక వసతుల ద్వారా లబ్ధిదారుల ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు అధికారి తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా ఎస్సీ విద్యార్థుల అక్షరాస్యత, పాఠశాల ప్రవేశాలను పెంచడంపైనా దృష్టి సారించినట్లు పేర్కొన్నారు.

గ్రాంట్స్--ఇన్--ఎయిడ్ విభాగం కింద 2021--22 నుంచి 2025--26 ఆర్థిక సంవత్సరాల మధ్య సుమారు రూ.1,730 కోట్లను నేరుగా రాష్ట్రాలకు విడుదల చేసినట్లు వెల్లడించారు. ఈ సహాయంతో వ్యక్తిగత, సమూహ లబ్ధిదారులు కలిపి 2.5 లక్షల మందికిపైగా నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి అవకాశాలు పొందినట్లు




తెలిపారు.

గ్రామీణ, మారుమూల ప్రాంతాల ఎస్సీ విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు వసతిగృహాలు తోడ్పడుతున్నాయని పేర్కొన్నారు. సెప్టెంబర్ 2026 నాటికి పథకం కింద 785 విద్యార్థి వసతిగృహాలు పూర్తయ్యాయని తెలిపారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి బాలికలు, బాలుర కోసం ఒక్కొక్కటి చొప్పున రెండు వసతిగృహ ప్రాజెక్టులకు రూ.61.46 కోట్ల కేంద్ర సహాయం కేటాయించినట్లు వివరించారు. వీటి ద్వారా మొత్తం 264 మంది విద్యార్థులకు వసతి కల్పించనున్నారు.

పథకం అమలు, పర్యవేక్షణను బలోపేతం చేసేందుకు పీఎం--అజయ్ మొబైల్ యాప్, పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. కాగిత ఆధారిత ప్రక్రియల స్థానంలో పూర్తిస్థాయి డిజిటల్ విధానాన్ని ప్రవేశపెట్టి, ఎప్పటికప్పుడు పురోగతిని పరిశీలించే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. దీనివల్ల సమన్వయం, పారదర్శకత, జవాబుదారీతనం, సేవల సామర్థ్యం మెరుగుపడతాయని వివరించారు.

పీఎం--అజయ్ పూర్తిగా కేంద్ర నిధులతో అమలయ్యే పథకమని, అవసరమైతే రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు అదనపు వనరులు సమకూర్చవచ్చని తెలిపారు. నిధుల్లో గరిష్ఠంగా 50 శాతం ఆదర్శ గ్రామాల్లో వసతుల లోటును భర్తీ చేసేందుకు, ఐదు శాతం సాంకేతిక సహాయక బృందాలు, ప్రాజెక్టు అమలు విభాగాలకు, రెండు శాతం వసతిగృహాల నిర్మాణం, మరమ్మతులకు వినియోగించవచ్చని వివరించారు. మిగిలిన నిధులను రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రాజెక్టులకు గ్రాంట్లుగా అందిస్తారని పేర్కొన్నారు.

పూర్తయిన మౌలిక వసతుల నిర్వహణ బాధ్యత సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు లేదా అమలు సంస్థలదేనని తెలిపారు. వసతిగృహాల నిర్వహణకు కేంద్ర సహాయం కూడా అందుతుందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి నుంచి విద్య, ఉపాధి వరకు సమగ్ర చర్యలతో ఎస్సీ వర్గాలకు అభివృద్ధి ఫలాలను చేరువ చేయడమే పథకం ఉద్దేశమని వెల్లడించారు.

# ఓటు హక్కు తొలగించే ప్రయత్నం: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**

నగరంలోని గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్ (సర్ ) ప్రక్రియ ద్వారా ఓటు హక్కును తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆయనఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే పట్టభద్రులు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ జంట నగరాల పరిధిలోని పట్టభద్రులు ఈ విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ముందుకు రావాలని సూచించారు. ఓటు నమోదు ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని.. ఎస్ఐఆర్ ద్వారా జరుగుతున్నాయని తాము ఆరోపిస్తున్నప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ అంశంపై అవగాహన కల్పించేందుకు పార్టీ నాయకులు.. కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

**పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..**

హైదరాబాద్ పరిధిలోని 15 నియోజకవర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థులు, డీసీసీ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియతో పాటు ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై నాయకులతో



చర్చించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యోగులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి సామా రామ్మోహన్ రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడంతో పాటు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

# భారత్--మంగోలియా రక్షణ బంధం మరింత బలోపేతం

## ఉలాన్‌బాటర్‌లో 14వ సంయుక్త కార్యాచరణ బృందం సమావేశం

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**

ద్వైపాక్షిక రక్షణ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకుభారత్, మంగోలియా పునరుద్ఘాటించాయి. మంగోలియా రాజధాని ఉలాన్‌బాటర్‌లో శుక్రవారం జరిగిన ఇరు దేశాల రక్షణ మంత్రిత్వ శాఖల 14వ సంయుక్త కార్యాచరణ బృందం సమావేశంలో కొనసాగుతున్న సహకార కార్యక్రమాలను సమగ్రంగా సమీక్షించారు. ప్రస్తుత కార్యక్రమాల పురోగతిని పరిశీలించడంతోపాటు పరస్పరం గుర్తించిన రంగాల్లో సహకారాన్ని విస్తరించే చర్యలపై చర్చించారు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపైనా అభిప్రాయాలు పంచుకున్నారు.

ఈ సమావేశానికి భారత రక్షణ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఇషితా గంగూలీ త్రిపాఠి, మంగోలియా రక్షణ శాఖ డిప్యూటీ స్టేట్ సెక్రటరీ బ్రిగేడియర్ జనరల్ గన్‌సుఖ్ ఇ. సంయుక్త అధ్యక్షత వహించారు. 'నోమాడిక్ ఎలిఫెంట్' సంయుక్త సైనిక విన్యాసాలు విజయవంతంగా ముగియడంపై ఇరుపక్షాలు సంతృప్తి వ్యక్తం చేశాయి. మంగోలియా సాయుధ దళాల సిబ్బందికి శిక్షణ, సామర్థ్యాల పెంపులో భారత్ అందిస్తున్న నిరంతర సహకారాన్ని మంగోలియా ప్రశంసించింది.




పర్యటనలో భాగంగా డాక్టర్ ఇషితా గంగూలీ త్రిపాఠి మంగోలియా సాయుధ దళాల జనరల్ స్టాఫ్ డిప్యూటీ చీఫ్ మేజర్ జనరల్ ఉసుఖ్‌బయార్ జె.తో సమావేశమయ్యారు. ఇరు దేశాల సాయుధ దళాల మధ్య సహకారంలో సాధించిన పురోగతిని సమీక్షించారు. రక్షణ సంబంధాలను మరింత పటిష్ఠం చేసేందుకు, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అవకాశాలను గుర్తించారు.

భారత ప్రతినిధి బృందం మంగోలియాలోని జాతీయ రక్షణ విశ్వవిద్యాలయాన్ని కూడా సందర్శించింది. భారత సహాయంతో ఏర్పాటు చేసిన సైబర్ భద్రత శిక్షణ కేంద్రం పనితీరును పరిశీలించింది. భాషా శిక్షణ, సైబర్ భద్రత రంగాల్లో భారత్ అందిస్తున్న తోడ్పాటును మంగోలియా అభినందించింది. సామర్థ్యాల పెంపు, విజ్ఞాన మార్పిడి ద్వారా రక్షణ సహకారాన్ని మరింత విస్తరించుకోవాల్సిన ప్రాధాన్యాన్ని తెలియజేసింది. భారత్--మంగోలియా మధ్య చిరకాలంగా కొనసాగుతున్న చారిత్రక, సాంస్కృతిక, నాగరికత సంబంధాలు ప్రస్తుత భాగస్వామ్యానికి బలమైన పునాదిగా నిలుస్తున్నాయి. ఉమ్మడి ఆధ్యాత్మిక విశ్వాసాలు, సాంస్కృతిక వారసత్వం ఇరు దేశాలను మరింత చేరువ చేస్తున్నాయని ఈ పర్యటన చాటిచెప్పింది.

# ఆరోగ్య శాఖలో స్వచ్ఛతకు ప్రాధాన్యం.. పెండింగ్ అంశాల పరిష్కారం

## స్పెషల్ క్యాంపెయిన్--6లో 988 ప్రదేశాల్లో కార్యక్రమాలు




**3,993 ప్రజా ఫిర్యాదులు, 454 అప్పీళ్ల పరిష్కారం**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**

ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రతను స్థిరమైన ఆచరణగా మార్చడం, పెండింగ్ అంశాలను తగ్గించడం లక్ష్యంగా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ క్యాంపెయిన్--6ను కొనసాగిస్తోంది. అక్టోబర్ 2 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం మధ్యంతర పురోగతిని శాఖ సంయుక్త కార్యదర్శి, ప్రచార నోడల్ అధికారి ఎలాంగ్‌బామ్ రాబర్ట్ సింగ్ శుక్రవారం సమీక్షించారు. పెండింగ్ అంశాలను ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో సాధించాలని సమీక్షలో సూచించారు. శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రులు, సంస్థలు, అనుబంధ, అధీన కార్యాలయాలు, స్వయంప్రతిపత్తి సంస్థలు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 988 ప్రదేశాల్లో పరిశుభ్రత, మొక్కల పెంపకం తదితర కార్యక్రమాలు చేపట్టారు. కార్యాలయ పరిసరాలను శుభ్రపరచడంతోపాటు సుందరీకరణకు చర్యలు తీసుకున్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారంలో భాగంగా 3,993 ప్రజా ఫిర్యాదులు, 454 అప్పీళ్లను పరిష్కరించారు. రికార్డుల నిర్వహణలో భాగంగా 40,123 భౌతిక దస్త్రాలను సమీక్షించి, వాటిలో తొలగించదగిన 6,890 దస్త్రాలను తొలగించారు. అదేవిధంగా 7,034 ఈ--ఫైళ్లను పరిశీలించి, 6,875 ఫైళ్లను ముగించారు. అధికారిక రికార్డులను క్రమబద్ధీకరించడం, పెండెన్సీని తగ్గించడం, పరిపాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టారు.

పర్యావరణహిత వ్యర్థాల నిర్వహణలో భాగంగా 800 ఎలక్ట్రానిక్ వ్యర్థ వస్తువులను తొలగించారు. అక్టోబర్ 31 వరకు స్వచ్ఛత కార్యక్రమాలు, పెండింగ్ అంశాల పరిష్కారం, సమర్థ రికార్డుల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ తెలిపింది. పరిశుభ్రమైన, సమర్థమైన, పౌర కేంద్రిత పాలనను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొంది.

# చిత్తోర్‌గఢ్--ఉదయ్‌పూర్ రహదారి వివాదంలో ఎన్‌హెచ్ఏఐకి ఊరట

## ఎన్‌హెచ్ఏఐకి రూ.33.54 కోట్లు చెల్లించాలని మధ్యవర్తిత్వ ట్రైబ్యునల్ తీర్పు

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**

రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్--ఉదయ్‌పూర్ జాతీయ రహదారి విస్తరణ ప్రాజెక్టుకు సంబంధించిన మధ్యవర్తిత్వ వివాదంలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ)కి అనుకూలంగా తీర్పు వెలువడింది. ప్రాజెక్టు రాయితీదారు ఉచిత్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రైవేట్ లిమిటెడ్‌తో జరిగిన వివాదంలో ఎన్‌హెచ్ఏఐ వాదనలను ట్రైబ్యునల్ ప్రధానంగా సమర్థించింది. ప్రజాధనాన్ని పరిరక్షించడంలో ఈ తీర్పు కీలకమని ఎన్‌హెచ్ఏఐ పేర్కొంది.

టీఆర్ఐఎల్ రోడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రోత్సహించిన ఉచిత్ ఎక్స్‌ప్రెస్‌వే సంస్థ, జాతీయ రహదారి--76లోని 93.5 కిలోమీటర్ల చిత్తోర్‌గఢ్--ఉదయ్‌పూర్ మార్గాన్ని ఆరు వరుసలుగా విస్తరించే ప్రాజెక్టును చేపట్టింది. సంబంధిత ఒప్పందంపై తలెత్తిన క్లెయిమ్‌లు, ప్రతిక్లెయిమ్‌లను సొసైటీ ఫర్ అఫోర్డబుల్ రిడ్రెసల్ ఆఫ్ డిస్ప్యూట్స్ (సరోడ్) పరిధిలోని ముగ్గురు సభ్యుల మధ్యవర్తిత్వ ట్రైబ్యునల్ విచారించింది.

రాయితీదారు సంస్థ దాఖలు చేసిన మొత్తం రూ.366.53 కోట్ల క్లెయిమ్‌లలో అత్యధిక భాగాన్ని ట్రైబ్యునల్ తిరస్కరించింది. వీటిలో కొవిడ్--19 కారణంగా ప్రాజెక్టు కాలవ్యవధి పెరగడంతో అదనపు ఖర్చులు అయ్యాయంటూ కోరిన రూ.238.18 కోట్ల క్లెయిమ్ కూడా ఉంది. విచారణ అనంతరం సంస్థకు రూ.14.51 కోట్ల క్లెయిమ్‌లను మాత్రమే అనుమతించడంతోపాటు, షరతులకు లోబడి మరో రూ.2.82 కోట్లను తిరిగి చెల్లించేందుకు ఆమోదించింది.

మరోవైపు ఎన్‌హెచ్ఏఐ ప్రతిక్లెయిమ్‌లకు సంబంధించి అసలు మొత్తంగా రూ.33.54 కోట్లను చెల్లించాలని ట్రైబ్యునల్ తీర్పునిచ్చింది. ఇందులో ప్రాజెక్టు పరిధి నుంచి తొలగించిన పనులకు సంబంధించిన రికవరీ కింద రూ.27 కోట్లు, రహదారి నిర్వహణలో వైఫల్యానికి రూ.4.03 కోట్లు, ప్రాజెక్టు పూర్తయిన తేదీ అయిన మార్చి 2021 తర్వాత అనధికారికంగా వసూలు చేసిన టోల్‌కు సంబంధించి రూ.2.51 కోట్లు ఉన్నాయి. ఇటీవల మరికొన్ని మధ్యవర్తిత్వ వివాదాల్లోనూ అనుకూల ఫలితాలు సాధించినట్లు ఎన్‌హెచ్ఏఐ తెలిపింది. జూలైలో బరేలీ హైవేస్ ప్రాజెక్టుకు సంబంధించిన సుమారు రూ.3,177 కోట్ల క్లెయిమ్‌లను సమర్థంగా ఎదుర్కొన్నట్లు పేర్కొంది. జూన్‌లో కర్ణాటకలోని తుమకూరు--చిత్రదుర్గ ఆరు వరుసల రహదారి ప్రాజెక్టు వివాదంలో రూ.1,202 కోట్ల మేర తమకు అనుకూలంగా తీర్పు వచ్చినట్లు వివరించింది.

ఏప్రిల్‌లో పానిపట్--జలంధర్ రహదారికి సంబంధించిన రెండు వివాదాల్లో రాయితీదారు సంస్థ సుమారు రూ.8,375 కోట్ల క్లెయిమ్‌లు, ఎన్‌హెచ్ఏఐ రూ.2,888.64 కోట్ల ప్రతిక్లెయిమ్‌లు దాఖలు చేయగా, చివరకు రూ.819.96 కోట్ల మేర ఎన్‌హెచ్ఏఐకి అనుకూలంగా పరిష్కారమైనట్లు తెలిపింది. మేలో గుజరాత్‌లోని కామ్‌రేజ్--చల్థాన్ జాతీయ రహదారి--48 విస్తరణ వివాదంలో కాంట్రాక్టర్ కోరిన సుమారు రూ.174.49 కోట్లకు బదులుగా ట్రైబ్యునల్ రూ.54 లక్షలు మాత్రమే అనుమతించినట్లు పేర్కొంది.

పటిష్ఠమైన ఒప్పంద నిర్వహణ, సమర్థ న్యాయ వ్యూహంతో ప్రజాధన సద్వినియోగానికి కట్టుబడి ఉన్నట్లు ఎన్‌హెచ్ఏఐ స్పష్టం చేసింది. జాతీయ రహదారుల అభివృద్ధి, నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం, ఒప్పంద నిబంధనల అమలుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపింది.

# 106 మంది యువ కళాకారులకు ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారాలు

## అక్టోబర్ 19న ప్రదానం చేయనున్న కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**

సంగీతం, నృత్యం, నాటక రంగాల్లో ప్రతిభ కనబరిచిన 106 మంది యువ కళాకారులకు 2024, 2025 సంవత్సరాల ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. అక్టోబర్ 19న ఉదయం 10 గంటలకు న్యూఢిల్లీలోని రవీంద్ర భవన్ మేఘదూత్ కాంప్లెక్స్‌లో జరిగే కార్యక్రమంలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పురస్కారాలను అందజేయనున్నారు.

కేంద్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి వివేక్ అగర్వాల్ గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ డాక్టర్ సంధ్యా పురేచా కార్యక్రమానికి అధ్యక్షత వహించనున్నారు. యువ కళాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు సంగీత నాటక అకాడమీ 2006లో ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారాన్ని ప్రవేశపెట్టింది. 40 ఏళ్ల వయస్సు వరకు ఉన్న కళాకారులకు ఏటా ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాలను అందజేస్తోంది.

ఈ ఏడాది మార్చి 22 నుంచి 26 వరకు న్యూఢిల్లీలో జరిగిన సంగీత నాటక అకాడమీ సర్వసభ్య మండలి సమావేశంలో 2024, 2025 సంవత్సరాలకు సంబంధించి మొత్తం 106 మంది యువ కళాకారులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. పురస్కారం కింద ఒక్కొక్కరికి రూ.25 వేల నగదు, తామ్రపత్రం, అంగవస్త్రం అందజేయనున్నారు.

త్రినేట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శనివారం , అక్టోబర్,17, 2026
www.trinetnews.com

## అభిమానుల సమక్షంలో సాయి తేజ్ పుట్టినరోజు వేడుకలు
## --- రోడ్డు భద్రత, మహిళల గౌరవం, భవిష్యత్తుపై సుప్రీమ్ హీరో హితవు



సుప్రీమ్ హీరో సాయి తేజ్ తన పుట్టినరోజు వేడుకలను అభిమానులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. అభిమానుల నుంచి వెల్లువెత్తిన శుభాకాంక్షలు, ప్రేమకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ వేదికగా ఆయన అభిమానులను ఉద్దేశించి పలు కీలక అంశాలపై మాట్లాడారు.

ఈ సందర్భంగా సాయి తేజ్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరికీ ముఖ్యమని గుర్తు చేస్తూ అందరితో కలిసి "హెల్మెట్ పెట్టుకోవాలి" అని నినదింపజేశారు. అలాగే మహిళలను, హీరోయిన్లను కించపరిచేలా మాట్లాడకూడదని, ఇంటి ఆడపడుచులను ఎలా గౌరవిస్తామో సమాజంలో మహిళలను కూడా అంతే మర్యాదగా చూడాలని, అప్పుడే మన గౌరవం పెరుగుతుందని పిలుపునిచ్చారు.

అభిమానుల భవిష్యత్తు గురించి ప్రస్తావిస్తూ --- "సినిమాల్లో హిట్లు, ఫ్లాపులు సహజం, కానీ మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. దయచేసి కెరీర్‌పై దృష్టి పెట్టి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించండి. మీ ప్రేమాభిమానాలతో మేం కష్టపడి సినిమాలు హిట్ చేసుకుంటాం, కానీ మీరు జీవితంలో సక్సెస్ సాధిస్తేనే మాకు అసలైన గర్వం" అని పేర్కొన్నారు. తన తదుపరి ప్రాజెక్ట్ గురించి చెబుతూ, త్వరలోనే మంచి ఎమోషన్స్, కుటుంబ బంధాలతో కూడిన పక్కా రూరల్ బ్యాక్‌డ్రాప్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు వెల్లడించారు. అనంతరం అభిమానుల పూలమాలలు, సన్మానాలు స్వీకరించి, కేక్ కట్ చేసి వారితో ఫోటోలు దిగారు

## యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ అవార్డ్స్ సీఎం కు ఆహ్వానం

హైదరాబాద్, త్రినెట్ న్యూస్, అక్టోబర్ 16:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్- 2026 అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని టీజీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు ప్రతినిధి బృందం ఆహ్వానించింది. ఈ కార్యక్రమంలో సినీ దర్శకుడు హరీష్ శంకర్, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, చరణ్ అర్జున్, నల్గొండ గద్దర్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్ నిలయంలో భక్తిశ్రద్ధలతో దసరా పూజలు
## వేడుకల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది



సికింద్రాబాద్, త్రినెట్ న్యూస్, అక్టోబర్ 16:

సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం ఏడో అంతస్తులో ఉన్న ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్ కార్యాలయంలో దసరా పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అధికారులు, సిబ్బంది కలిసి పూజల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ జాయింట్ సెక్రటరీ ఎం. రవికుమార్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్లు టి. ధర్మారావు, ఎం. చంద్రమోహన్, జూనియర్ ఇంజనీర్లు వెనిలా, శ్రీవిద్య, అనిల్‌రెడ్డి, శీలం మధుకర్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. పూజా కార్యక్రమం, అనంతరం నిర్వహించిన సమావేశ ఏర్పాట్లలో సీనియర్ సెక్షన్ ఇంజనీర్ టి. ధర్మారావు ముందుండి సమన్వయం చేశారు. అధికారులు, సిబ్బంది సమష్టిగా పాల్గొనడంతో కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. అందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, విజయాలు కలగాలని ఆకాంక్షిస్తూ పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఐక్యత, సామరస్యం, స్నేహభావాన్ని చాటుతూ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.

## ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

నాచారం, త్రినెట్ న్యూస్,అక్టోబర్16



కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ సైనికుడు మామిడాల సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం లో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల లో భాగంగా సరస్వతీ దేవి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందుముల పరమేశ్వర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో రఘుపతిరెడ్డి, నూతలకంటి రాజు, హెచ్.ఆర్. మోహన్, బండారం శ్రీకాంత్ గౌడ్, ప్రకాష్‌రెడ్డి, అశ్వర్థామరెడ్డి, మహేష్ యాదవ్, సునీల్‌రెడ్డి, గడ్డ క్రాంతి కిషోర్, రఘు, నిఖిల్ సాయి, రాజశేఖర్, బలరాజ్, సుజాత, భారతి, జాఫర్, సాయి చరణ్, రేవంత్, మజ్జిగ జోషిత్ యాదవ్, ఎస్ఎస్ఎస్ యువసేన సభ్యులు మధు ముదిరాజ్, అరెళ్ల శ్రీధర్, సాయి చంద్, కర్ణాకర్, అక్షత్ పడాల, అలేటి గణేష్, శివ, అనిల్‌రెడ్డి, రాజ్‌కుమార్, కార్తీక్, నర్సింహ, కిరణ్, శంకర్, దిలీప్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ అవార్డ్స్-2026 వేడుకలు



హైదరాబాద్, త్రినెట్ న్యూస్, అక్టోబర్ 16:

ఈ నెల 17 వ తేదీ ఉదయం 11 గంటల నుండి హైదరాబాద్ శిల్పకళా వేదికలో బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ అవార్డ్స్-2026 వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. శిల్పకళా వేదికలో చేస్తున్న ఏర్పాట్లను నేటి ఉదయం ఆయన పరిశీలించారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ , తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి ముకుంద రెడ్డి, క్రియేటివ్ డైరెక్టర్ కొండ రాజు, టీ జి ఎఫ్ డి సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు, ఐ అండ్ పి ఆర్ అదనపు సంచాలకులు డి ఎస్ జగన్, యాంకర్ ఉదయభాను తదితరులు పాల్గొన్నారు.ఈ ఛాలెంజ్ 5 కేటగిరీల్లో ఎంపిక అయిన 35 మంది యంగ్ ఫిల్మ్ మేకర్స్ కు అవార్డులు ముఖ్య అతిథులు అందజేస్తారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ .రేవంత్ రెడ్డి ,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర రోడ్లు , భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఐ .టి.ఈ.సి. , పరిశ్రమలు, వాణిజ్య, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర ప్రజా ప్రతినిధులు , సినిమా రంగ ప్రముఖులు, తదితరులు పాల్గొంటారు.

బతుకమ్మ పండుగ ను పురస్కరించుకుని తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2 వ యంగ్ ఇండియా ఫిల్మ్ మేకర్స్ అవార్డ్స్ ఛాలెంజ్-2026 లో భాగంగా 5 కేటగిరీ పోటీలలో పాల్గొనేందుకు 2,670 మంది ఔత్సాహికులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఎంట్రీల పరిశీలన, అవార్డులకు ఎంపికకు ప్రతి కేటగిరీకి ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేశారు. 1)ఫిల్మ్, 2)సాంగ్స్, 3)ఫోక్ సాంగ్స్, 4)ఇన్ఫ్లుయెన్సర్స్ కేటగిరీల్లో ప్రతి కేటగిరీలో మొదటి బహుమతిగా రూ.3 లక్షలు, ద్వితీయ బహుమతిగా రూ.2 లక్షలు, తృతీయ బహుమతిగా రూ.1 లక్ష చొప్పున అందజేస్తారు ఈ 4 కేటగిరీలో ప్రతి కేటగిరీలో 5 కన్సోలేషన్ బహుమతుల కింద ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున ఇస్తారు. అలాగే 5 వ కేటగిరీ ఆర్టికల్స్ కేటగిరీ అవార్డ్స్ కింద ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల కింద రూ.3 లక్షలు, రూ. 2 లక్షలు, రూ 1 లక్ష చొప్పున అందజేస్తారు .

## సక్సెస్ ఫుల్ డైరెక్టర్ నందినీ రెడ్డి చేతులు మీదుగా 'డెస్టినీ' ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల

కె. రాఘవేంద్రరెడ్డి సమర్పణలో కుర్ర ప్రొడక్షన్స్ బ్యానర్ మీద దినేష్ కుర్ర నిర్మిస్తున్న చిత్రం 'డెస్టినీ'. ఈ మూవీకి చెందు ముద్దు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో జబర్దస్త్ ఇమాన్యుయేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. శ్రీ సత్య, ఆమని, రవి ప్రకాష్, కిరీటి, శివ కోట్ల ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. తాజాగా ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను నందినీ రెడ్డి విడుదల చేసి టీంకు బెస్ట్ విషెస్ అందించారు.

ఈ పోస్టర్‌ను గమనిస్తుంటే.. 'డెస్టినీ' టైటిల్‌కి తగ్గట్టుగా సరిగ్గా డిజైన్ చేసినట్టు కనిపిస్తోంది. పోస్టర్‌లో కనిపించే సంకెళ్లు.. ఇమాన్యుయేల్ కనిపించే తీరు, పక్కనే ఉన్న కానిస్టేబుల్.. ఆ దారి.. ఆ అడవి ఇవన్నీ చూస్తుంటే.. ఇంట్రెస్టింగ్ పాయింట్ ఏదో చెప్పబోతోన్నారని అర్థం అవుతోంది. టైటిల్ లోగోలోనూ ఈ ఇద్దరే కనిపిస్తున్నారు. అలా ఈ ఇద్దరి ప్రయాణమే సినిమాగా తెలుస్తోంది. త్వరలోనే ఈ మూవీకి సంబంధించిన ఇతర అప్డేట్‌లను ప్రకటించనున్నారు.ఈ మూవీకి మారుతి రాజా సంగీతంఅందిస్తుండగా,పంకజ్‌తొట్టాడ కెమెరామెన్‌గా వర్క్ చేస్తున్నారు. డి. వెంకట ప్రభు ఎడిటర్‌గా పని చేస్తున్నారు.తారాగణం : జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్, శ్రీ సత్య, ఆమని, రవి ప్రకాష్, కిరీటి, శివ కోట్ల తదితరులు సాంకేతిక బృందం:






కథ-స్క్రీన్‌ప్లే- డైలాగ్స్ - దర్శకత్వం - చెందు ముద్దు
నిర్మాత: దినేష్ కుర్ర
బ్యానర్: కుర్ర ప్రొడక్షన్స్
సమర్పణ : కె. రాఘవేంద్ర రెడ్డి
డిఓపి: పంకజ్ తొట్టాడ
ఎడిటర్: డి వెంకట ప్రభు
సంగీతం: మారుతీ రాజా
ప్రాజెక్ట్ ప్రణాళిక ఊ రూపకల్పన: చంద్రహాస్ కోట్ల
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: చంద్ర బాలాజీ
పబ్లిసిటీ డిజైన్స్: ఎ డిజైన్ ఫ్యాక్టరీ
PRO: సాయి సతీష్

## మూడు నెలల్లో రోహిత్ వేముల తెలంగాణ బిల్లు ముసాయిదా సిద్ధం చేయాలి
## అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు

- విద్యార్థుల హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యం
- షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు
- న్యాయ, విద్యా, హోంశాఖలు, యూజీసీ భాగస్వామ్యంతో కసరత్తు
-సచివాలయంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం
--సమావేశానికి హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్



హైదరాబాద్, త్రినెట్ న్యూస్, అక్టోబర్ 16:

విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థల్లో విద్యార్థుల హక్కులను పరిరక్షిస్తూ, కులం, సామాజిక నేపథ్యం ఆధారంగా వివక్షకు తావులేకుండా సమగ్ర చట్టాన్ని రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత 'రోహిత్ వేముల తెలంగాణ బిల్లు'కు సంబంధించిన ప్రాథమిక ముసాయిదాను మూడు నెలల్లోగా సిద్ధం చేసి సీనియర్ సివిల్ సర్వెంట్ల కమిటీ (సీఎస్‌సీ)కి సమర్పించాలని స్పష్టం చేశారు. కమిటీ ఏర్పాటు నుంచి వివిధ భాగస్వామ్య పక్షాలతో సంప్రదింపుల వరకు ప్రతి దశను నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని, ఎలాంటి జాప్యానికి తావివ్వరాదని సూచించారు.తెలంగాణ సచివాలయంలో శుక్రవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన రోహిత్ వేముల తెలంగాణ బిల్లుపై సీనియర్ సివిల్ సర్వెంట్ల కమిటీ రెండో సమావేశం జరిగింది. ప్రతిపాదిత బిల్లు రూపకల్పనకు అనుసరించాల్సిన విధానం, కమిటీ కూర్పు, న్యాయపరమైన అంశాలు, వివిధ వర్గాలతో సంప్రదింపుల ప్రక్రియపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. విద్యార్థుల హక్కులకు సమర్థవంతమైన రక్షణ కల్పించేలా చట్టాన్ని రూపొందించేందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

'రోహిత్ వేముల చట్ట రూపకల్పన ప్రక్రియకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ (ఎస్‌సీడీడీ) నాయకత్వం వహించాలని సూచించారు. అవసరమైన సంబంధిత శాఖలు, సంస్థలకు కమిటీలో ప్రాతినిధ్యం కల్పించాలని, న్యాయశాఖను భాగస్వామిగా చేర్చాలని స్పష్టం చేశారు. విద్యాశాఖ, హోంశాఖ, యూజీసీ తదితర సంస్థల భాగస్వామ్యంపై పరిశీలన జరపాలని సూచించారు. కమిటీని వీలైనంత త్వరగా ఏర్పాటు చేసి,ముసాయిదాతయారీకి అవసరమైన కార్యాచరణను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు.

రోహిత్ వేముల తెలంగాణ బిల్లు విషయంలో సమాజంలోని వివిధ వర్గాల నుంచి సమగ్ర సంప్రదింపుల ప్రక్రియ చేపట్టాలన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, న్యాయ నిపుణులు, పౌర సమాజ సంస్థలు, విద్యా రంగ నిపుణులు, ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపేందుకు ముందుగా జాబితా రూపొందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉన్నత విద్యాసంస్థల్లో వివక్షకు సంబంధించిన అంశాలు, చట్ట అమలులో ఎదురయ్యే సవాళ్లను పరిగణనలోకి తీసుకొని ముసాయిదా సిద్ధం చేయాలని చెప్పారు. ప్రభుత్వ అధికారులతోపాటు నిపుణుల సంస్థల ప్రతినిధుల సూచనలను కూడా పరిగణనలోకి తీసుకోవచ్చని అభిప్రాయపడ్డారు.

ఈ అంశాలపై చర్చించిన అనంతరం న్యాయశాఖను కమిటీలో సభ్య శాఖగా చేర్చాలని, అయితే కమిటీకి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ నాయకత్వం వహించాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అవసరాన్ని బట్టి ఇతర శాఖలు, నిపుణులు, సంబంధిత సంస్థలతో సంప్రదింపులు జరపాలని సూచించారు.

రోహిత్ వేముల తెలంగాణ బిల్లుకు అవసరమైన న్యాయపరమైన, సాంకేతిక అంశాల్లో నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం సహకారం తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. నిబంధనల రూపకల్పనలో సహకరించేందుకు నల్సార్ విశ్వవిద్యాలయం అంగీకరించినట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యదర్శి విజయేంద్ర బోయి ఉప ముఖ్యమంత్రికి వివరించారు. విశ్వవిద్యాలయం నైపుణ్యాన్ని వినియోగించుకుంటూ, సంబంధిత శాఖలు, నిపుణుల సూచనలతో సమగ్ర ముసాయిదాను రూపొందించే దిశగా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించడం, వివక్షను నిరోధించడం, విద్యాసంస్థల్లో న్యాయబద్ధమైన వాతావరణాన్ని బలోపేతం చేయడం వంటి అంశాలకు ప్రతిపాదిత చట్టంలో ప్రాధాన్యం ఇవ్వాలని సమావేశం అభిప్రాయపడింది. చట్టంలోని నిబంధనలు ఆచరణ సాధ్యంగా ఉండటంతోపాటు, వాటి అమలుకు అవసరమైన వ్యవస్థలపై కూడా స్పష్టత ఉండాలని పేర్కొన్నారు.

మూడు నెలల్లోగా ప్రాథమిక ముసాయిదాను సీనియర్ సివిల్ సర్వెంట్ల కమిటీకి సమర్పించి, తదుపరి పరిశీలనకు వీలుగా ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. నిర్ణీత గడువులో కసరత్తు పూర్తయ్యేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, విద్యార్థుల హక్కుల పరిరక్షణకు ఉపయోగపడే సమగ్ర చట్టం రూపకల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్పెషల్ చీఫ్ సెక్రెటరి సవ్యసాచి ఘోష్, సీనియర్ ఐపీఎస్ అధికారి దేవేంద్ర సింగ్ చౌహాన్, ఐఏఎస్ అధికారులు యోగితా రాణా, విజయేంద్ర బోయి, , న్యాయవాది దిశా వడేకర్ తదితరులు పాల్గొన్నారు.

## దసరాకు ఊరెళ్లే ప్రయాణికుల కోసం 7 వేల ప్రత్యేక బస్సులు: టీజీఎస్ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డిలి
## జూబ్లీ బస్ స్టేషన్ (జేబీఎస్) లో ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించిన ఎండీ వై.నాగిరెడ్డి

-ఇప్పటివరకు 95 శాతం ప్రత్యేక బస్సులను విజయవంతంగా నడిపిన టీజీఎస్ ఆర్టీసీ
అక్టోబర్ 17, 18,19 తేదీల్లో రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు నడిపేందుకు ఆదేశాలు
పండుగ తర్వాత తిరుగు ప్రయాణానికి కూడా భారీగా ప్రత్యేక సర్వీసులు సిద్ధం : ఎండీ నాగిరెడ్డి




హైదరాబాద్, త్రినెట్ న్యూస్, అక్టోబర్ 16:

దసరా పండుగను పురస్కరించుకుని సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) 7 వేల ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తెచ్చినట్లు సంస్థ వీసీ ఊ ఎండీ వై.నాగిరెడ్డి తెలిపారు. ఈ నెల 10వ తేదీ నుంచి ఇప్పటివరకు సుమారు 95 శాతం బస్సులను విజయవంతంగా నడిపి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చామని వెల్లడించారు.

శుక్రవారం హైదరాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ (జేబీఎస్ ) ను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు (ఈడీలు) సిహెచ్. వెంకన్న, ఏ.శ్రీధర్‌లతో కలిసి ఎండీ నాగిరెడ్డి స్వయంగా పరిశీలించారు. జెబిఎస్ లో ప్రత్యేక విధులు నిర్వర్తిస్తున్న సికింద్రాబాద్ ఆర్ఎం సుచరిత, కరీంనగర్ ఆర్ఎం రాజు లతో బస్సుల నిర్వహణ, ట్రాఫిక్ కు సంబంధించి సమీక్షించారు. గంటకు పైగా బస్ స్టేషన్‌లో పర్యటించిన ఆయన ప్రయాణికులతో నేరుగా ముచ్చటించి, వారికి కల్పిస్తున్న ఏర్పాట్లు, సౌకర్యాలు మరియు మౌలిక వసతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బస్ స్టేషన్‌లో ప్రయాణికుల కోసం చేసిన ఏర్పాట్లపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎండీ వై.నాగిరెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 17, 18 తేదీల్లో ప్రయాణికుల రద్దీ చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, రద్దీకి అనుగుణంగా అవసరమైన ప్రాంతాల్లో అదనపు బస్సులను నడపాలని అధికారులను ఆదేశించారు. దసరా ప్రత్యేక బస్సుల నిర్వహణలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పండుగ ముగిసిన అనంతరం తిరిగి నగరాలకు చేరుకునే ప్రయాణికుల కోసం కూడా ఇదే తరహాలో ప్రత్యేక బస్సు సర్వీసులను సిద్ధం చేయాలని ఆదేశించారు. బస్ స్టేషన్లలో తాగునీరు, విశ్రాంతి వసతులు, పారిశుధ్యం మరియు భద్రత విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఎండీ నాగిరెడ్డి స్పష్టం చేశారు. ప్రయాణికులు తమ ముందస్తు రిజర్వేషన్లను అధికారిక వెబ్‌సైట్ ఊఊఊ.ట్రంలీ.ఎబిం.అఅ ద్వారా బుక్ చేసుకోవాలని కోరారు. ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం మరియు వివరాల కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 లను సంప్రదించాలని సూచించారు. ప్రయాణికులందరూ టీజీఎస్ఆర్టీసీ సేవలనే వినియోగించుకుని సురక్షితంగా, ప్రశాంతంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని వై.నాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# కనకదుర్గమ్మ కు సీఎం చంద్రబాబు దంపతుల ప్రత్యేక పూజలు



**విజయవాడ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
దసరానవరాత్రులసందర్భంగావిజయవాడఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గ అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తన సతీమణి నారా భువనేశ్వరితో కలిసి దర్శించుకున్నారు. అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గమ్మకు ప్రభుత్వం తరఫున సీఎం దంపతులు చీర, సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చంద్రబాబు పేర్కొన్నారు. అమ్మవారి దర్శనం తనకు ఎంతో ఆధ్యాత్మిక సంతృప్తిని కలిగించిందని తెలిపారు.దర్శన సమయంలో భక్తుల నుంచి లభించిన ఉత్సాహభరిత స్పందన తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని సీఎం వెల్లడించారు. అమ్మవారి దర్శనాలు, సేవల పట్ల భక్తుల్లో సంతృప్తి కనిపించిందని పేర్కొన్నారు. నేటి అమ్మవారి దర్శన అనుభవం తనకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని చంద్రబాబు తెలిపారు.

# ఎన్ఎస్జీ సిబ్బందికి ప్రధాని ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
జాతీయ భద్రతా దళం (ఎన్ఎస్జీ) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దళ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ధైర్యసాహసాలు, కార్యాచరణలో కచ్చితత్వం, విధి నిర్వహణలో అచంచల నిబద్ధతకు ఎన్ఎస్జీ సిబ్బంది ప్రతిరూపంగా నిలుస్తున్నారని కొనియాడారు.
ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు వారు నిరంతరం అప్రమత్తంగా ఉండటం, ప్రజలతోపాటు దేశంలోని కీలక ఆస్తులను రక్షించేందుకు సర్వసన్నద్ధంగా వ్యవహరించడం అపారమైన విశ్వాసాన్ని, గర్వాన్ని కలిగిస్తోందని ప్రధాని పేర్కొన్నారు.

# 5వ రోజు ఘనంగా తిరుమల గ్రూపు ఆధ్వర్యంలో దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలు..

## – ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించిన సీల్ వేల్ కార్పొరేషన్ అధినేత బం డారు సుబ్బారావు





**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16 హైదరాబాద్ :**
ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ తిరుమల గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రుల ఘ నంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా బాలా త్రిపుర సుందరి అలంకా ర ముతో 5వ రోజైన పూజ యజమా నులుగా తిరుమల గ్రూపు సభ్యులు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ సలహాదారులు కౌటికె విఠల్ ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్య క్షులు జాతీయ నాయకులు తె లంగాణ రాష్ట్ర సా మిల్లర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు చకిలం రమణయ్య ఐవిఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వాస వి మాత మందిర ఉపాధ్యక్షులు తిరుమ ల గ్రూపు సభ్యుడు శంభు పండయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రపంచ ఆర్యవైశ్య మహాస భ గ్లోబల్ ముఖ్య సలహాదా రులు సీల్ వేల్ కార్పొరేషన్ అధినేత బండారు సుబ్బా రావు, ఆత్మీయ అతి థిగా ప్రపంచ ఆర్య వైశ్య మహా సభ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వెంకటేశ్వర రావు సతీ సమేతంగా హాజ రవగ, ఆత్మీయ అతిథులుగా అతిథులు గా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నాయ కులు కొత్తపేట వైశ్య సంఘ నాయకులు డాక్టర్ ఏఆర్. గుప్తా సతీసమేతంగా, బీ చ జయశ్రీ దంపతులు, న్యాల మడుగుల మురళీకృష్ణ దంప తులు, శీల కాశీనాథం కుటుంబ సభ్యు లు, కాసం వెంకటహరి, జిగిని శ్రీనివాస్, పెద్ది శ్రీనివాసులు, విజ య్ కుమార్ రామిని, నాగు బండి ఆనం ద్, ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ గ్లోబల్ సీనియర్ సిటి జన్ ఫోరం నా యకులు నిరంజన్, వాసవి క్లబ్ నాయకులు జిన్నం వేణు, ఓరు గంటి వేణు, ఐవిఎఫ్ మహి ళా సంఘం నా యకురాలు, తిరు మల గ్రూపు సభ్యులు ప్రపంచ ఆర్యవైశ్య మ హాసభ గ్లోబల్ సల హాదారులు కౌటికె విఠల్, ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర సా మిల్ల ర్స్ ఫెడ రేషన్ అధ్యక్షులు చకిలం రమ ణయ్య, వాము సీనియర్ సిటిజ న్ ఫోరం తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ప్రా జెక్టు కో చైర్మన్ సింగిరికొండ నరసింహ, వామ్ సీనియర్ సిటిజన్ ఫోరం తెలం గాణ రాష్ట్ర మాజీ కోశాధ్యక్షుడు, ప్రాజె క్టు చైర్మన్ శ్రీకాకుళపు చల పతిరావు తదితరులు పాల్గొన్నారు.

# అంధకారంలో ఆలేరు బస్టాండ్



**యాదాద్రి భువనగిరి, అక్టోబరు16/ట్రైనెట్ న్యూస్:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ బస్టాండ్ విద్యుత్ లైట్లు లేక అంధకారంలో పండుగ సందర్భంగా ఊర్లకు వేళ్ళు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆలేరు బస్టాండ్ అంధకారంలో ఉన్నను పట్టించుకోని అధికారులు పండగ వేళ ప్రయాణికుల క్షేమంగా తమతమ గమ్యస్థానాలకు చేరుకోవాలని బావిస్తున్నాము అంటున్న ప్రయాణికులు, ఆలేరు ప్రజలు.

# బొమ్మలరామారం తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన బీర్ల అనిత



**యాదాద్రి భువనగిరి, అక్టోబరు16/ట్రైనెట్ న్యూస్:**
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత పాల్గొని బతుకమ్మ ఆడారు

# బెంగళూరులో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026' రోడ్షో

## తెలంగాణలో పెట్టుబడులకు కర్ణాటక పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం



**బెంగళూరు, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16 :**
తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక రంగంలో అంతర్రాష్ట్ర భాగస్వామ్యాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా బెంగళూరులో నిర్వహించిన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026' రోడ్షోలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్ణాటకకు చెందిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆయన ఆహ్వానించారు.
తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు ఒకే విలువ ఆధారిత సరఫరా గొలుసులోని రెండు భాగాలుగా పనిచేయగలవని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల మధ్య పారిశ్రామిక సహకారానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, పరస్పర భాగస్వామ్యంతో పెట్టుబడులు, ఉత్పత్తి, ఉపాధి రంగాల్లో మరింత పురోగతి సాధించవచ్చని వివరించారు.

**డిసెంబర్ 7 నుంచి హైదరాబాద్లో గ్లోబల్ సమ్మిట్**

ఈ ఏడాది డిసెంబర్ 7 నుంచి 9 వరకు హైదరాబాద్లోని భారత్ ఫ్యూచర్ సిటీలో 'ఇన్వెస్ట్ తెలంగాణగ్లోబల్ సమ్మిట్--2026' నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సు ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులు, పారిశ్రామిక సంస్థలను తెలంగాణకు ఆహ్వానించడంతో పాటు రాష్ట్రంలో అందుబాటులో ఉన్న పెట్టుబడి అవకాశాలను వివరించనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణను దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు కీలక గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ఈ సదస్సును నిర్వహిస్తోంది. వివిధ రంగాలకుచెందినపారిశ్రామికసంస్థలు,పెట్టుబడిదారుల ం ఈ వేదికను ఉపయోగించుకుని తెలంగాణలో తమ వ్యాపార కార్యకలాపాలను విస్తరించేందుకు ముందుకు రావాలని ప్రభుత్వం కోరుతోంది.

**తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యాలు**

'తెలంగాణ రైజింగ్--2047' విజన్లో భాగంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను భారీ స్థాయిలో విస్తరించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి వివరించారు. 2034 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక లక్ష కోట్ల డాలర్ల స్థాయికి, 2047 నాటికి మూడు లక్షల కోట్ల డాలర్ల స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించుకుంది.
ఈ లక్ష్యాల సాధనలో పారిశ్రామిక పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి కీలక పాత్ర పోషించనున్నాయి. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు కొత్త పరిశ్రమల స్థాపనకు అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది.

**కీలక రంగాల్లో భాగస్వామ్యాలకు ప్రతిపాదనలు**

ఏరోస్పేస్, లైఫ్ సైన్సెస్, సెమీకండక్టర్లు, టెక్స్టైల్స్ వంటి కీలక రంగాల్లో తెలంగాణ, కర్ణాటక పారిశ్రామిక సంస్థల మధ్య భాగస్వామ్యాలను పెంపొందించేందుకు మంత్రి ప్రతిపాదనలు చేశారు. ఈ రంగాల్లో రెండు రాష్ట్రాలకు ఉన్న పారిశ్రామిక సామర్థ్యాలు, సాంకేతిక నైపుణ్యాలను సమన్వయం చేసుకోవడం ద్వారా ఉత్పత్తి, పరిశోధన, సరఫరా గొలుసుల అభివృద్ధికి అవకాశాలు ఏర్పడతాయని వివరించారు.
కర్ణాటక పారిశ్రామికవేత్తలు తెలంగాణలో కొత్త పరిశ్రమల స్థాపనతో పాటు ఇప్పటికే ఉన్న వ్యాపార కార్యకలాపాల విస్తరణపై దృష్టి సారించాలని మంత్రి కోరారు.

# ప్రజలకు చేరువగా డిజిటల్ పాలన

## ధర్మశాలలో ఈ--గవర్నెన్స్ సంస్కరణలపై జాతీయ సదస్సు ప్రారంభం



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
డిజిటల్ పరివర్తనతో ప్రజలకు సమర్థమైన సేవలు అందించడమే లక్ష్యంగా హిమాచల్ప్రదేశ్లోని ధర్మశాలలో రెండు రోజుల ఈ--గవర్నెన్స్ సంస్కరణల జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. కేంద్ర, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వ ప్రతినిధులు, నిపుణులు హాజరై వినూత్న పాలనా విధానాలు, ఆధునిక సాంకేతికతతో ప్రజాసేవల మెరుగుదలపై చర్చించారు.ప్రారంభ సమావేశంలో హిమాచల్ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్సింగ్ సుఖు మాట్లాడుతూ.. లబ్ధిదారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సంస్కరణలు చేపట్టాలని అన్నారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఆధునిక సాంకేతికత కీలక సాధనంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు వారి నివాసాలకు సమీపంలోనే నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రభుత్వ శాఖలు కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో సదస్సు నిర్వహించినందుకు కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్, పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగాన్ని (డీఏఆర్పీజీ) అభినందించారు.
డీఏఆర్పీజీ కార్యదర్శి నివేదితా శుక్లా వర్మ స్వాగతోపన్యాసం చేస్తూ.. పాలనను మరింత పటిష్ఠంగా, పౌర కేంద్రితంగా మార్చేందుకు జిల్లాలు, రాష్ట్రాలు, కేంద్ర మంత్రిత్వ శాఖలు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు. ఈ--గవర్నెన్స్ జాతీయ పురస్కారాలు, ప్రధానమంత్రి పురస్కారాలకు వచ్చిన నామినేషన్లు ఇందుకు నిదర్శనమన్నారు. ఒక ప్రాంతంలో విజయవంతమైన విధానాన్ని అనేక ప్రాంతాలకు విస్తరించడం ప్రభుత్వాల ముందున్న ప్రధాన సవాలని పేర్కొన్నారు. విజయవంతమైన ప్రయోగాన్ని దేశవ్యాప్త ఆచరణగా మార్చడమే సదస్సు లక్ష్యమని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రులు జితేంద్రసింగ్, జె.పి. నడ్డా సదస్సుకు శుభాకాంక్షలు తెలిపినట్లు వెల్లడించారు.హిమాచల్ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కమలేశ్కుమార్ పంత్ మాట్లాడుతూ.. ఈ--గవర్నెన్స్తో ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటకు చేరుతున్నాయని తెలిపారు. డిజిటల్ పాలన ద్వారా విధానపరమైన అడ్డంకులను తగ్గించి, సమాన అవకాశాలతో సేవలను వేగంగా అందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. డీఏఆర్పీజీ అదనపు కార్యదర్శి పునీత్ యాదవ్ వందన సమర్పణ చేశారు.తొలిరోజు హిమాచల్ప్రదేశ్కు చెందిన 'హిమ్ పరివార్', 'సుఖాశ్రయ్', 'విద్యా సమీక్షా కేంద్రం', 'గ్రీన్ హిమాచల్', 'రాజీవ్ గాంధీ వన సంవర్ధన్ యోజన' కార్యక్రమాలను ప్రదర్శించారు. ఆరోగ్యం, సామాజిక న్యాయం, విద్య, పర్యావరణం, అటవీ సంరక్షణ రంగాల్లో చేపడుతున్న చర్యలను వివరించారు.ఇతర సాంకేతిక సమావేశాల్లో అగ్రిస్టాక్, ఈ--జాగృతి, ఈ--సంజీవని టెలిమెడిసిన్ సేవల్లో కృత్రిమ మేధ ఆధారిత వైద్య నిర్ణయ సహాయక వ్యవస్థ, బహుళ విపత్తుల ముందస్తు హెచ్చరికల నిర్ణయ సహాయక వ్యవస్థ, ఐగాట్ కర్మయోగిపై ప్రజంటేషన్లు ఇచ్చారు. ఈ--ఆరోగ్య ధమని, జిల్లా కోర్టు కేసుల నిర్వహణ వ్యవస్థ, ఐసీఎంఆర్--మైండ్స్, భారత రక్తపోటు నియంత్రణ కార్యక్రమం, డిజి యాత్ర విధానాలనూ వివరించారు.
అక్టోబర్ 17న రెండోరోజు సైబర్ భద్రత, ఉత్తమ ఈ--గవర్నెన్స్ విధానాలు, వాటి విస్తరణ, డేటా విశ్లేషణతోపాటు రాష్ట్ర, జిల్లా, క్షేత్రస్థాయి కార్యక్రమాలపై చర్చలు జరగనున్నాయి. అనంతరం ముగింపు సమావేశం నిర్వహించనున్నారు.

# జాతీయ క్రీడా సమాఖ్యలకు సాయంపై కొత్త మార్గదర్శకాలు

## ఐదేళ్లకు రూ.7,386.74 కోట్లు.. అంతర్జాతీయ పోటీల నిర్వహణకు రూ.50 కోట్ల వరకు సహాయం

**2030 కామన్వెల్త్ క్రీడలు, 2036 ఒలింపిక్స్ ఆతిథ్య బిడ్ లక్ష్యాలకు అనుగుణంగా మార్పులు**




**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
అంతర్జాతీయ వేదికలపై భారత క్రీడాకారుల సన్నద్ధతను మెరుగుపరిచేందుకు జాతీయ క్రీడా సమాఖ్యలకు ఆర్థిక సహాయ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం సవరించింది. ఇందుకు సంబంధించిన అమలు మార్గదర్శకాలను కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. 16వ ఆర్థిక సంఘం కాలపరిమితికి అనుగుణంగా 2026--27 నుంచి 2030--31 వరకు మొత్తం రూ.7,386.74 కోట్ల వ్యయంతో పథకాన్ని కొనసాగించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఒలింపిక్స్, ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు, పారాలింపిక్స్, ప్రపంచ చాంపియన్షిప్ల వంటి ప్రధాన పోటీలకు భారత క్రీడాకారులను సిద్ధం చేయడంలో ఈ పథకం కీలకంగా పనిచేస్తోంది. జాతీయ శిక్షణ శిబిరాలు, అకాడమీల్లో శిక్షణ, క్రీడాకారులకు భోజనం, వసతి, క్రీడా సామగ్రి, బీమా, క్రీడా విజ్ఞాన సేవలకు సహాయం అందిస్తుంది. విదేశీ కోచ్లు, హైపర్ఫార్మెన్స్ డైరెక్టర్లు, ఫిజియోథెరపిస్టులు, క్రీడా శాస్త్రవేత్తలు, వైద్యుల నియామకంతోపాటు విదేశీ శిక్షణ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు తోడ్పాటు కల్పిస్తుంది.
దేశంలో అంతర్జాతీయ క్రీడా పోటీల నిర్వహణకు ఆర్థిక సహాయాన్ని గణనీయంగా పెంచారు. పోటీ ప్రాధాన్యం, పాల్గొనే దేశాలు, క్రీడాకారుల సంఖ్య ఆధారంగా ఒక్కో అంతర్జాతీయ పోటీ నిర్వహణకు జాతీయ క్రీడా సమాఖ్యలకు గరిష్ఠంగా రూ.50 కోట్ల వరకు అందించవచ్చు. ప్రతిపాదనలను కేంద్ర క్రీడల శాఖ కార్యదర్శి నేతృత్వంలోని కమిటీ పరిశీలించనుంది.
అత్యాధునిక క్రీడా విజ్ఞాన పరికరాలు, నిపుణులు, ఆధునిక శిక్షణ వసతులతో ఒలింపిక్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రణాళిక రూపొందించారు. ఒక్కో కేంద్రాన్ని ఒక క్రీడకు ప్రత్యేకంగా కేటాయించనున్నారు. విదేశీ శిక్షణపై ఆధారపడటాన్ని తగ్గించే లక్ష్యంతో ఈ కేంద్రాల్లో శిక్షణ పొందే అత్యుత్తమ భారత క్రీడాకారులకు కోచ్లు, సాంకేతిక సిబ్బంది, క్రీడా విజ్ఞాన సేవలు, ప్రత్యేక పరికరాల కోసం సహాయం అందించనున్నారు.
జాతీయ క్రీడల నిర్వహణకు కూడా గరిష్ఠంగా రూ.50 కోట్ల వరకు సహాయం అందించే నిబంధనను చేర్చారు. క్రీడా పరికరాలు, సమయ నిర్ధారణ, స్కోరింగ్, ఫలితాల నమోదు సేవలు, సాంకేతిక అధికారుల పారితోషికాలు, పోటీల సాంకేతిక నిర్వహణకు ఈ నిధులను వినియోగించవచ్చు. సీనియర్, జూనియర్, సబ్జూనియర్ జాతీయ చాంపియన్షిప్లు, క్షేత్రస్థాయి క్రీడాకారుల అభివృద్ధి, సమాఖ్యల పరిపాలనకు సహాయం కొనసాగుతుంది.
దేశీయ క్రీడలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు కల్పించేందుకు ప్రత్యేక సహాయాన్ని ప్రవేశపెట్టారు. ఒలింపిక్స్, ఆసియా, కామన్వెల్త్ క్రీడల్లో ప్రదర్శన క్రీడలుగా చోటు సాధించే ప్రయత్నాలు, ఇతర దేశాల్లో జాతీయ సమాఖ్యల ఏర్పాటు, భారత్లో కార్యాలయాలు ఉన్న దేశీయ క్రీడల అంతర్జాతీయ, ఖండస్థాయి సమాఖ్యలకు అవసరమైన తోడ్పాటు అందించనున్నారు.
గ్లోబల్ సౌత్ దేశాల క్రీడాకారులు, కోచ్లకు భారత్లో శిక్షణ కల్పించేందుకు ఉపకార వేతనాలు, రాయితీతో శిక్షణ వసతుల వినియోగం వంటి అంతర్జాతీయ సహకార చర్యలకు అవకాశం కల్పించారు. బ్రిక్స్, బిమ్స్టెక్ వంటి బహుళపక్ష వేదికలకు సంబంధించిన క్రీడా పోటీలు, సదస్సులు, సమావేశాలు, పరిశోధనలు, కార్యశాలలకు కూడా ఆర్థిక సహాయం అందించనున్నారు.
భారత్లో కార్యాలయాలు ఉన్న గుర్తింపు పొందిన అంతర్జాతీయ, ఖండస్థాయి క్రీడా సంస్థలకు సంబంధిత జాతీయ క్రీడా సమాఖ్య లేదా జాతీయ ఒలింపిక్ కమిటీ ద్వారా సహాయం అందించే వెసులుబాటు కల్పించారు. క్రీడల శాఖ కార్యదర్శి నేతృత్వంలోని కమిటీ సిఫార్సుల మేరకు ఆయా ప్రతిపాదనలను విడివిడిగా పరిశీలించనున్నారు.

# జిల్లా ప్రజలకు మేలు చేయని సీఎం కూర్చీ ఎందుకు -ఎంపీ డీకే అరుణ



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
పాలమూరు రైతుల నోట్లో మట్టికొట్టేలా డిండికి పాలమూరు లిఫ్ట్ నీటిని తరలించాలని చూస్తున్నారని ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు.శుక్రవారం పాలమూరు- రంగారెడ్డి పెండింగ్ ప్రాజెక్టులపై భారతీయ జనతా పార్టీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలకు మేలు చేయని సీఎం కూర్చీ రేవంత్ రెడ్డికి ఎందుకని ప్రశ్నించారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డిజైన్ మార్పు వల్ల మోసం జరుగుతుందని అన్నారు. 10 ఏళ్ల అధికారంలో ఉండి కేసీఆర్.. ఆర్డీఎస్కు చేసిందేమీ లేదని ఎంపీ విమర్శించారు. పాలమూరు జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులపై, పెండింగ్ ప్రాజెక్టులపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. డిండి ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేయాలని.. లేదంటే జిల్లాలో పెద్దఎత్తున బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఎంపీ డీకే అరుణ హెచ్చరించారు.

## చిరుజల్లుల మధ్య.. గోవింద నామస్మరణతో వైభవంగా శ్రీవారి గరుడసేవ
## లక్ష్మీకాసుల మాలధారిగా గరుడ వాహనంపై శ్రీ మలయప్పస్వామివారి దివ్య దర్శనం




**తిరుమల, అక్టోబరు 16, 2026**

వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గంటల తరబడి వేచి ఉన్న వేలాది భక్తులుతిరుమల, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఐదోరోజైనశక్రవారంరాత్రిగరుడవాహనసేవఅత్యంతవైభవంగా జరిగింది. స్వామివారికిఅత్యంతప్రీతిపాత్రమైనగరుడవాహనంపై లక్ష్మీకాసులమాలధారిగాశ్రీమలయప్పస్వామివారు భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 6.30 గంటలకు ప్రారంభమైన వాహనసేవలో స్వామివారు నాలుగు మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్యదర్శనం ప్రసాదించారు. గజరాజులగంభీర నడక, మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోషల నడుమ సాగిన గరుడసేవ భక్తులను పరవశింపజేసింది. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పిస్తూ గోవింద నామస్మరణతో తిరుమల క్షేత్రాన్ని మార్మోగించారు.

**వర్షంలోనూ తరగని భక్తిభావం**మధ్యాహ్నం నుంచి వర్షం కురుస్తున్నప్పటికీ భక్తుల ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. చిరుజల్లులను సైతం లెక్కచేయకుండా వేలాది మంది భక్తులు గంటల తరబడి వేచి ఉండి స్వామివారిని దర్శించుకున్నారు. గ్యాలరీల్లో వేచి ఉన్న భక్తులకు టీటీడీ అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు, బాదంపాలు, అల్పాహారం, బిస్కెట్ ప్యాకెట్లు అందించింది. వర్షంలోనూ అవసరమైన సౌకర్యాలు కల్పించడంపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. గరుడ వాహనసేవ.. భక్తి, జ్ఞాన వైరాగ్యాలకు ప్రతీక

వైష్ణవ సంప్రదాయంలో గరుడ వాహనసేవకు విశిష్టమైన ప్రాధాన్యం ఉంది. భగవంతునికి పరమ భక్తుడైన గరుడాళ్వారిపై స్వామివారు విహరించడం భక్తి, శరణాగతికి ప్రతీకగా నిలుస్తుంది. గరుడుని దర్శనం సర్వపాప ప్రక్షాళనకు, జ్ఞాన వైరాగ్య ప్రాప్తికి మార్గమని పురాణాలు తెలియజేస్తున్నాయి. గరుడ వాహనంపై కొలువుదీరిన శ్రీవారిని దర్శించుకోవడం తమ జన్మ ధన్యమైనట్లుగా భక్తులు భావిస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు, జేఈవోలు డా. ఎ. శరత్, ప్రభల గోపీనాథ్, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో ఘనంగా 'వేపకాయల బతుకమ్మ'
## ఆడిపాడిన బీసీ సంఘం, నర్సింగ్ అసోసియేషన్ మహిళలు






**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోనిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు శుక్రవారం ఏడవ రోజుకు చేరుకున్నాయి. 'వేపకాయల బతుకమ్మ' సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, కోలాటాలతో సందడి చేశారు. వేడుకలకు హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. పూలను పూజిస్తూ ప్రకృతితో మమేకమయ్యే ఈ వేడుక విశిష్టతను కొనియాడారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సతీమణి సుజన ప్రత్యేకంగా పాల్గొన్నారు. బీసీ సంఘం, నర్సింగ్ అసోసియేషన్ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి ఉత్సాహాన్ని నింపారు. వేపకాయల ఆకారంలో తయారు చేసిన ముద్దలను నైవేద్యంగా సమర్పించారు. మహిళలు, ఉద్యోగులు, విద్యార్థులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి, శాఖ సిబ్బంది, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## హస్తినలో పరిమళించిన తెలంగాణ పూల పండుగ
## తెలంగాణ భవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు













**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 16:**
: న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో బతుకమ్మ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. గౌరీపూజతో ప్రారంభమైన ఈ వేడుకల్లో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్, స్పెషల్ సెక్రటరీ అద్వైత్ కుమార్ సింగ్, ఐఏఎస్ పాల్గొన్నారు. ఢిల్లీలోని వివిధ ప్రాంతాల నుంచి తెలంగాణవాసులు తరలివచ్చి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, మహిళల ఆటపాటలతో భవన్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, పల్లె జీవనం, ప్రకృతి పట్ల మనకున్న ప్రేమను బతుకమ్మ పండుగ ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. అందరూ ఒకచోట చేరి, పాటలు పాడుతూ ఆనందాన్ని పంచుకోవడం ఈ పండుగ ప్రత్యేకత అని అన్నారు. ఢిల్లీలో ఉన్నప్పటికీ ఇటువంటి వేడుకలు తెలంగాణతో మన అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. పూలను సేకరించడం నుంచి బతుకమ్మలను అందంగా పేర్చడం వరకు మహిళలు ఎంతో శ్రద్ధ చూపుతారని, తమ ఆటపాటలతో పండుగకు జీవం పోస్తారని అన్నారు. అందమైన బతుకమ్మలను తీసుకువచ్చి వేడుకల్లో పాల్గొన్న మహిళలను అభినందించారు. పిల్లలకు మన పండుగలు, పాటలు, ఆచారాలను పరిచయం చేయడం ద్వారా సంస్కృతిని తరువాతి తరాలకు అందించాలని సూచించారు. మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి, సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. తెలంగాణ భవన్ అధికారులు, సిబ్బంది వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ప్రసాద వితరణ జరిగింది.

## పద్మారావు నగర్ పార్క్ వద్ద ఘనంగా బతుకమ్మ
## బతుకమ్మ పండుగ వేడుకలకు హాజరైన మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్





**హైదరాబాద్, ట్రైనెట్, న్యూస్, అక్టోబర్,16.**
బతుకమ్మ పండుగ వేడుకలకు హాజరైన మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్బతుకమ్మ లతో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు స్వాగతం పలికిన



మహిళలువివిధ వేష ధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు మహిళలతో కలిసి బతుకమ్మ లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్








## నీతి బోధక కథల సంపుటి మనుషులూ మనస్తత్వాలు





**హైదారాబాద్ , ట్రైనెట్ న్యూస్ అక్టోబరు 16:**
సమాజం లో విభిన్న మనుష్యుల స్వభావాలు కు అద్దం పడుతూ నీతి బోధకం గా మనుషులూ మనస్తత్వాలు సంపుటి లోని కథలు వున్నాయని ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె వి రమణ అన్నారు శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై జి వి ఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ నిర్వహణలో త్యాగరాయ గాన సభ సౌజన్యం తో సాహితీ కిరణం పత్రిక సంపాదకులు పొత్తూరి సుబ్బారావు రచించిన మనుషులూ మనస్తత్వాలు కథా సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రమణ సంపుటి ఆవిష్కరణ చేసి మాట్లాడారు పొత్తూరి సుబ్బారావు ప్రభుత్వ సమాచార శాఖ లో అధికారిగా పని చేసిన కాలం తారస పడిన పలువురు వ్యక్తుల స్వభావాలను నిశితంగా అధ్యయనం చేసి రాసిన కథలు నేటి తరం చదవ వలసిన అవసరం ఉందని చెప్పేరు అధ్యక్షత వహించిన ప్రముఖ అధ్యాత్మిక వేత్త పులివర్తి కృష్ణ మూర్తి మాట్లాడుతూ పొత్తూరి సుబ్బారావు సాహితీ పత్రిక ను నడుపుతూ ఎంతో మంది రచయితలను ప్రోత్సహిస్తూ తను తన సాహితీ వ్యాసంగం కొనసాగిస్తున్నారు అని అభినందించారు వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు ప్రముఖ కథా రచయిత డాక్టర్ వై రామ కృష్ణా రావు లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదివి మనుషుల వ్యక్తిత్వం గురించి ఆసక్తి గా తెలుసుకోవాల్సిన కథలు సుబ్బారావు రాసారు అని వివరించారు వేదిక పై ప్రచురణ కర్త జ్యోతి సాహితీ స్రవంతి(కాకినాడ) అధ్యక్షుడు మార్ని జానకీరామయ తదితరులు అభినందన తెలుపగా పెద్దూరి వెంకట దాసు సభా నిర్వహణ చేశారు తొలుత లలితా వాణి నిర్వహణలో విజయ సాధన అంశం పై కవి సమ్మేళనం జరిగింది


Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136